ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 296, పేజీలు : 10+4 వెల : 6.50



హైవేల అభివృద్ధి పనులకు ఆమోదం: గడ్కరీ 2వ

7.2 శాతానికి దిగివచ్చిన నిరుద్యోగిత రేటు 5వ


## జడ్జిల బదలీపై నిరసనలు

### జస్టిస్ దేవానంద్, జస్టిస్ రమేష్‌ల బదలీ సిఫార్సును రద్దు చేయాలి

### హైకోర్టుతో సహా విధులు బహిష్కరించిన లాయర్లు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తుల బదలీ వ్యవహారం వివాదంగా మారింది. ఈ వ్యవహారంపై హైకోర్టు న్యాయవాదులు ఆందోళన చేపట్టారు, రాష్ట్ర హైకోర్టు నుంచి న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి.రమేష్‌లను బదిలీ చేసేందుకు కొలీజియం సిఫార్సు చేసింది. ఈ బదిలీ సిఫార్సు సరికాదంటూ న్యాయవాదులు శుక్రవారం హైకోర్టు విధులను బహిష్కరించారు. కోర్టు వెలుపల తమ నిరసన తెలిపారు. ఏపీ హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ జరిగిన తీరును గమనిస్తే ఇది వివక్షకు సాంకేతమని న్యాయవాదులు ఆరోపించారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి బదిలీని వెనక్కి తీసుకున్నారన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల హైకోర్టుల నుంచి ఏడుగురు న్యాయమూర్తులను ఇతర హైకోర్టులకు బదిలీ చేస్తూ గురువారం సిఫార్సు చేసింది. ఇందులో తెలంగాణా హైకోర్టు నుంచి ముగ్గురు, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ హైకోర్టుల నుంచి ఇద్దరి చొప్పున న్యాయమూర్తులున్నారు . ఏపీకి చెందిన హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ డి.రమేష్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అవగా, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి కన్నె కంటి లలితను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ నాగార్జునకు మద్రాసు హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. కొలీజియం సిఫార్సులను ఏపీ హైకోర్టు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు, బదిలీకి సిఫార్సు చేసిన న్యాయమూర్తులను వెనక్కు తీసుకుని రావాలని న్యాయవాదులు కోరుతున్నారు. హైకోర్టు న్యాయవాదుల డిమాండ్‌కు మద్దతుగా ఏపీలో శుక్రవారం రాష్ట్రమంతటా అన్ని స్థాయిల కోర్టుల న్యాయవాదులు విధులను బహిష్కరించారు.

## పట్టణ సమస్యలకు సత్వర పరిష్కారం

### కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ

### సమస్యల పరిష్కారం, అభివృద్ధికి ప్రత్యేక యాప్

### రాజమండ్రిలో వేస్ట్ టు ఎనర్జీప్లాంటు ద్వారా 7.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంటా దీర్ఘకాలంలో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్(ఏపీ కన్సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమలులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. మరో నెలరోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వేస్ట్ నుంచి విద్యుత్తును తయారుచేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలో 28 స్థానిక సంస్థలను కవర్ చేస్తామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు, మరమ్మత్తులు, పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు, మురుగు కాల్వలో పూడిక తొలగింపు, భూగర్భ మురుగునీటి వ్యవస్థల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు, వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు. వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటలవరకు తనిఖీలు చేయాలన్నారు. తమ పరిధిలోని సుమారు ఆరు/ఏడుకిలో మీటర్లు మేర నిరంతర పర్యవేక్షణతో పాటు పైన పేర్కొన్న వాటిపై నిరంతర తనిఖీలు చేస్తామన్నారు. గుర్తించిన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లేందుకు పౌరులకు ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం ఉందన్నారు. కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కూడా తమ దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారన్నారు. మున్సిపాలిటీలోను వేస్ట్ ప్రాసెసింగ్ ప్రక్రియలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గార్బేజ్ స్టేషన్లు కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చర్యలు ≫2

## నేడు నింగిలోకి 9 ఉపగ్రహాలు

### 'షార్' నుంచి పిఎస్‌ఎల్‌వి సి-54ప్రయోగం

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), నవంబరు 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో కీలక ప్రయోగానికి సిద్ధమయ్యారు. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం సరిగ్గా 11.56 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఒకేసారి తొమ్మిది ఉపగ్రహాలను అంతరిక్షంలోని రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశపెట్టేందుకు శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రెండు నాలుగుదశల్లో ద్రవ ఇంధనాన్ని నింపడంతోపాటు రాకెట్‌కు సంబంధించిన అన్ని వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. రాకెట్, ఉపగ్రహాలు, ప్రయోగ వేదిక మరియు ట్రాకింగ్ టెలిమెట్రీ, టెలి కమాండ్ వంటి భూకేంద్ర వసతులకు సంబంధించిన అన్ని సాంకేతిక అంశాలను నిశితంగా గమనిస్తున్నారు. ఈప్రయోగంలో ఓషన్‌శాట్ సేవల కోసం ఇఓఎస్-06 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేరుస్తున్నారు. ఈ శక్తివంతమైన ఉపగ్రహం భూపరిశీలన ఉపగ్రహాలలో 6వది. ≫2



శ్రీహరికోటలో మొదటి ప్రయోగ వేదికపై పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్

## డిసెంబర్ 5న ఢిల్లీకి సిఎం జగన్

### జి20 అఖిలపక్ష సమావేశానికి హాజరు

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ప్రతిష్టాత్మకంగా వచ్చే యేడాది నిర్వహిస్తున్న జీ-20దేశాల సమావేశ పూర్వ సన్నాహక సదస్సు ఈ నెల 5న ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో జరుగుతుంది. ఈ అఖిలపక్ష సమావేశానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవుతున్నారు. ప్రపంచంలో ఆర్థికంగా బలీయంగా ఉన్న గ్రూప్ ఆఫ్ ట్వంటీ(జీ-20)దేశాలకు 2022 డిసెంబర్ 1 నుంచి 2023 నవంబర్ 30వరకు భారత్ నేతృత్వం వహించనున్నది. ఇటీవల ఇండోనేసియాలోని బాలిలో జరిగిన జీ-20 దేశాల సమావేశంలో ఈ కూటమికి భారత్ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్ష బాధ్యతలు ≫2



## రుషికొండలో పర్యావరణ అత్యాచారం

### ప్రకృతి విధ్వంసానికి పాల్పడ్డ జగన్ సర్కార్

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖలోని రుషికొండలో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ అత్యాచారానికి పాల్పడిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ విమర్శించారు. హైకోర్టు అనుమతితో శుక్రవారం ఆయన రుషికొండ తవ్వకాలను, అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. రుషికొండకు కొంచెం దూరంలో నారాయణ వాహనాన్ని పోలీసులు ఆపివేశారు. అక్కడి నుంచి ప్రభుత్వ వాహనంలో ఆయన్ని రుషికొండకు తీసు కువెళ్ళారు. మిగతా వారెవ్వరికీ అనుమతి లేదని దూరంగా నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో ≫2






సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# నేడు నింగిలోకి 9 ఉపగ్రహాలు

పూర్తి సముద్ర అధ్యయనాల కోసం చేపట్టిన ఓషన్ శాట్ ఉపగ్రహాల్లో రెండవది. సముద్రాల అధ్యయనానికి సంబంధించి వివిధ అంశాలపై సాంకేతికపరమైన విషయాలను పరిశీలించి శాస్త్రవేత్తలకు ఓషన్ శాట్ సేవలు అందించేలా ఇందులో శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు పొందుపరిచారు. ఈ ఉపగ్రహం భారతీయ మత్స్యకారులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనాలు వేశారు. ఇఓఎస్ 06 క్రెడిట్ మూడవ తరానికి చెందిన ఉపగ్రహం ఇది. మిగిలిన ఎనిమిది సూక్ష్మ ఉపగ్రహాల్లో భూటాన్ దేశం కోసం మన ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం ఉంది. ఆనంద్ అనే మరో చిన్న ఉపగ్రహం భూపరిశీలన కెమెరా యొక్క సామర్థ్యాలు మరియు వాణిజ్య అనువర్తనాలను పరీక్షించానికి లోఎర్త్ ఆర్బిట్లోకి ప్రవేశపెడుతున్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) పరిజ్ఞానాన్ని పరీక్షించడం కోసం యూఎస్‌కు చెందిన నాలుగు ఆస్ట్రో క్యాస్ట్ ఉపగ్రహాలుకూడా పిఎస్ఎల్వి సి-54 ద్వారా అంతరిక్షంలోకి వేరనున్నాయి. ఇదిలావుంటే అత్యంతసూక్ష్మమైన థైబోల్ట్ ఉపగ్రహాలు రెండింటిని ప్రయోగిస్తున్నారు. ఇవి రెండూ కలిసి కేవలం 1.45కిలోలు ఉండటం విశేషం. బహుళ వినియోగదారుల కోసం వేగవంతమైన సాంకేతిక ప్రదర్శనలు అంతరిక్షంలో పరీక్షించడం కోసం ఈ సూక్ష్మ ఉపగ్రహాలు ప్రయోగిస్తున్నారు. ఒక సంవత్సరం పాటు నిర్దిష్ట కార్యకలాపాలను నిర్వహించడానికి ధ్రువ స్పేస్ ఆర్బిటల్ డిస్పోజర్ వ్యవస్థను ఉపయోగించడం ద్వారా ఈ సూక్ష్మ ఉపగ్రహాలు పనిచేస్తాయి. 1117కిలోలు బరువు ఉన్న మన ఓషన్‌శాట్ ఉపగ్రహం వాటితో పాటు అంతరిక్షం నుంచి శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది.

**డిసెంబర్‌లో నుంచి రెండు రాకెట్ ప్రయోగాలు: సోమనాథ్**

డిసెంబర్ నెలలో శ్రీహరికోట నుంచి రెండు రాకెట్ ప్రయోగాలు జరపడానికి సిద్ధమవుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. సూళ్లూరుపేటలో శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్నికుల్ ప్రైవేటు సంస్థకు చెందిన సౌండింగ్ రాకెట్‌ను షార్ నుంచి త్వరలోనే ప్రయోగిస్తామన్నారు. దీనితో పాటు ఇంతకుముందు విజయవంతం కాలేకపోయిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వి) సిరీస్‌లోని రెండవ రాకెట్‌ను కూడా శ్రీహరికోట నుంచి డిసెంబర్‌లోనే ప్రయోగించే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరిలో ఎల్వీఎం 3భారీ రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగిస్తామని, 36 వాణిజ్య ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళుతుందని చెప్పారు. ప్రస్తుతం బూటాన్ దేశానికి భారత్ సహకారంతో ఒక ఉపగ్రహాన్ని రూపొందించి శనివారం మన పిఎస్ఎల్వి సి-54 ద్వారా ప్రయోగిస్తున్నామన్నారు. మన ఇఓఎస్ 6తో పాటు మొత్తం తొమ్మిది ఉపగ్రహాలను శనివారం ఒకే రాకెట్‌తో ప్రయోగిస్తుండగా, అందులో వాణిజ్య ఉపగ్రహాలు ఎక్కువగా ఉన్నాయని సోమనాథ్ తెలిపారు.

# సత్వర పరిష్కారం

తీసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరవాత మూడేళ్లలో టిడ్కో ఇళ్ల కోసం రూ.4500 లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారులు నివేదికను అనుసరించి సీఎం జగన్ తెలిపారు. కనీసంగా మరో రూ.6వేల కోట్ల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కో ఇళ్లు గతంలో ప్లాన్ చేశారన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు. పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఇవి లేక పోతే టిడ్కో ఇళ్ళున్న కాలనీలు మళ్లీ మురికివాడలుగా మారుతాయన్నారు. మంచి జీవన ప్రమాణాలు ఉండేలా దిశగా మనం ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకాంశంగా తీసుకోవాలన్నారు. 16762 రోడ్లకు సంబంధించి 4396.65కిలో మీటర్లు మేరకు రోడ్ల నిర్మాణం కోసం రూ.1826.22కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి నగరానికి వెళ్ళే రోడ్లను అందంగా తీర్చిద్దాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడ(గన్నవరం) నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును, భోగాపురం విమానాశ్రయం నుంచి విశాఖపట్టణం నగరంలోకి వెళ్ళే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. నగరం అందాలను మెరుగుపర్చేలా ఉండాలని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను ఇదే రకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి, లేనిది గమనించాలన్నారు. ఎక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయి కార్యచరణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై దృష్టి పెట్టాలన్నారు. విజయవాడ నగరంలోని కాల్వ గట్లపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు. వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణ సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందివ్వాలన్నారు.

విజయవాడ నగరం నుంచి విమానాశ్రయానికి వెళ్ళే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. అంబేద్కర్ పార్కుకు వెళ్ళే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు. వీటి తరువాత విశాఖపట్నంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. త్వరగా టిడ్కోఇళ్లను పూర్తి చేయాలని సీఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధ పనికి రాదన్నారు. వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. పనుల విషయంలో జాప్యం పోటు చేసుకోకూడదన్నారు.

పురపాలక, పట్టణ భివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి య్యర శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి గుల్జార్, ఏపీటీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ సంపత్‌కుమార్, ఏపీయూఐఏఎంఎల్ ఎండీ రాజశేఖరరెడ్డి, మెప్మా ఎండి విజయలక్ష్మి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శుక్రవారం యుపిలోని గౌతంబుద్ధనగర్‌లో యునెస్కో ఇండియా, ఆఫ్రికా హ్యాకథాన్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.573.13 కోట్లతో
# హైవేల అభివృద్ధి పనులకు ఆమోదం

**ట్విటరు వేదిక వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**
**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు గేట్‌వే కొల్లాపూర్ వద్ద ఐకానిక్ వంతెన**

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయ తెలుగురాష్ట్రాలకు కేంద్రం మంచి వార్తనే చెప్పింది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో రూ.573.13 కోట్లుతో చేపట్టే హైవేలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఇందులో హైదారాబాద్- భూపాల పట్టణం సెక్షన్‌లో 163వ జాతీయ రహదారి విస్తరణ, నాగర్ కర్నూల్ ఇల్లా కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు, ఎన్‌హెచ్-167కేలో 2/4 లేన్ల అభివృద్ధి పనులున్నట్లు మంత్రి గడ్కరీ ట్విటరు ద్వారా తెలిపారు. హైదారాబాద్ భూపాలపట్నం సెక్షన్‌లో రూ.136.22 కోట్లు వ్యయంతో ములుగు జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న రెండు లేన్ల రోడ్డు విస్తరణ, పుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. లక్నవరం లేక్, బోగత వాటర్ ఫాల్స్ వంటి ప్రముఖ పర్యాట స్థలాలు ఉన్న ఈ రోడ్డు విస్తరణ వల్ల తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు మరింత మెరుగవుతాయన్నారు. రూ.436,92 కోట్ల వ్యయంతో నాగర్ కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి అప్రోచ్‌లు సహా ఎన్‌హెచ్-167కే 2/4 లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి. పునరావాసం పనులన కుడా ఆమోదించినట్లు గడ్కరీ తెలిపారు. పనులను ఈపీసీ పద్ధతి చేపట్టనున్నామన్నారు. ఈ రహదారి అభివృద్ధితో హైదారాబాద్/కల్వకుర్తి నుంచి తిరుపతి, నంద్యాల/ చెన్నయి మార్గంలో 80కిలో మీటర్లు వరకు ప్రయాణదూరం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం ఎన్‌హెచ్-44 మార్గంలో వెళు_న్న వాహనాలు ఈ రహదారి అభివృద్ధి పూర్త య్యాక ఎన్‌హెచ్-167కే పై వెళ్తాయన్నారు. కొల్లాపూర్ వద్ద మంజూరైన ఐకానిక్ బ్రిడ్జి తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లకు గేట్‌వేగా మారి పర్యాటకాన్ని పెంపొందించేందుకు దోహదపడ గలదని ఆశాభావం వ్యక్తం చేసారు.

# డిసెంబర్5న ఢిల్లీకి సిఎం జగన్

స్వీకరించారు. ఈ సందర్భంగా 32 రంగాలకు సంబంధించి వివిధ నగరాల్లో 200కు పైగా సమావేశాలు నిర్వహించనున్నారు. భారత దేశం నేతృత్వం వహించే ఈ సమావేశాలను విజయవంతంగా చేయడం ద్వారా దేశ సత్తాను ప్రపంచానికి తెలియజేసే విధంగా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబరు5న సమావేశం ఢిల్లీలో జరుగుతుంది.

# రుషికొండలో పర్యావరణ అత్యాచారం

పోలీసులు మోహరించి రుషికొండ వైపు వెళ్ళే వాహనాలను దారి మళ్లించారు. ద్విచక్రవాహనదారులను గుర్తింపు కార్డులు అడిగి, ఎక్కడికి వెళుతున్నారంటూ ఆరా తీసి అనుమతించారు. దాదాపు గంటన్నర సేపు రుషికొండ పరిశీలించిన అనంతరం నారాయణ విలేకరులతో మాట్లాడారు. రుషికొండను పెద్దఎత్తున తొలిచివేయడం ద్వారా రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విధ్వంసానికి పాల్పడిందని దుయ్యపట్టారు. దీనికి రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. తవ్వకాల ద్వారా సహజ సిద్ధమైన రుషికొండను ధ్వంసం చేశారని అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే పునరుద్ధరించడం సాధ్యం కాదని అన్నారు. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా రుషికొండలో ముఖ్యమంత్రి కార్యాలయం తరహా నిర్మాణాలు జరగడం లేదని అన్నారు. విలాసవంతమైన విల్లాలు, గదులు, ఫంక్షన్ హాలు, రెస్టారెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటి నిర్మాణం కోసం రుషికొండను ధ్వంసం చేయాల్సిన అవసరం లేదని, వేరేచోట ఎక్కడైనా వాటిని నిర్మించవచ్చని అభిప్రాయపడ్డారు. వీటి నిర్మాణానికి కోర్టు నుంచి అనుమతి తీసుకున్నామని అధికారులు చెప్పినట్టు తెలిపారు. రుషికొండ నిర్మాణాలను రహస్యంగా ఉంచడం వల్ల అపోహలు ఏర్పడ్డాయని అభిప్రాయపడ్డారు. నిర్మాణ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న కారణంతో ఎవరినీ అనుమతించడం లేదని అధికారులు చెబుతున్నారన్నారు. ఆగస్టులో రుషికొండ పరిశీలనకు పోలీసులు అనుమతించలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో కోర్టును ఆశ్రయించామని, ఆగస్టు 22న కోర్టు నుంచి అనుమతి వచ్చిందన్నారు. అయినా అనుమతి ఇవ్వడంలో పర్యాటకశాఖ ఎండి ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారని వివరించారు. క్యూబా పర్యటన నుంచి తిరిగి వస్తూ ఫ్లోరిడాలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డగించిన విషయం టీవీల్లో స్క్రోలింగ్‌గా వచ్చిందని, దాన్ని చూసి ఉద్దేశపూర్వకంగా పర్యాటకశాఖ ఎండి రుషికొండ పర్యటనకు రావాలని వాట్సప్ మెసేజ్ పెట్టార న్నారు. చివరికి కోర్టు ధిక్కరణ కేసు వేయడంతో రుషికొండ పరిశీలనకు అనుమతించారని వివరించారు.

**రాష్ట్రంలో పరదాల ప్రభుత్వం..**
**పాలనలో పారదర్శకత లేదు**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పారదర్శకత లేదని విమర్శించారు. రుషికొండ డిఫెన్స్ పరిధిలోని ప్రాంతంకాదని, దాని పరిశీలించడానికి ప్రభుత్వం నిరాకరించడాన్ని బట్టి ఏదో దాచిపెడుతుందన్న విషయం అర్థమవుతోందని అన్నారు. జగన్ పరదా ముఖ్యమంత్రిగా మారిపోయారని విమర్శించారు. ఆయన పర్యటిస్తున్న ప్రాంతాల్లో వేలాది మంది పోలీసులను మోహరిస్తున్నారని, రహదారులకు రెండువైపులా పరదాలు కడుతున్నారని, దుకాణాలను మూసి వేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎక్కడికి వెళుతున్నా పోలీసులతో అడ్డుకుంటున్నారని చెప్పారు. పోలీసులకు ఈ పని తప్ప వేరే పని లేకుండా పోయిందని విమర్శించారు.

**ప్రభుత్వ నిర్బంధం అప్రజాస్వామికం..**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి:** రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కొత్త రిసార్టుల నిర్మాణం పేరుతో రుషికొండని తొలిచి వేస్తున్నారని విమర్శించారు. రుషికొండ పరిశీలన విషయంలో ప్రభుత్వ నిర్బంధం అప్రజాస్వామికమని విమర్శించారు. సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కసిరెడ్డి సత్యన్నారాయణ, ఎస్‌కె రెహామాన్, సిఎన్ క్షేత్రపాల్, ఎండి బేగం, ఎం. మన్మధరావు, వి.సత్యనారాయణ, కె. లక్ష్మణరావు, కె.మేఘరావు, జివేశంగినిరావు, సీహెచ్ కాసుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**26-11-2022 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
మార్గశిర తదియ రా.10-32; మూల సా.06-22
వర్జ్యం సా.04-51 ల 06-22
తిరిగి వర్జ్యం తె.03-20 ల 04-49
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వ్యాపారులకు రుణాలు మంజూరు.
**వృషభం:** ఆకస్మిక ధన లాభం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.
**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.
**కర్కాటకం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.
**సింహం:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.
**కన్య:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.
**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.
**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.
**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. సొంతింటి కల సాకారం.
**మకరం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. స్త్రీలకు శుభ యోగం.
**కుంభం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. వృధా కాలక్షేపం చేస్తారు. గృహ ప్రాప్తి.
**మీనం:** సామాన్యంగా ఉంటుంది. సాహస నిర్ణయాలు తీసుకుని అమలు పరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.50కోట్లు
మరణాలు-66.33 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 347
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 14
మృతులు -0

# సిట్ నోటీసులపై తెలంగాణ హైకోర్టు స్టే

**హైకోర్టులో బిఎల్ సంతోష్‌కు ఊరట**

**సిట్ విచారణకు హాజరైన చిత్రలేఖ, ప్రతాప్‌గౌడ్ మరో ఐదుగురికి తాఖీదులు**

**రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లకు రిమాండ్ పొడిగింపు**

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో శుక్రవారం మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈకేసులో సిట్ నోటీసులు అందు కున్న బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. సిట్ నోటీసులపై హైకోర్టు స్టే విధించింది. మరోవైపు ఈకేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న నంద కుమార్ భార్య చిత్రలేఖ, న్యాయవాది ప్రతాప్ శుక్రవారం సిట్ ఎదుట విచారణకుహాజరయ్యారు. ఇదే కేసులో సిట్ కొత్తగా ఐదుగురికి తాఖీదులు జారీ చేసింది. ఇంకోవైపు ఈ కేసులో అరెస్టయి నెల రోజులుగా జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకు మార్‌ల రిమాండు గడువును ఎసిబి కోర్టు పొడిగించింది. తమకు బెయిలు ఇవ్వాలని ఈ ముగ్గురు హైకోర్టులో దాఖలు చేసిన పిటి షన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీ కరించింది. కాగా సిట్ నుంచి తనకు తాఖీదులు అందాయని వైఎస్సార్సీ రెబల్ ఎంపి రఘురామ కృష్ణంరాజు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అధికార టిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిల మధ్య రాజకీయంగా యుద్దానికి దారితీసిన ఫాం హౌస్ కుట్ర కేసుపై ఓవైపు సిట్ విచారణ కొనసాగుతుండగానే మరోవైపు ఇదే కేసుకు సంబంధించి న్యాయస్థానాల్లో పోరు మొదలైంది. ఈ కేసులో మొదట అనుమానితుడుగా వుండి ఆ తరువాత నిందితుడుగా మారిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌ను ఎలాగైనా విచారణకు పిలిపించాలన్న సిట్ అధికారులు భావిస్తుండగా దీనిపై ఆయన శుక్రవారం నాడు అనూహ్యంగా హైకోర్టులో అత్యవసర విచారణకుగానూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనను ఈ కేసు లో ఇరికిస్తున్నారని, ఈ నెల 26 లేదా 28వ తేదీన తప్పనిసరిగా విచారణకు రావాలని ఆదేశించడం అన్యాయమని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. దీనిపై సంతోష్ తరపు న్యాయవాది ప్రకాష్ రెడ్డి తన వాదనలు వినిస్తూ సంతోష్‌కు రెండు నోటీసులు ఎందుకు ఇచ్చారు...? ఏ విషయంలో ఆయనను విచారణకు పిలుస్తున్నారు.. .? అనే అంశంలో స్పష్టత లేదని ఆయన తరపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు నమోదైన ఎఫ్ఐఆర్‌లో సంతోష్ పేరు లేనందున, ఆయనను నిందితుడుగా ఎలా చేరుస్తారని ఆయన వాదించారు. సిట్ అధికారులు కేవలం కక్షతోనే సంతోష్‌ను నిందితుడుగా చెబుతున్నారని, ఇది సరైన విధానం కాదని ఆయన హైకోర్టుకు విన్నవించారు. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు వ్యక్తుల్లో ఓ వ్యక్తి వాట్సాప్‌లో సంతోష్ పేరు ప్రస్తావన వున్నంత మాత్రాన ఆయన ఎలా నిందితుడు అవుతారని డిఫెన్స్ న్యాయవాది వాదించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ ఈ కేసులో సంతోష్ ముమ్మాటికీ నిందితుడేనని తెలిపారు. ఇందుకు సంబంధించి సిట్ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని, విచారణకు వచ్చేందుకు సంతోష్‌కు వున్న ఇబ్బందులు ఏమిటనేది అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత సంతోష్‌కు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులపై హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై డిసెంబర్ ఐదవ తేదీన విచారణ చేస్తామని ప్రకటించింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:25/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 553628
2nd Prize Rs.7000/- 88232
3rd Prize Rs.3500/-
10445 17400 29510 32960 37086
39503 47950 60182 88092 93439
4th Prize Rs.200/-
0755 1731 4158 5201 5789 6869 7195
7446 7559 8337
5th Prize Rs.100/-
1438 2641 2676 3900 4228 4407 4975
6246 7789 8479
6th Prize Rs.50/-
0085 1437 2824 4417 5610 7153 8487
0093 1476 2843 4491 5806 7178 8726
0108 1493 2849 4566 5954 7347 8912
0117 1526 3102 4605 6121 7373 9035
0134 1594 3483 4743 6126 7396 9089
0162 1615 3504 4765 6312 7432 9248
0181 1639 3591 4824 6425 7487 9395
0304 1660 3688 4933 6626 7599 9545
0462 1725 4064 4934 6664 7699 9809
0522 1776 4156 5177 6700 7802 9996
0605 1974 4176 5215 6713 7823
0801 2594 4235 5296 6847 7916
0863 2644 4264 5508 6899 8080
0882 2718 4267 5565 7036 8192
1201 2793 4392 5578 7051 8358

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 459186
2nd Prize Rs.7000/- 32229
3rd Prize Rs.3500/-
21562 21609 29652 41425 49651
60050 66499 76359 77005 86671
4th Prize Rs.200/-
1905 2788 4544 5207 5806 6182 6530
7758 7798 9890
5th Prize Rs.100/-
0002 1131 1267 2759 4163 4536 4817
6897 6913 9147
6th Prize Rs.50/-
0273 1790 3305 5177 6201 7171 8841
0389 2068 3422 5196 6240 7459 8914
0497 2131 3447 5212 6444 7556 8949
0531 2155 3609 5251 6551 7592 9170
0868 2216 3750 5557 6700 7687 9303
1013 2222 3784 5671 6789 7751 9422
1019 2415 4025 5748 6823 7766 9601
1046 2521 4043 5811 6856 7927 9658
1092 2614 4512 5848 6870 8037 9679
1143 2881 4697 5849 6918 8154 9902
1255 2906 4755 5926 6990 8233
1587 2938 4819 5959 7018 8332
1592 2968 5071 5981 7023 8782
1698 3144 5104 6075 7073 8789
1773 3254 5123 6095 7079 8821

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:25/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 151137
2nd Prize Rs.7000/- 95566
3rd Prize Rs.3500/-
06251 10661 16124 22341 27725
32079 61082 74480 85112 90324
4th Prize Rs.200/-
0437 0732 2656 3763 3988 4442 4601
7712 8489 8586
5th Prize Rs.100/-
0987 1260 1280 1882 2316 4015 5676
5815 6737 7922
6th Prize Rs.50/-
0069 0956 2254 3718 5298 7073 9419
0095 0986 2363 4001 5468 7139 9434
0105 1059 2420 4129 5804 7151 9593
0136 1289 2533 4177 6074 7495 9631
0172 1296 2662 4273 6090 7791 9702
0237 1465 2711 4289 6133 8028 9719
0338 1509 2939 4343 6197 8197 9739
0436 1544 2972 4495 6242 8450 9761
0506 1550 3270 4628 6377 8546 9812
0552 1701 3351 4722 6456 8659 9821
0583 1757 3494 5105 6596 8777
0745 1848 3507 5129 6609 8801
0751 1885 3525 5175 6686 8949
0813 1907 3627 5184 6826 9028
0834 1949 3644 5297 6908 9083

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 689759
2nd Prize Rs.7000/- 60872
3rd Prize Rs.3500/-
01487 27930 32836 43748 62184
63022 63084 69770 78369 85140
4th Prize Rs.200/-
1666 2032 2671 3550 5750 6769 7187
7538 8057 8855
5th Prize Rs.100/-
1179 2884 4154 4804 5442 5541 6982
7071 7215 9624
6th Prize Rs.50/-
0023 1035 3094 4765 6412 7896 9138
0172 1069 3095 5148 6452 7922 9344
0279 1279 3255 5180 6661 7928 9429
0446 1527 3268 5283 6665 8080 9604
0571 1607 3393 5463 6683 8160 9745
0596 1910 3514 5485 6775 8170 9901
0648 1996 3540 5596 6788 8235 9940
0676 1998 3567 5665 7305 8367 9944
0682 2318 4020 6079 7456 8463 9958
0727 2418 4129 6121 7550 8583 9997
0737 2544 4295 6182 7582 8627
0861 2563 4330 6194 7583 8669
0934 2609 4410 6244 7662 8759
0997 2770 4456 6262 7775 8964
1024 2783 4480 6264 7840 8999

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:25/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 768243
2nd Prize Rs.7000/- 63806
3rd Prize Rs.3500/-
06099 13975 15044 32195 40761
42460 58904 80314 82722 96169
4th Prize Rs.200/-
0406 1262 1842 1843 2133 3325 4046
4579 6882 9671
5th Prize Rs.100/-
0228 1888 2967 3504 3656 5070 5832
7381 9530 9853
6th Prize Rs.50/-
0045 1359 2098 3708 5837 7390 8914
0103 1392 2099 3834 6018 7425 9000
0220 1422 2186 3964 6029 7577 9318
0281 1485 2330 4079 6097 7664 9428
0343 1490 2652 4272 6143 7772 9429
0439 1508 2726 4286 6190 7970 9494
0489 1822 3097 4299 6356 7988 9547
0624 1829 3108 4392 6673 8024 9701
0664 1834 3137 4977 6815 8291 9726
0747 1901 3210 5033 6838 8295 9830
0839 1942 3282 5278 6937 8306
1127 1974 3286 5408 7109 8473
1187 1995 3459 5450 7178 8530
1238 2037 3513 5698 7220 8738
1267 2056 3609 5769 7289 8754

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 398854
2nd Prize Rs.7000/- 08112
3rd Prize Rs.3500/-
00684 16132 20182 41008 43823
50236 53146 58548 66776 74996
4th Prize Rs.200/-
0219 0614 0732 2734 3345 3822 4482
6800 7431 8914
5th Prize Rs.100/-
0180 0235 0725 1716 1978 2109 4406
5115 5812 6042
6th Prize Rs.50/-
0050 1057 2558 4143 5963 7303 9393
0204 1076 2588 4178 5977 7369 9457
0374 1085 2608 4208 6013 7717 9508
0441 1386 2624 4221 6044 7995 9538
0445 1414 2627 4397 6060 8000 9736
0542 1490 2646 4431 6235 8040 9773
0615 1605 2723 4440 6553 8195 9826
0695 1818 2987 4471 6635 8462 9879
0697 1890 3138 4553 6668 8865 9908
0698 1962 3181 4701 6671 8940 9972
0720 1988 3259 4820 6999 8947
0801 1992 3341 4847 7026 8984
0898 2093 3368 4852 7066 9035
1031 2295 3393 5156 7202 9077
1044 2322 4064 5365 7232 9337

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:25/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 523726
2nd Prize Rs.7000/- 18220
3rd Prize Rs.3500/-
13832 18337 27815 34256 45780
50302 54227 60180 64281 74351
4th Prize Rs.200/-
0857 1209 2303 3031 3440 4030 5156
9233 9311 9921
5th Prize Rs.100/-
0457 0736 2079 2254 5597 5977 7978
8872 8998 9542
6th Prize Rs.50/-
0046 1416 2664 4000 5994 8174 9329
0071 1568 2744 4157 6201 8225 9446
0075 1575 2901 4165 6304 8260 9573
0108 1671 2934 4214 6333 8608 9582
0217 1735 3117 4228 6544 8611 9611
0485 1818 3355 4444 6569 8628 9825
0509 1935 3384 4483 6627 8662 9908
0589 2128 3390 4638 7065 8719 9931
0783 2139 3552 4718 7341 8922 9963
0849 2183 3563 4726 7555 9028 9969
0879 2250 3607 4756 7619 9037
0981 2279 3628 5440 7707 9053
1046 2300 3662 5528 8011 9072
1170 2427 3824 5781 8059 9142
1336 2590 3874 5832 8132 9144

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 259320
2nd Prize Rs.7000/- 37869
3rd Prize Rs.3500/-
05387 30319 37284 44653 49856
50446 63825 72906 89512 96168
4th Prize Rs.200/-
0109 3664 4079 5140 6823 6985 8638
8987 9584 9935
5th Prize Rs.100/-
0588 0940 1047 1779 2167 2284 3201
8129 9840 9991
6th Prize Rs.50/-
0027 1855 3622 4904 6020 7570 9453
0151 1925 3688 4919 6114 7578 9545
0165 2032 3721 4944 6223 7606 9596
0231 2197 3837 4987 6435 7663 9682
0529 2358 3957 5032 6584 7830 9772
0632 2632 4035 5044 6661 7875 9779
1105 2691 4056 5135 6737 7998 9783
1215 3058 4086 5215 7004 8108 9815
1295 3153 4119 5241 7012 8515 9887
1351 3169 4140 5391 7058 8714 9967
1352 3263 4502 5501 7120 8885
1521 3278 4541 5570 7283 8928
1636 3285 4558 5749 7428 8947
1665 3387 4608 5926 7512 9296
1772 3479 4711 6003 7523 9342

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:25/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 125543
2nd Prize Rs.7000/- 46414
3rd Prize Rs.3500/-
00928 24398 29048 33971 40478
44720 45503 59545 75116 89889
4th Prize Rs.200/-
0271 5297 5422 5784 5858 7615 8849
9092 9681 9830
5th Prize Rs.100/-
1526 1687 3162 4346 4825 5746 6284
7396 7512 9960
6th Prize Rs.50/-
0234 2314 3467 5088 6494 7782 8417
0343 2506 3696 5136 6526 7801 8583
0378 2613 3950 5219 6675 7808 9140
0602 2666 3986 5369 6741 7974 9306
0725 2733 4045 5426 6794 8065 9314
0993 2869 4194 5450 7062 8194 9443
1013 2884 4424 5668 7217 8200 9529
1100 2908 4476 5682 7225 8211 9765
1341 3077 4672 5754 7354 8229 9796
1410 3104 4844 5894 7421 8252 9871
1447 3284 4864 5947 7445 8266
1965 3289 4977 6110 7538 8304
2081 3353 4978 6228 7539 8306
2209 3435 5020 6417 7642 8321
2312 3453 5035 6490 7730 8335

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 836744
2nd Prize Rs.7000/- 53825
3rd Prize Rs.3500/-
01773 10957 24850 31020 45043
49048 56046 58064 75582 88197
4th Prize Rs.200/-
0938 1013 1365 2844 3771 6551 6988
7982 9458 9623
5th Prize Rs.100/-
0139 0188 1967 4411 4722 4986 5488
7391 8557 9392
6th Prize Rs.50/-
0087 1575 2641 3654 5014 6398 8524
0196 1578 2720 3678 5017 6486 8665
0342 1670 2949 3841 5273 6533 8745
0440 1724 2955 3896 5301 6828 9139
0495 1951 2974 3923 5330 6905 9383
0682 1971 3008 4236 5362 6932 9526
0750 2019 3119 4314 5509 6998 9550
0777 2127 3201 4504 5617 7085 9755
0807 2128 3206 4559 5736 7337 9797
0885 2133 3223 4622 5764 7430 9898
0906 2234 3315 4776 5877 7754
1416 2463 3423 4883 5918 7811
1430 2464 3573 4969 6189 8166
1531 2554 3608 4978 6233 8374
1563 2617 3620 4992 6346 8500

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:25/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 347802
2nd Prize Rs.7000/- 71524
3rd Prize Rs.3500/-
14839 25125 25730 36582 47311
58445 69407 71117 82907 93729
4th Prize Rs.200/-
1925 2163 2709 2810 3275 4860 5520
7799 8329 8598
5th Prize Rs.100/-
0130 1595 2498 2875 3221 3349 3739
3966 4608 6900
6th Prize Rs.50/-
0203 1233 2863 4208 5421 6878 8760
0277 1431 2902 4475 5561 6919 8918
0361 1494 2938 4488 5728 7011 8986
0397 1510 2996 4604 5768 7184 9034
0425 1994 3064 4727 5995 7189 9060
0473 2165 3070 4761 6074 7304 9136
0523 2234 3109 4780 6147 7420 9703
0778 2356 3336 4792 6367 7547 9812
0831 2360 3443 4913 6401 7587 9866
0832 2597 3526 4928 6421 7639 9950
0871 2749 3743 5064 6583 7644
1000 2768 3796 5119 6585 7682
1039 2805 3922 5124 6669 7828
1063 2811 3984 5177 6761 8017
1119 2847 4039 5238 6810 8100

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 681621
2nd Prize Rs.7000/- 92575
3rd Prize Rs.3500/-
13627 24116 24526 35230 35728
46491 57932 68415 79520 81220
4th Prize Rs.200/-
0413 0569 1194 1838 2414 2903 4246
5335 8179 9548
5th Prize Rs.100/-
0462 0940 0996 1688 6673 6814 7133
7331 7613 7981
6th Prize Rs.50/-
0078 1609 3083 4786 6243 7763 9326
0167 1868 3152 4820 6313 7780 9379
0193 1941 3226 4887 6325 7866 9390
0222 1977 3293 5053 6415 8204 9399
0497 2080 3326 5176 6527 8346 9504
0623 2225 3406 5302 6562 8348 9601
0709 2227 3421 5315 6643 8484 9622
0810 2345 3517 5327 6657 8595 9773
0816 2398 3547 5438 6694 8755 9789
0985 2565 3641 5471 6853 8768 9795
1008 2592 4000 5521 6894 8778
1055 2666 4128 5664 6973 8891
1240 2815 4202 5847 7080 9097
1265 2826 4689 5878 7453 9120
1272 3022 4730 6118 7593 9278

# భారత రాజ్యాంగం సజీవ పత్రం

●గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ●ఏఎన్‌యులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



శుక్రవారం ఆచార్య నాగార్జున వర్సిటీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఆర్.పి.సిసోడియా, పాల్గొన్న అధ్యాపకులు, పరిశోధకులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు25, ప్రభాతవార్త:** ఎన్నో విశిష్టతలు గల భారత రాజ్యాంగం సజీవ పత్రం అని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా అన్నారు. మారుతున్న సమాజం, ప్రజల అవసరాలకు అనుగుణంగా సవరణలకు పూర్తి అనుకూలంగా ఉన్నందున భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగ మేధావుల ప్రశంసలు అందుకుంటుందని పేర్కొన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో డా॥బి.ఆర్.అంబేద్కర్ ఛైర్, న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డా॥బి.ఆర్.అంబేద్కర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి, కీలకోపన్యాసకులుగా సిసోడియా ప్రసంగించారు. భారత రాజ్యాంగం-తత్వశాస్త్రం అనే అంశంపై ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించడానికి నాడు చేసిన ప్రయత్నాల గురించి ప్రజలకు తెలియనప్పటికీ, నేడు వారి జీవన గమనం సజావుగా సాగుతున్నందున రాజ్యాంగాన్ని సాధారణంగా తీసుకుంటున్నారన్నారు. భారత్‌తో పాటు స్వాతంత్ర్యం పొందిన పొరుగుదేశాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, వారు తొమ్మిదేళ్ళ తర్వాత మాత్రమే తమ రాజ్యాంగాన్ని తీసుకురాగలరని, మనం స్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్ళలోపే రాజ్యాంగాన్ని ఆమోదింపచేసుకున్నామని గుర్తు చేశారు. పొరుగు దేశ రాజ్యాంగం భాగర రాజ్యాంగ స్థాయిని అందుకోలేకపోయిందన్నారు.

మనం అనుభవిస్తున్న అధికారానికి మన రాజ్యాంగమే మూలమని వసుధైక కుటుంబం, సత్యమేవ జయతే, సర్వజన హితయ, సర్వజన సుఖాయ వంటి మన ప్రాచీన సూత్రాల ప్రకారం రాజ్యాంగం పౌరులందరికి ప్రాథమిక హక్కులకు, హామీ ఇస్తుందని సిసోడియా అన్నారు. రాజ్యాంగం అందించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనకు బాగా సరిపోతుందన్నారు. స్థిరమైన ప్రభుత్వాలు కొనసాగేలా రాజ్యాంగం స్పష్టత ఇచ్చిందన్నారు. దాని ఫలితంగానే ప్రపంచంలో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా అవతరించిందన్నారు. ఫెడరలిజం అనేది రాజ్యాంగం యొక్క తత్వశాస్త్రం, ఆత్మ వంటిదన్నారు. ఒకప్పుడు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్‌లో ఇప్పుడు భారతసంతతికి చెందిన వ్యక్తి ప్రభుత్వానికి సారథ్యం వహించడంతో చరిత్ర పూర్తి వృత్తాన్ని తీసుకున్నట్లయిందన్నారు. సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ స్వభావం మన రాజ్యాంగ ప్రత్యేక లక్షణంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ తత్వవేత్తగా నిలిచిన ఆచార్య నాగార్జునుడి ఖ్యాతిని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.

ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఫరిడవిల్లాలంటే రాజ్యాంగఫలాలను అందరికి అందాలన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వాలు ప్రతీ ఒక్కరికి దక్కాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, అంబేద్కర్ ఛైర్‌ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## 2024లోనూ మళ్లీ జగనే సీఎం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపును సాధిస్తుందనే దృఢ విశ్వాసం తమకు ఉందని ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో సీఎం జగన్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా తీసుకుని వచ్చిన ప్రతి నిర్ణయానికి ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు.సమగ్ర భూసర్వే ఓ చారిత్రాత్మక నిర్ణయమన్నారు.ముఖ్యమంత్రి జగన్ గొప్ప మనస్సుతో భూసర్వేకి శ్రీకారం చుట్టారని చెప్పారు. దేశంలో ఇది ఒక ఆదర్శమైన నిర్ణయమన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ వందేళ్ళ కితం రాష్ట్రంలో భూసర్వే జరిగిందన్నారు. 14 ఏళ్ళపాటు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏ నాడు భూసర్వే నిర్వహించలేదని దుయ్యబట్టారు. ప్రతి పక్షాలు, కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలు కలిసి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ఎన్ని కలలు కన్నా మళ్లీ సీఎం కాలేరన్నారు. ఆ విషయం గ్రహించినందునే చంద్రబాబు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారన్నారు.చంద్రబాబు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన సంక్షేమాభివృద్ధి పనులను చూసి తట్టుకుని స్థితిలో లేదన్నారు. గత ప్రభుత్వ హాయంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. సీఎం జగన్ ప్రతి వ్యవస్థలో సంస్కరణలు చేపట్టారన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. రైతుభరోసా కేంద్రాలు, సమగ్ర భూసర్వే విప్లవాత్మక సంస్కరణలన్నారు.ప్రజలందరికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందువలనే 2024 ఎన్నికల్లో ఎవ్వరెన్ని విషప్రచారాలు సాగించిన సీఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డి తిరిగి ఎన్నికవుతారన్నారు.



## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### శ్రీవారి దర్శనంలో ఎపి సిఎస్ సమీర్‌శర్మ

**తిరుమల, నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలిపారు. ప్రధాన కార్యదర్శి హోదాలో శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన సమీర్‌శర్మ దంపతులకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న సిఎస్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.

## నిబంధనలు అతిక్రమించిన ఆక్రమణలపై విజిలెన్స్ కొరడా!

### తిరుమలలో దుకాణాల యజమానుల గగ్గోలు

**తిరుమల,నవంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులను నమ్ముకుని వ్యాపారాలు సాగిస్తున్న యాజమాన్యం తమకు కేటాయించిన దుకాణాలకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి స్థలాలను ఆక్రమించుకున్న వారిపై టిటిడి విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కన్నెర్రజేశారు. భక్తులు నడిచివెళ్ళే మార్గాల్లో వ్యాపారాలు చేసుకుంటుం డటంతో టిటిడికి అందిన ఫిర్యాదులతో శుక్రవారం ఉదయం టిటిడి విజిలెన్స్ వింగ్ విజిఓ గిరిధర్, విజిఓ బాలిరెడ్డి,ఎస్టేట్ అధికారి, విజిలెన్స్ ఏవిఎస్‌ఓలు, విఐలు, ఆర్‌ఐల ఆధ్వర్యంలో ఒక్కసారిగా తిరుమల ఆలయానికి సమీపంలోని



కల్యాణకట్ట, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్‌ప్రాంతం, డిఎంబిరోడ్డుప్రాంతం, టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రాంతాల్లో ఒక్కసారిగా దుకాణాలు ,హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల యజమానులు ముందువైపు స్థలాలను, భక్తులు నడి చివెళ్ళే మార్గాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు సాగించుకుం టున్నారు.అంతేగాక ఈ వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంకంటే అదనంగా కొంత టిటిడి స్థలాలను ఆక్రమించ ుకోవడంతో ఈ దాడులు కొనసాగించారు. అయితే తిరుమలలో ఈ తంతు షరా మామూలే అన్నట్లు తయారైందని, మళ్ళీ రాజకీయ నేతల ఒత్తిళ్ళు వస్తే చూసీచూడనట్లు వెళ్ళిపోతారని విమర్శలు గుప్పుమన్నాయి. శుక్రవారం పలు ప్రాంతాల్లో ఆక్రమణలపై దాడులు చేసి అక్కడ ఉన్న పలు రకాల వస్తువులు, టీ దుకాణాల వస్తువులు, హోటళ్ళకు సంబంధించిన వంట వస్తువులు, ఫోటోలు తదితరాలవి టిటిడి గోడౌన్‌కు తరలించారు. తిరుమల అంతటా విజిలెన్స్ దుకాణాల ఆక్రమణలపై దాడులుచేయడంతోవ్యాపారులు గగ్గోలుపెట్టారు.

## మహిళలపై హింస నిరోధానికి కఠిన చర్యలు

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



**మంగళగిరి, నవంబరు 25, ప్రభాతవార్త :** మహిళలపై హింసను నిరోధించడానికి కఠిన శిక్షలు వేగంగా పడే విధంగా దిశ బిల్ ఏపి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రూపొందించడం జరిగిందని రాష్ట్ర మహిళా కమీషనర్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు.నవంబర్ 25 మహిళలపై హింస నివారణ అంతర్జాతీయ దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటిం చడం జరిగింది.ఈ సందర్భంగా మంగళగిరి కార్యాలయంలో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సన్నిహితుల నుంచే మహిళలపై హింస ఎక్కువగా జరగడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న విషయమని ఐక్యరాజ్య సమితి పేర్కొనడం జరిగిందన్నారు.నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 నివేదిక ప్రకారం దేశంలోని ప్రతి ముగ్గురు స్త్రీలలో ఒకరు వారి భర్తల నుంచి శారీరక,లైంగిక,హింస ఎదుర్కొంటున్నట్లు వెల్లడైందన్నారు.కుటుంబ హింస,గృహహింస, పనిచేసే చోట లైంగిక వేదింపులు అనేక సవాళ్ళ మధ్య మహిళలు ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు.మహిళల చుట్టు ఉన్న ప్రపంచాన్ని కుటుంబం,సమాజం మార్చకుండా మహిళలపై హింసను ఆపలేమన్నారు.స్వాతంత్ర్య భారత దేశంలో ఇప్పటివరకు ఎక్కడ జరిగిన విధంగా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత,50శాతం రిజర్వేషన్లు అమలు,30లక్షల మందికి ఇళ్ళ పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు.చారిత్రాత్మక నిర్ణయాలతో మహిళలకు ఇంటా,బయట కీలకమైన వ్యక్తులుగా సమాజంలో గుర్తింపు వచ్చే విధంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.దిశా యాప్ ద్వారా అరచేతిలో మహిళలకు రక్షణ వ్యవస ఉథను అందు బాటులో ఉంచడం ఒక గొప్ప ముందుడుగు అన్నారు. ఆపదలో ఉండే మహిళలకు భరోసా ఇవ్వడంతో పాటు,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దిశ యాప్ ఉపయోగపడుతుందన్నారు. నేరం జరిగిన వారం రోజుల్లో చార్జ్ షీటు దాఖలు చేయడం,అతి త్వరగా శిక్షలు పడే విధంగా దిశ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు.ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసుకునే ప్రతి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి తోడుగా సమాజం,ప్రతి కుటుంబం, మహిళలకు రక్షణ కవచంగా మారే చైతన్యం రావాలని కోరారు.



## వైభవంగా శ్రీవారి పాదాలు ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్నటువంటి స్వామివారి బంగారుపాదాలు శుక్రవారం ఉదయం తిరుమల నుంచి తిరుచానూరుకు పంపారు. తిరుచానూరులో జరుగుతున్న శ్రీపద్మావతి అమ్మవారి కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు ఈ పాదాలు తిరుమల నుంచి తిరుపతికి పంపుతారు. శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు పాదాలను పవిత్రంగా, భక్తితో తిరుచానూరులోని పసుపుమండపం వద్దకు తీసుకెళ్ళి అక్కడ తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, అర్చకులు బాబుస్వామికి అందజేశారు.మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ పాదాలను అమ్మవారి ఆలయానికి చేర్చారు.

## విజ్ఞాన గిరిపై దేవస్థానం పరిధిపై సర్వే!

### 30 యేళ్లుగా నివాసమున్నాం: పరిహారాలు ఇప్పించండి
### ఎంఎల్ఏతో చర్చించి న్యాయం చేస్తాం: చైర్మెన్

**శ్రీకాళహస్తి,నవంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరి (కుమారస్వామి కొండ) పరిసరాల్లో దేవస్థానం భూములు ఎక్కడ వరకు ఉన్నాయి? ఆక్రమణలు ఎన్ని? అనే అంశంపై శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులచే సమగ్ర సర్వే చేపట్టారు. దేవస్థానం భూముల పరిరక్షణలో భాగంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తి ఆర్‌డిఓను కలసి సర్వే జరిపించాలని కోరారు. స్పందించిన ఆర్‌డిఓ రామారావు వెంటనే రెవెన్యూ సర్వేయర్‌ను నియమించారు.శుక్రవారం అధికారులతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ కూడా పాల్గొన్నారు.

**ఆలయ పవిత్రతకు భంగం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరి కొండ దిగువన వినాయక స్వామి మండపం ఉంది.అయితే ఇది పురాతనమైనది కాబట్టి కొత్త మండపం నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అయితే ఇక్కడ ఆలయ పవిత్రకు భంగం వాటిల్లే విధంగా కొన్ని నిర్మాణాలున్నాయని శ్రీనివాసులు వివరించారు. వాటిని తొలగించుటకు నిర్ణయించారు. శుక్రవారం సర్వేయర్ హరి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అనిల్,మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి పాల్గొన్నారు. రికార్డుల ప్రకారం విజ్ఞానగిరి స్థలాలు ఎక్కడ వరకు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించారు.అయితే ఇక్కడ కొన్ని ఇళ్ళను గుర్తించారు. కానీ వాటికి రెవెన్యూ అధికారులు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు జారి చేసి ఉన్నారు. అయితే కొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెవెన్యూ అధికారులు తమకు తాత్కాలిక ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు మంజూరు చేసి ఉన్నారని వివరించారు. దేవుని కోసం అవసరమైతే తాము తమ ఇళ్ళను ఇవ్వటానికి సిద్దమే అని చైర్మెన్‌కు వివరించారు. అయితే తాము సుమారు 30 సంవత్సరాల నుంచే ఇక్కడే ఉంటూ ఇళ్ళు నిర్మించుకున్నామని నివాసాలు ఉంటున్నామని కాబట్టి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, నష్టపరిహారాలు కట్టిస్తే తాము ఖాళీ చేయటానికి సిద్దమే అని తమ అభిప్రాయాలను వివరించారు. దీనిపై చైర్మెన్ వారితో చర్చలు జరుపుతూ ఎవ్వరికి నష్టపరచమని నిరుపేదలను ఆదుకొనుటే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి లక్ష్యం అని ఆయన దృష్టికి తెచ్చి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఎవరి ఇళ్ల తొలగిస్తామో వారికి న్యాయం చేస్తామన్నారు.

**ప్రస్తుతానికి ఆరు ఇళ్లు అవసరం:** శుక్రవారం జరిపిన సర్వేలో ఆలయ పవిత్రను కాపాడటానికి ఆరు ఇళ్ళు తప్పని సరిగా ప్రస్తుతానికి అవసరమని అధికారులు, పాలకులు గుర్తించారు. వాటిని సేకరించే విధంగా సర్వే చేపట్టారు. అలాగే కుడివైపు ఉన్న షాపింగ్ కాంప్లెక్సు గదులు వారిహద్దుల కన్నా ముందుకు వచ్చి ఉన్నారని ఇక్కడ కళ్యాణ కట్ట నిర్మించనున్న దృష్ట్యా వాటిని కూడా సేకరించాలని సూచించారు. ఆ భవన యజమానులతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్చించారు.ఇక ప్రస్తుతం అర్జి గేటు వద్ద అడ్డు లేకపోవటంతో కొందరు ఇక్కడ చెత్తా చెదారాలు వేస్తున్నారని అక్కడ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. ఇక్కడ గోడను నిర్మించి గ్రిల్స్ ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చి దిద్దుటకు పనులు చేపట్టారు.మాస్టర్ ప్లాన్‌లో రూ.3కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.ఈ పరిశీలనల్లో మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్‌తోపాటు ఆలయ సూపరిం టెండెంట్ విజయసారధి, డిఇఇలు మురళీధర్‌రెడ్డి, శ్రీనివాసు లురెడ్డి ఎఇఇలు పవన్, వేణు,సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన గిరి వద్ద దేవస్థానం భూములకు సంబంధించిన సర్వే నిర్వహిస్తున్న దృశ్యం



## ఆలయాభివృద్ధికి మొదటి విడతగా రూ.2.70కోట్లు

ఆలయాభివృద్ధి పనులు పరిశీలిస్తున్న దేవదాయ శాఖ స్థపతి

**ఇంద్రకీలాద్రి, నవంబరు 25, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం 2020 అక్టోబర్ 21న మూల నక్షత్రం రోజున పట్టు వస్త్రాలు సమర్పించిన సమయములో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వనిధుల నుండి రూ.70కోట్ల రూపాయలను దేవస్థానమునకు మంజూరు చేసి, జీవోఆర్‌టి నెం.7 రెవెన్యూ (ఎండోమెంట్స్-1 డిపార్టుమెంటు తేదీ 2021 ఫిబ్రవరి 7న ఉత్తర్వులు జారీ చేయడం, అందులో భాగంగా మొదటివిడతగా ప్రస్తుతం రూ.2.70కోట్లు సిఎఫ్ఎంఎస్ ద్వారా దేవస్థానమునకు ఇచ్చుట జరిగినదని శుక్రవారం ఆలయ ఇవో దర్భమళ్ల భ్రమరాంబ ఒక ప్రకటన ద్వారా తెలియచేయడం జరిగినది. ఆ క్రమంలో శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పున:నిర్మాణ పనులను దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించి ఆలయాభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయవలసినదిగా కాంట్రాక్టరు వారికి సూచనలు చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.



## విజయసాయిరెడ్డి చరవాణి దొరకాలని వేడుకున్నా

### టిడిపి నేత అయ్యన్నపాత్రుడు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రప్రజలను కాపాడమని, వైసిపి నాయకుడు, రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి చరవాణి దొంగతనం జరిగినది మళ్ళీ దొరికేలా చూడుస్వామి అంటూ ప్రార్థించానని టిడిపి నేత, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుమలలో ఏడుకొండల వెంకన్నను రెండే కోరికలు కోరుకున్నానని చెప్పారు. ఢిల్లీ లిక్కర్‌స్కాంలో,విశాఖ భూదోపిడీకి సంబంధించిన ఆధారాలున్న విజయసాయిరెడ్డి విలువైన చరవాణి దారపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆ ఫోన్‌దొరకాలని వేడుకున్నానన్నారు. ఆ ఫోన్ దొరికి ఆధారాలు లభిస్తే దోచిన సొమ్ము అంతా జప్తు అవుతుందని, తిరిగి మళ్ళీ ప్రజలకే ఆ డబ్బు వస్తుంది కాబట్టి ఆ ఫోన్ త్వరగా దొరకాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. తిరుమలకు వచ్చిన అయ్యన్నపాత్రుడు కుటుంబం శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలందజేశారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

## సమర్థవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలి

### రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

**మంగళగిరి, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమీకృత,సమగ్ర మరియు సమర్థవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంథాలయ వ్యవస్థను పటిష్ట పరచడానికి విప్లవాత్మకమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు,పౌరగ్రంథాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్నకుమార్‌తోకలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవితానికి పుస్తక పఠనం చాలా ముఖ్యమని, రాష్ట్రవ్యాప్తంగా పౌరగ్రంథాలయాల్లో పాఠకులకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నా మన్నారు.గత ప్రభుత్వాల కాలంలో గ్రంథాలయ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంకు గురైందని,గ్రంథాలయాల సెస్ నిధులను సైతం వేరే శాఖలకు మళ్ళించారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడానికి విద్యారంగంలో సమూల మార్పులు చేస్తున్న విధంగా గ్రామస్థాయిలో గ్రంథాలయ వ్యవస్థను అందుబాటులోనికి తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా 10960డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టి సమాజ అభ్యుదయానికి కృషిచేస్తున్నారన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారికి అవసరమైన పుస్తకాలను గ్రంథాయాల్లో అందుబాటులో ఉంచడంతోపాటు,లైబ్రరీలను డిజిటలైజేషన్, ఇంటర్నెట్ సౌకర్యాలతో తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రంథాలయాల్లో పుస్తకాలు కొనుగోలుకు రూ.15.56కోట్లు మంజూరు చేయించడం జరిగిందని,వీటిలో ఇప్పటివరకు రూ.10కోట్లతో పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఇటీవల 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14వ తేది నుంచి 20వరకు అన్నీ పౌరగ్రంథాలయాల్లో ఘనంగా నిర్వహించామని,వారోత్సవాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్రస్థాయిలో ప్రారంభించామన్నారు. వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో 2,50,980మంది విద్యార్థులు పాల్గొన్నారని నూతనంగా 8410మంది గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారన్నారు. రాష్ట్రపౌర గ్రంథాలయాల శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయాలకు బ్రిటిష్ లైబ్రరీ వంటి డిజిటల్ లైబ్రరీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను గ్రంథాలయ సభ్యత్వం ఉన్న చదువరులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులకు పఠనాశక్తి పెంపొందించేందుకు గ్రంథాలయానికి 3కిమీ పరిధిలో ఉన్న పాఠశాల్లోని విద్యార్థులను గ్రంథాలయానికి మ్యాపింగ్ చేసి వారికి సభ్యత్వం అందిస్తున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ ఉప సంచాలకులు పీర్ అహ్మద్,సహాయ సంచాలకులు దీక్షితులు,శర్మ,గ్రేడ్ గ్రంథపాలకులు కె.నాగరాజు పాల్గొన్నారు.

## బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు: లోతా

**రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త:** బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ప్రభుత్వ ఏకసభ్య కమిషన్‌ను నియ మిస్తూ జి.ఓ నెంబరు 52 జారీచేసిందని దానిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చవద్దని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివి జన్ రాజవొమ్మంగి మండల ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో మండల నాయకులు కాళ్ళ రాజబాబు అద్యక్షతన 5వ మండల మహాసభ జరిగింది. ఈసందరన్భంగా రామారావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీలో చేర్చడం వలన గిరిజనులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు. నాన్‌షెడ్యూల్ ఏరియా గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్చాలన్నారు. జీ.వో నెంబరు 3కి చట్టభద్రత కల్పించాలన్నారు. మోడీ ప్రభుత్వం జాతీయ అటవీ సంరక్షణ సవరణ బిల్లు 22 రూపొందించిందని, అడవులను డి గ్రేడ్ చేస్తూ కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా పీసా అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నట్లు రామారావు ఆరోపించారు. మండల గిరిజన సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా కుంజం జగన్నాథం, కార్యదర్శులుగా కోండ్ల సూరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పాండవుల సత్య నారాయణ, జర్తా లక్ష్మి, సహాయ కార్యదర్శిగా జర్తా రాజబాబు, ట్రెజరర్‌గా గూడెం మల్లిఖార్జునరావు, మరో ఎనిమిది మంది కమిటీ ఎన్నిక కావడం జరిగింది.



రాజవొమ్మంగిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు


**VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)**

'E' Procurement Notice No.41/VMC/CDB/2022-23 Dt.25-11-2022

1. Manufacture, Supply, Delivery and Erection of Mechanical escalator Screen across.Drain Reside Hill in Nehru Road Circle-1 area(RFP)
2. Dismantling of G+1 DSMC High school in Circle-1 area (Tender cum auction)(3 Days)
3. Engaged of hire vehicles(Box Tenders) **Est. Rs.3.50 Lakhs,** Disposal of old unused scrap materials (e-auction) download from KONUGOLU website **Est. Rs.11.56 Lakhs** (7 Days)
4. Layout works, water fountain, Greenery work, End to End paver blocks(30 works) **Est. Rs.2525.04 Lakhs** (7 Days)
5. GGMP works, drain walls(86 works) **Est. Rs.1388.74 Lakhs (3 Days)**
6. Open Gym equipments, Toilets, roads, UGD, Cremation shelter, pump sets, tractor, Ape Auto of BS(23 works) **Est. Rs.229.59 Lakhs (7 Days)**
7. UGD, Roads. Repairs, steps, culvert, storm water drain, Retaining wall, etc. (83 works) **Est.Rs.1885.40 Lakhs (14 days)**

| | |
|---|---|
| Download/Receipt of tenders for S.L.No.1 | 28.11.2022 to 12.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.2 | 28.11.2022 to 01.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.3 & 4 | 28.11.2022 to 05.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.5 | 29.11.2022 to 02.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.6 | 29.11.2022 to 06.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.7 | 30.11.2022 to 14.12.2022 |

For S.L.No.1 RFP visit site *http://vmc.ap.gov.in/search* Tenders Any addendum/corrigendum/bid clarifications/ time extension shall be issued on website only. No spare press notification shall be issued.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@*www.tenderapeprocurement.gov.in*

Sd/- For COMMISSIONER

వార్త

అన్ని బాధలను అంతం చేసేది యోగ. నియమబద్ధమైన ఆహారం, అలవాట్లు గలవారే యోగ విద్యను ఆర్జించగలరు.

-భగవాన్ శ్రీ కృష్ణ

# అమలుకాని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కాని చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీఇచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా?అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకుని మాట ఇవ్వాలి. అందులో కీలక పదవుల్లో ఉన్నవారు, అధికారంలో ఉన్న పెద్దలు మరింత లోతుగా ఆలోచించి మాట ఇవ్వాలి. ఆ తర్వాత ఎంత కష్టమైనా అమలు చేయాలి. వ్యక్తుల విషయంలోనే కాదు, ప్రభుత్వాలైనా దీనిని పాటిస్తే విశ్వసనీయత పెరుగుతుంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలను నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాలమీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. ఆశించిన మేరకు ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధిలేకపోవడం అనేది వాస్తవం. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్ని చట్టాలు చేశారో, మరెన్ని నిబంధనలు విధించారో లెక్కకే అందదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పకతప్పదు. ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలలజీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల చట్టాలు, మాటలు హామీలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని ఎన్నిసార్లు ప్రకటించుకున్నా శతకోటి దరిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా కరోనా రక్కసి విజృంభించిన తర్వాత భారతదేశంలో అదనంగా కోటిమందికిపైగా బాలబాలికలు ఈ కూపంలోకి నెట్టబడ్డారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుండి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీవరకు, రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, బాబురాజేంద్రప్రసాద్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలందరూ బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారు ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా బాలకార్మికుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం పనుల్లో నియమించరాదని రాజ్యాంగం స్పష్టంచేస్తున్నది. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులు చిన్నపిల్లలతో చేయించకూడదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారం బాలకార్మికులను పనిలో నియమించుకున్నవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళనచెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. 2000 నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని అధికారికంగా ప్రకటించుకున్నారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్న చట్టాలతో బాలకార్మికుల నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006అక్టోబరు పదిన మరో చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి, వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించారు. అలాగే బాలలను పనులలో నియమించుకునే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ వేలాది మంది బాలకార్మికులకు విముక్తి కలిగించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారివారి రాష్ట్రాలకు పంపారు. ఇందులో పోలీసులు కూడా ఎంతో కృషిచేశారు. కానీ అలావెళ్లిన వారు తిరిగి పాతపనులలోకే ఏదో మార్గం ద్వారా చేరిపోతున్నారు. ఒక్క విషయం పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. లేతవయసులో చదువుసంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసికక్షోభకు గురవుతున్నారో విజ్ఞతతో ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితేననేది కాదనలేని వాస్తవం. ఆకోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం, అమలు చేస్తున్నామని చెప్పుకుంటుంటే మనలను మనం మోసం చేసుకోవడమే.

చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు. కానీ నిజానికి అదొక నరకం.



జనరల్ విలియం షెర్మన్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమలో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### ఎన్నికల కమిషన్ స్వతంత్రత

ఎన్నికల కమిషనర్ పదవులు భర్తీ చేయడానికి కొలీజియం తరహావ్యవస్థ ఉండాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తూ సుప్రీంకోర్టుచేస్తున్న కీలకవ్యాఖ్యలు ఎంతో ప్రాధాన్యత గలవి. ఈతరహా ప్రతిపాదన గతంలో లా కమిషన్ చేసినప్పటికీ, నేడు న్యాయస్థానం పరిశీలిస్తున్న సందర్భంగా ఎన్నికల కమిషన్ పనితీరుపై చర్చలు సాగుతున్నాయి. ఎన్నికల కమిషనర్‌గా తమకు తలాడించే వ్యక్తులను ఎంపిక చేయడంతో పాటు వారిని ఎక్కువ కాలం పదవిలో కొనసాగే వీల్లేకుండా ప్రభుత్వం తీసుకునే జాగ్రత్త వల్ల ఆ రాజ్యాంగ సంస్థ పనితీరు దెబ్బతింటున్నట్లు సుప్రీంకోర్టువ్యాఖ్యానించింది. కాబట్టి సుప్రీంకోర్టు జడ్జి కూడా ఎంపిక ప్రక్రియలో వుంటే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే పూర్వ ఎన్నికల అధికారి శేషన్ తరహా ముక్కుసూటి అధికారులు ఆ స్థానంలో ఉంటే మంచిదని చెప్పడం అంత బాగా లేదు.

- జి.శంకరరావు, పార్వతీపురం

### చౌకబారు విమర్శలు తగదు

రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతిపక్ష నేతపై అసత్య చౌకబారు విమర్శలు చేయడం సరికాదు. పార్టీ సమావేశంలో ఏమి మాట్లాడినా అది వేరే విషయం. ప్రభుత్వాధికారులు ప్రభుత్వకార్యక్రమాల్లో పాల్గొంటున్న సందర్భంలో అభివృద్ధి గురించిచెప్పాలి. కానీ రాజకీయ, వ్యర్థ ప్రేలాపనలు చేయకూడదు. మామకు వెన్నుపోటు అంటూ పాత చింతకాయపచ్చడిలా వ్యాఖ్యానించారు. అసలుఅది వెన్నుపోటు కాదు. తిరుగుబాటు. ఆ రోజు జరిగిన తిరుగుబాటును అన్ని రాజ్యాంగ వ్యవస్థలుగుర్తించాయి. ధృవీకరించాయి. ఇంకా వెన్నుపోటు అనడం పసలేని విమర్శ అవుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాటలే కానీ చేతలు లేవు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌అవినీతి అక్రమాలపై ప్రసంగాలు ఆ పార్టీపై అనేక విమర్శలు చేస్తుంటుంది. బిజెపి ప్రతిపక్షాలు ప్రభుత్వాలను కూడా అదేవిధంగా విమర్శిస్తుంటుంది. ఆపార్టీ అగ్రనాయకులు అందుకోసమే తరచూ రాష్ట్రాలలోపర్యటిస్తుంటారు. అయితే ధరలను తగ్గించలేని, నల్లధనాన్ని వెనక్కి రప్పించలేని పేదల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేయలేని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని రైతుల ఆదాయం రెట్టింపు చేయలేని, ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేని బిజెపి నాయకులకిప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రభుత్వాలను విమర్శించే హక్కు ఉంటుందా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాలలో ఢిల్లీ, పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్యకారకాలుగా మారాయి. ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమిమీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా, ప్రజల ఉసురు తీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్తంభాలు, రామప్ప వేయిస్తంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉంది. తక్షణమే శిథిలావస్థకి చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి మరమ్మతు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసినపరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్‌అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలామంది ఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు. కొద్దిమంది అదేపోస్టులో రిటైర్డ్ కూడా అయిపోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి, మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ కష్టాల 'సాగు'

వ్యవసాయంకాక మరేదైనా జీవన విధానం ఎన్నుకోగలిగినా, లభించినా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదనలేని వాస్తవం. ఇంకొకపక్క కలుషితమైన గ్రామీణ రాజకీయాలు ఈర్ష్యాద్వేషాలు ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఆటుపోట్ల మధ్యవందలాది మంది బలైపోతున్నారు. వలసలు పెరిగిపోతున్నాయి. సకాలంలో సరైన పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి పర్యావరణం వల్ల నష్టపోతూ అప్పుపుట్టక, ఇల్లుగడవక, ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం.

దామెర్ల సాయిబాబ

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. మొన్నటివరకు మునుగోడు ఉప ఎన్నిక, ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల శాసనసభలకు జరుగుతున్న ఎన్నికలు, రాబోయే సాధారణ ఎన్నికలకు వ్యూహప్రతివ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు, ఇంకొకపక్క ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఐటి, తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలు, మరోవైపు రాష్ట్రాల ఆధీనంలోని ఎసిబి, సిఐడి, సిట్‌ల దర్యాప్తులతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే సామాన్యుడు అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నా పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఢిల్లీనుండి గల్లీ వరకు ఈ దాడులపైనే చర్చోపచర్చలు జరుగుతున్నాయి. దేశంలో కానీ రాష్ట్రాల్లో కానీ ఇక ఏ సమస్యలు లేనట్లు అందరి దృష్టి వీటిపైనే కేంద్రీకృతమైంది. వాస్తవంగా చూస్తే దేశం అనేక గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నది. కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుండి ఇంకా సామాన్యుడు కోలుకోలేదు. ఆరోగ్యపరంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్నదనే ఆందోళన కలుగుతున్నది. కరోనా సమయంలో అంతటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడ్డ వ్యవసాయరంగం గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. వ్యవసాయరంగం రోజురోజుకు కుదేలైపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. అన్నదాతల పరిస్థితి రానురాను ఆందోళనకరంగా తయారౌతున్నది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, ఎన్నికల ప్రణాళికల్లో స్పష్టమైన విధానాలు ప్రకటించిన పార్టీల నాయకులు అధికారంలోకి రావడానికి వాటిని మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోతున్నది. ఎన్నికల ముందు చెప్తున్న మాటలు చేస్తున్న వాగ్దానాలు, పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం కూడా రైతులకు పూర్తిగా తెలుసు. గత ఏడున్నర దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను అలా ఎవరు ఎంతకాలం మోసంచేసినా, తమలోతాము కుమిలిపోవడం తప్ప అన్నదాతలు నోరు విప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు. అందుకే ఎవరైనా చనిపోయినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడవనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే కొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో, లేక వారికి రెట్టింపు నష్టం చేయడంతోనో కొందరు సంతృప్తిచెందడం పరిపాటి. అలాంటి వారిపై చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు మళ్లీ రోదనే శరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా, సమస్య పరిష్కారం మాత్రం కనుచూపు మేరలో కన్పించదు. అలాంటి పరిస్థితుల్లోనే గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గు చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశం మొత్తం మీద రైతుల పరిస్థితి ఇలానే ఉంది. ప్రకృతిపెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనడానికి మానవుడు మానసికంగా కొంతమేరకు సిద్ధమవుతుంటాడు. అందులో భాగంగానే తుఫాన్ బీభత్సాలు, కరవు, కాటకాలతో వచ్చే బాధను మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. అందుకే దుఃఖించడం నేర్చుకుంటే సరిపోతుందనే భావనతో ఎంతో అనుభవంతో మన పెద్దలు ముందు చూపుతో చెప్పి ఉండవచ్చు. రైతుల కష్టాలు విత్తే దగ్గర నుంచి ఆరంభమై విక్రయించేవరకు కొనసాగుతూనే ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి, పెట్టిన పెట్టుబడి సర్వంకోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో మౌనరోదనకు గురవుతున్నారు. ఇందుకు ఎన్నో సంఘటనలు ఉదహరించవచ్చు. గతంలో ఎన్నోవ్యయప్రయాసలకు ఓర్చి పండించిన పంట ఇంటికి చేరుకోగానే హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకునే రైతన్నలకు ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. పండించిన పంటలు మార్కెట్‌కు

## ఒక్క మాట

వచ్చి ధర నిర్ణయమై డబ్బులు చేతికి వచ్చేంతవరకు టెన్షన్‌లోనే బతుకుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణలో వరికోతలు దాదాపు పూర్తయిపోతున్నాయి. వరిధాన్యం ఊహించని రీతిలో దిగుబడులు వచ్చాయి. ఇది కొంతవరకు ఆశాజనకంగా ఉన్నా ఆ ధాన్యం అమ్ముకోవడం కష్టసాధ్యమవుతున్నది. బస్తాలు లేవని కొంతకాలం, హమాలీల కొరత ఉన్నదని మరికొంతకాలం, ట్రాన్స్‌పోర్టు ఇబ్బందులని ఇలా ఏదోఒకసాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. ఇక డబ్బులు ఎప్పుడిస్తారో తెలియదు. ఈధాన్యం అమ్ముకొని, మళ్లీ రబీసాగుకు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఖరీఫ్ ధాన్యం ఇంకా అమ్ముకోలేని పరిస్థితిలో ఉంటే రబీ సాగుకు పెట్టుబడి ఎలా తేవాలో వారికి అర్థం కావడం లేదు. కొనుగోళ్లలో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. రాత్రివేళల్లో భరించలేని చలిలో, వరి ధాన్యం కుప్పల మీదనే కాపలా కాసుకుంటున్నారు. ఒకటి, రెండు రోజులు కాదు. వారాల తరబడి కళ్లాల్లోనే ఉండాల్సివస్తున్నది. కుప్పల మీదనే ప్రాణాలు వదిలిన అన్నదాతలుఎందరో ఉన్నారు. నెల్లూరు జిల్లాలో రైతులు విలేకర్ల సమావేశం పెట్టి దళారులు తమవద్ద కొన్న ధాన్యానికి డబ్బు చెల్లించడం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే ఇటీవల పెరిగిన కూలీల సమస్య రైతులను కృంగదీస్తున్నది. గ్రామీణఉపాధి హామీ పథకం ఏమేరకు ఉపయోగపడిందో కానీ వ్యవసాయాన్ని మాత్రం తీవ్రసంక్షోభంలోకి నెట్టివేసింది. కూలీలు దొరక్కపోయినా, దొరికినా రెట్టింపు ధరలకు డిమాండ్ చేసినా ఏమీచేయలేని దయనీయ పరిస్థితి. ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువైతేతమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఏ రైతు వ్యవసాయంతో సంపూర్ణ, సంతృప్తితో లేడు. వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతుకుతున్న రైతులు రోజురోజుకు చితికిపోతున్నారు. అయితే వ్యవసాయంతోపాటు మరో చిన్న ఉద్యోగమో, వ్యాపారమో చేస్తున్న కుటుంబాలు మాత్రం ఈనాడు పల్లెసీమల్లో కొంతవరకు ఆర్థిక స్థిరత్వంతో ఉన్నారు. వ్యవసాయం కాక, మరేదైనా జీవన విధానం ఎన్నుకోగలిగినా, లభించినాచిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదన లేని వాస్తవం. ఇంకొకపక్క కలుషితమైన గ్రామీణ రాజకీయాలు ఈర్ష్యాద్వేషాలు ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఆటుపోట్ల మధ్యవందలాది మంది బలైపోతున్నారు. వలసలు పెరిగిపోతున్నాయి. సకాలంలో సరైన పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి పర్యావరణం వల్ల నష్టపోతూ అప్పుపుట్టక, ఇల్లుగడవక, ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. యేడాది పొడుగునా కుటుంబానికి అయ్యే అన్ని ఖర్చులు వ్యవసాయం మీదనే రాబట్టుకోవడం కష్టసాధ్యమవుతున్నది. పిల్లల చదువులు, మందులు, బట్టలు, తదితర అన్ని ఖర్చులకు రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడాల్సిందే. ఈ ఖర్చులన్నీ విపరీతంగా పెరిగిపోయాయి. కానీ వ్యవసాయం మీదవస్తున్న ఆదాయం అంతంతమాత్రమే. అందుకే కొందరు రైతులు మిర్చి, పత్తి లాంటి అధికఆదాయం ఉండే వాణిజ్యపంటల వైపు మొగ్గుచూపి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా తయారైంది. ఈ వ్యవసాయ జూదంలో వేలాది మంది రైతులు చనిపోతున్నా మరోదారి లేక దానిని కొన సాగిస్తున్నారు. పంటలు సమృద్ధిగా పండి ఆర్థికస్థితి బాగుపడాలంటే రుణవసతి, నాణ్యమైన విత్తనాలు, కల్తీలేని క్రిమిసంహారక మందులు, ఎరువులు, నీటివసతి, వీటన్నింటికంటే మించి గిట్టుబాటు ధర ప్రధానమైనవి. ఇందులో ఏ ఒక్కటి లోపం జరిగినా రైతుదెబ్బతినక తప్పదు. కేంద్ర, రాష్ట్ర పాలకులు రైతుల విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది.

# పర్యావరణంపై మరో ప్రతిజ్ఞ

డా.డి.వి.జి.శంకర రావు

ఈజిప్టులో ప్రపంచదేశాల 27వ పర్యావరణ సదస్సు ముగిసింది. కాప్-27గా పిలవబడే ఈ సదస్సులో పర్యావరణ దుష్ప్రభావాలకు లోనయ్యే దేశాలకు పరిహారం రూపంలో సాయం చేయడానికి ఉద్దేశిస్తూ ఒక నిధిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. కేవలం ప్రకటన చేశారు తప్పించి ఆ నిధుల సమీకరణ, వినియోగం తదితర విధి విధానాలు చర్చించలేదు. ఆ విషయాలన్నీ వచ్చే యేడాది జరగబోయే సదస్సులో చర్చించి నిర్ణయిస్తారు. ప్రస్తుతానికి ఇలాంటి ఒక నిధి ఏర్పాటు చేయాలన్న భావన రావడమే గొప్ప. పేద దేశాలన్నీ కలిసి ఒత్తిడి తీసుకురావడం వల్లనే ధనిక దేశాలు ఒప్పుకున్నాయి. కానీ నిధి కార్యరూపంలో రావడానికి ఎంత మొరాయిస్తాయో చూడాల్సిఉంది. ఎందుకంటే ఇప్పటి వరకూ జరుగుతున్న సదస్సుల్లో తీసుకుంటున్న నిర్ణయాలు కాగితాల మీదనే ఉంటున్నాయి తప్పించి అమలు కావడం లేదు. పర్యావరణంపై అమెరికా, యూరప్ లాంటి దేశాల చిత్తశుద్ధి అలాంటిది మరి. ఆయా దేశాలు పర్యావరణంపై పూచీ పడడం, పడాల్సి ఉండడం పరోపకారి బుద్ధితో చేయాల్సిన కార్యక్రమం కాదు. చేసిన నష్టానికి పరిహారంగా చేయాల్సిన నైతిక బాధ్యత. తప్పించుకోలేని బాధ్యత. పారిశ్రామికీకరణ పేరుతో పర్యావరణాన్ని ధ్వంసం చేసి




ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెట్టినందుకు చెల్లించాల్సిన మూల్యం. తిలాపాపం తలా పిడికెడులా అన్ని దేశాలకూ ఇందులో బాధ్యత ఉన్నా, ఎక్కువ నష్టం కలుగ చేసినందుకు ధనిక దేశాలు ఎక్కువ పూచీపడాలి. ప్రకృతి నుండి వారు తోడుకున్నంతా తోడుకొని ఇప్పుడు అన్ని దేశాలకూ ఉద్గారాల విషయమై ఒకే స్థాయి నియమాలు వర్తిస్తాయనడం మోసం. మిగిలిన దేశాలు ప్రత్యామ్నాయ ఇంధనంవైపు మళ్లడానికి నిధులెక్కువ అవసరం. ఆ సాయం వారందించాలి. అలాగే పర్యావరణం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి. ఒకవైపు వరదలు మరోవైపు కరవులతో ప్రపంచదేశాలు నష్టపోతున్నాయి. నష్టానికి బాధ్యత వహిస్తూ వారికి అందించబోయే నిధుల్లో ధనిక దేశాలు పెద్దపాత్ర తీసుకోవాలి. పూర్వ పారిశ్రామికీకరణ దశలో భూగోళానికి ఉన్న వేడిమికి ఒకటిన్నర సెంటిగ్రేడు కన్నా ఎక్కువ పెరగనియ్యరాదన్న గమ్యం చేరుకోవాలంటే అందులో ముఖ్య భూమిక పోషించాల్సింది పర్యావరణానికి ఎక్కువ నష్టం కలుగుచేసిన, కలుగచేస్తున్న అమెరికా, యూరోప్, చైనా తదితర ధనిక దేశాలే. కనుక ధనిక దేశాలే పర్యావరణ పరిరక్షణకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను చేపట్టాలి. అవసరమైన నిధులను ఏర్పాటు చేసేందుకు ధనిక దేశాలు ముందుకు రావాలి. బాధ్యతా అంతా పేదదేశాలపై వదలకుండా మొత్తం బాధ్యతను ధనిక దేశాలే చేపట్టాలి.

# జనహితమే రాజ్యాంగ లక్ష్యం



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశంలో మరో ఏడాదిలో చైనా జనాభాను అధిగమించి, ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించబోతున్నది. అయితే పెరిగిన జనాభాకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించడంలో, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో మనదేశం ఇంకా వెనుకబడి ఉన్నమాట వాస్తవం. ఆర్థిక అసమానతలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మధ్యతరగతి ప్రజల జీవితాలు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నాయి. అవినీతి జాఢ్యం ఇంకా సమసిపోలేదు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల గొంతు మూగబోతున్న కఠినవాస్తవం కాదనలేం. మద్యం, ధనం, ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించడం దురదృష్టకరం. ప్రజల్లో విద్యావంతుల శాతం పెరిగింది. ఆలోచించే శక్తి సామర్థ్యాలు భారత పౌరుల్లో పుష్కలంగా ఉన్నాయి. అయినప్పటికీ మేధావులు సైతం వర్తమాన పరిస్థితులపై నోరు మెదపలేకపోతున్నారు. రాజకీయ పండితులు సైతం మౌనముద్ర వహిస్తున్నారు. విద్యావంతులు మనకెందుకులే అనే భావనతో ముఖాశంగా ఉంటున్నారు. ఓటర్లు కూడా రాజకీయ నాయకులిచ్చే డబ్బుకోసం ఎదురు చూడడం ప్రజాస్వామ్యానికి విఘాతం. రాజకీయ చైతన్యవంతులు, మేధావులు ఎన్నికలఖర్చు భరించలేక పోటీకిదూరంగా ఉంటున్నారు. దీనికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగ వైఫల్యమా? ప్రజాస్వామ్య పతనమా?అనే సంశయం కలగడం సహజం. రాజ్యాంగం, రాజ్యాంగం ద్వారా ఏర్పడిన వ్యవస్థలను నిందించడమాని, ప్రతిఒక్కరూ నేటి పరిస్థితులపై విశ్లేషణ చేయాలి. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడకు ప్రభుత్వాలు, ప్రజలు సమిష్టి బాధ్యతతో మెలగాలి. రాజ్యాంగం ప్రజల విశాల ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ప్రపంచంలో ఎన్నోరాజ్యాంగాలు అమల్లో ఉన్నాయి. రిపబ్లికన్ ఆఫ్ శాన్ మారినో ప్రపంచంలో అత్యంత పురాతన రాజ్యాంగం కలిగి ఉంది. అమెరికా రాజ్యాంగం 1789లో అమల్లోకి వచ్చింది. 230 సంవత్సరాల చరిత్రగల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27 సవరణలు మాత్రమే జరిగాయి. భారత రాజ్యాంగానికి సుమారు 73 సంవత్సరాల చరిత్ర ఉంది. అయితే ఇప్పటివరకు భారత రాజ్యాంగంలో 105 సవరణలు జరిగాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు జరగడంసహజం. అయితే ఈ మార్పులు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా జరగరాదు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ వ్యవస్థలు అతికీలకం. ఈ కీలకమైన వ్యవస్థలు అందరి సహకారంతోనే మనుగడ సాగించగలవు. మనం రూపొందించుకున్న వ్యవస్థలను మనమే కాపాడుకోవాలి. ఈ యేడాది నవంబరు 26వ తేదీన 73వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా రాజ్యాంగం గురించి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల గురించి ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి రేఖా మాత్రంగానైనా స్పృశించడం మన కనీస బాధ్యత. మన కోసం మనం ఏర్పాటు చేసుకున్న విధివిధానాలు సమగ్ర రచనా సారాంశమే 'రాజ్యాంగం'. నీరు ఏ పాత్రలో పోస్తే ఆ పాత్ర ఆకారాన్ని సంతరించుకుంటున్నట్టు మనం ఏ దృష్టితో ఆలోచిస్తామో, రాజ్యాంగం కూడా అదే విధంగా మనకు సాక్షాత్కరిస్తుంది. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలుపరిస్తే, ప్రజాప్రయోజ




నాలు కాపాడబడతాయి. రాజ్యాంగంలోని నిబంధనలను గాలికి వదిలేసి, రాజ్యాంగాన్ని విమర్శించడం సబబుకాదు. లోటుపాట్లను చట్టసభ సభ్యుల ఆమోదంతో సరిదిద్దుకునే అవకాశం రాజ్యాంగం కల్పించింది. ఓటు బ్యాంకు ఆధారిత రాజకీయాల ద్వారా రాజ్యాంగస్ఫూర్తికి విఘాతం కలిగే ప్రమాదం ఉంది. ఇతర దేశాల రాజ్యాంగాల కంటే భారతదేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. పలు దేశాల రాజ్యాంగాలను సునిశితంగా అధ్యయనం చేసి, అందులోని కొన్నిముఖ్యాంశాలను భారత రాజ్యాంగంలో పొందుపరచడం గొప్ప విషయంగా పేర్కొనాలి. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి. న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యానిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగాపనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి, మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానిక సంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది. భారతదేశం గ్రామాలతో కూడియున్న విశాలమైన దేశం. గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగుచూపకపోవడం వలన గ్రామాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకు అతీతంగా జరగాలి. అన్ని స్థానిక సంస్థలకు, పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలన యంత్రాంగం కలిగి ఉండాలి. స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థల్లో ప్రభుత్వాల జోక్యం పనికిరాదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకు అతీతంగా దూరంగాఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణఉండాలే తప్ప అజమాయిషీ మాత్రంఉండకూడదు. రాష్ట్రాలు బాగుండాలంటే కేంద్రం అధికార వికేంద్రీకరణ జరిపి తన గుప్పెట్లో ఉన్న అధికారాలను రాష్ట్రాలకు బదలీ చేయాలి. రాష్ట్రాలు కూడా స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలు దఖలు పరిచి, స్వతంత్రంగా పనిచేసే వాతావరణ కల్పించాలి. ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు, బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కాలానుగుణంగా మనం రాజ్యాంగంలో మార్పులు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్ప పాలితుల సౌకర్యానికి కాదన్న భావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజాసమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాల తరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. ఎన్ని సవరణలు వచ్చినా, ఎంతగా రాజకీయచైతన్యం పెల్లుబికినాప్రజలింకా దారిద్ర్య రేఖను అధిగమించకపోవడం బాధాకరం. దేశంలో ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతూనే ఉంది. బాలకార్మిక వ్యవస్థ మనుగడలోనే ఉంది. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రకటించినా ఫలితం మాత్రం కనిపించడం లేదు. ప్రజలకు కావలసిన దీర్ఘకాలిక ప్రయోజనాలకై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. ఉపాధి అవకాశాల పెంపు వలనమాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది. రాజ్యాంగంలో సవరణలు చేయడం వాంఛనీయమే కానీ ఇవి ప్రజాశ్రేయస్సుకు విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు వహించాలి.

# రాజకీయాలవల్లే భద్రతా మండలిలోప్రతిష్టంభన

# ముంబయి పేలుళ్ల ఉగ్రనేతల నిషేధిత జాబితాపై భారత్ గుర్రు

**ఐక్యరాజ్యసమితి, నవంబరు 25:** భారత్‌లోని ఆర్థికరాజధాని ముంబయిమహానగరంలో జరిగిన 26/11 దాడుల కుట్రదారులను నిషేధిత జాబితాగా ప్రకటించడంలో కొంత ప్రతిష్టంభన ఏర్పడిందని, గతంలో కొన్ని రాజకీయ కారణాలవల్లనే ఇలా స్తంభించిపోయిందని సమితిలోనిశాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు. సమితి భద్రతామండలి సంయుక్త నివేదికపరంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి నిష్క్రియలవల్లనే నిందితులు స్వేచ్ఛగా తిరిగేందుకు అవకాశం కల్పించినట్లవుతుందని, అంతేకాకుండా మరిన్ని సరిహద్దు అంతర్జాతీయ ఉగ్రవాదచర్యలకు పాల్పడేందుకు ఊతం ఇచ్చినట్లవుతుందని, ప్రత్యేకించి భారత్‌పై మరిన్ని దాడులకు పురిగొలిపినట్లవుతుందని ఆమె అన్నారు. 2008 నవంబరు పదో తేదీ పది మంది ఉగ్రవాదులు ముంబయి మహానగరంలోకి సముద్ర మార్గం గుండా ప్రవేశించారని, అదికూడా పొరుగుదేశం పాకిస్థాన్‌నుంచేనని నాలుగురోజులపాటు మహానగరంలో నరమేధం సృష్టించారని, 166 మందిని హత్యచేయడంతోపాటు వారిలో 26 మంది విదేశీయులను కూడా కాల్చివేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈ విషాదాన్ని భారత్ ఎప్పటికీ మరువలేదని, ఈ కుట్రకు పాల్పడిన వారిని నిషేధిత జాబితాలో చేర్చేందుకు రాజకీయాల కారణంగానే




అడ్డంకులు ఎదురయ్యాయని ఆమె అన్నారు. అంతర్జాతీయ శాంతి సామరస్యం, భద్రతకు ఉగ్రవాదం ఎంతోముప్పు తెస్తుందని, ఐసిస్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలు, వాటిప్రేరణతో ఉన్న సంస్థలు ఇప్పటికీ ఆసియా, ఆఫ్రికాదేశాల్లో యుద్ధకాండను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భారత్ అమెరికాలు పాకిస్థాన్ స్థావరంగా ఉన్న మిలిటెంట్ లష్కరేతాయిబా చీఫ్ హాఫీజ్‌సయీద్‌కుమారుడు హాఫీజ్ తలాహ్ సయీద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చాలని పదేపదే భారత్; అమెరికాలు ప్రతిపాదించినప్పటికీ కావాలనే చైనా అడ్డుకుంటున్న సందర్భాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రుచిరాకాంబోజ్ ఈ వ్యాఖ్యలుచేసారు. ముంబయి ఉగ్ర దాడులకు హాఫీజ్ సయీద్ కారణమని ఆనాడే తేల్చారు. 15 దేశాల సమితి భద్రతామండలిలో అనుబంధ కమిటీల అధ్యక్షస్థానంలో ఆమె ప్రసంగించారు. సమితి మండలిలో కౌంటర్ టెర్రిజమ్ కమిటీకి భారత్ అధ్యక్షత వహించింది. 1267 అల్‌ఖైదా ఆంక్షలకమిటీకి నార్వే, 1540 అణు నిరాయుధీకరణ, సామూహిక విధ్వంస నిరోధక కమిటీకి మెక్సికో దేశాలు అధ్యక్షత వహిస్తున్నాయి. 1373 కౌంటర్ టెర్రిజమ్ కమిటీ అధ్యక్ష స్థానంలో రుచిరా కాంబోజ్ భద్రతామండలిలో ఈ నివేదికను చదివి వినిపించారు.



# ధైర్యసాహసాలకు పెట్టింది పేరు

# బోర్ఫుఖాన్

## జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ధైర్యసాహసాలకు పెట్టింది పేరుగానిలిచిన లచిత్ బోర్ఫుకాన్ వంటి వీరులవల్లే అస్సాంకు గుర్తింపు వచ్చిందని, అలాగే భారత్‌ప్రతిష్టలు కూడా ఇనుమడించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బోర్ఫుఖాన్400వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ 16వ శతాబ్దంఅహోమ్ ఆర్మీజనరల్ లచిత్‌బోర్ఫుకాన్ సేవలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. భారత్ తన విభిన్న సంస్కృతుల మేళవింపును చాటిచెప్పడమే కాకుండా ఆనాటి చరిత్రాత్మక హీరోల సంస్కృతిని కూడా వెలుగులోకి తెస్తున్నట్లు తెలిపారు. లచిత్‌బోర్ఫుకాన్ వంటి గొప్ప వ్యక్తులు చేసిన త్యాగాలవల్లనే నేటి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కాలంలో మరికొన్ని పరిష్కారాలకు హేతువు అవుతున్నదన్నారు. లచిత్‌బోర్ఫుకాన్ స్ఫూర్తి ఆనాడు మొదట దేశం అన్న నినాదం నేటికీ అనుసరణీయమేనని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నవీనభారత్ ముందుకువెళుతున్నదన్నారు. భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు. లచిత్ జీవితమే భావితరాలకు దిశానిర్దేశం చేస్తోందని, మన దేశ సంక్షేమానికి ప్రాధాన్యతా క్రమంలో కృషిచేసేందుకు స్ఫూర్తినింపుతున్నదన్నారు. భారత్‌లోని ప్రతి ఒక్క యువకుడు ఒక యోధుడేనని సంస్కృతిపరిరక్షణకు అందరూ పోరాటానికి సిద్ధమేనన్నారు. 1622 నవంబరు 24న చారైదియోలో జన్మించిన లచిత్ బోర్ఫుఖాన్ మిలిటరీ నిఘావ్యవస్థకు అత్యంత కీలకమైన యోధుడుగా నిలిచారు. ముఘల్‌చక్రవర్తులను ఓడించడంలో ఆయన నిఘా గూఢచారవ్యవస్థ ఎంతో మేలు చేసింది.

సరాయి ఘాట్ నుంచి ఔరంగజేబు తన యుద్ధకాంక్షను విస్తరించ కుండా అడ్డుకట్ట వేయగలి గింది.

ప్రతి ఏటానవంబరు 24వ తేదీ లచిత్‌దివస్‌గా అస్సాంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్నారు. సరాయిఘాట్‌లో ఆనాడు అస్సామీ ఆర్మీ విజయానికి లచిత్‌బోర్ఫుకాన్ నాయకత్వం వహించడం వల్లనే విజయం రాబట్టినట్లు ఇప్పటికీ చరిత్రచెపుతోంది.

విజ్ఞాన్‌భవన్‌లో ఇందుకు సంబంధించి కేంద్రం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈశాన్య, తూర్పుభారత్‌కు చెందిన గొప్ప యోధులను స్మరించుకోవడంతో పాటు వారు సాధించిన అనితరసాధ్యమైన లక్ష్యాలను కూడా ఈసందర్భంగా జాతికి గుర్తుచేసేందుకే తరచూ ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మోడీ తెలిపారు.



# సరిహద్దుల్లో భారత్‌పై

# మరో కుట్ర

## హిందీ తెలిసిన టిబెట్, నేపాలీల నియామకాలు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారత్‌పై కుట్రలకు చైనా మరో ఎత్తుగడ వేస్తోంది. సరిహద్దుల్లో ఉన్న తమ సైన్యానికి భారత్‌లో కొనసాగే వివరాలు తెలుసుకునేందుకు హిందీ భాషను సులువుగా అర్థంచేసుకోగలిగే భూటాన్, నేపాలీ యువకులను సరిహద్దు సైన్యంలోకి నియమిత్తోంది. భారతీయ సైన్యం సందేశాలు, సంభాషణలు అర్థంచేసుకోవడం వాటిని వెంటనే చైనా సైనిక అధికారులకు వివరించడం తర్వాత వారు తమ తక్షణ చర్యలను ప్రారంభించుకునేందుకు ఉపకరిస్తుందని అంచనా. నియమించిన టిబెటన్లు నేపాలీలందరినీ భారత సరిహద్దుకు అనుకుని ఉన్న ప్రాంతాల్లో నియమించనున్నారు. భారతసైన్యంపై పట్టుపెంచుకోవాలనే లక్ష్యంతోచైనా సైన్యం మరో ఎత్తుగడ వేసింది. హిందీ తెలిసిన టిబెటన్లు, నేపాలీలు టిబెట్ ఆటానమస్ రీజియన్‌లో రిక్రూట్ అవుతున్నారు. ఈనియామకాన్ని టిఎఆర్ అని పిలుస్తారు. భారత సైన్యం కొన్ని వైర్‌లెస్ సందేశాలు లేదా మొబైల్‌ఫోన్ సంభాషణలను చైనా సైన్యం అనేకపర్యాయాలు వింటున్నట్లు తేలింది. అంతేకాకుండా భారత్ చైనా ఆర్మీగ్రూపులు ముఖాముఃకి వచ్చినపుడు వారికి భారత సైన్యం భాష అర్థంకాదు. అందువల్లనే హిందీ తెలుసుకున్న నేపాలీ టిబెటన్ ప్రజలను సరిహద్దుల్లోని ప్రాంతాల్లో నియమించాలని చైనా హైకమాండ్ నిర్ణయించింది. వారు భారత సైన్యం భాషను అర్థంచేసకుని చైనా ఆర్మీకి ఇంగ్లీషులేదా చైనాభాషల్లో వివరిస్తారు. దీనిపై చైనా సైన్యం వెంటనే చర్యలు తీసుకుంటుంది. టిబెట్ స్వయంప్రతిపత్తి రీజియన్ లడక్‌నుంచి నేపాల్‌వరకూ విస్తరించింది. అక్కడ సరిహద్దు చాలాప్రదేశాల్లో పూర్తిగా తెరిచి ఉంది. నేపాల్ లేదా టిబెట్‌ప్రజలు తమ పనికోసం వస్తూపోతూ ఉంటారు. నిఘా వేగులను ఆప్రాంతాల్లో మొహరించడం చైనా సైన్యం ఉపాయం. ఎందుకంటే ముందు ఉన్న టిబెటన్లు నేపాలీలకు హిందీ అర్థం కాదని చాలాసార్లు భారత సైన్యం అర్థంచేసుకుంటాయి. ఈ సమాచారం చైనా సైన్యం సద్వినియోగంచేసుకోవాలనిచూస్తోంది. చైనాలోని ఈ వేగులు మొత్తం సమాచారం విన్నతర్వాత వారిని తమ అధికారులవద్దకు తీసుకెళ్తారు. కొన్నిసార్లు సైనిక బృందాలు సాధారణ సంభాషణతో అనేక ప్రత్యేకపనులు చేస్తాయి. ఏ సమూహం ఎక్కడకువెళుతోంది, ఎన్ని రోజులు అక్కడే ఉంటుంది ఎప్పుడు తిరిగివస్తుందన్న సమాచారం కూడా ఇకపూర్తిగా చైనా సైన్యానికి తెలిసిపోతుంది. గడచిన రెండేళ్లలో చైనా సైన్యం భారత సైన్యంముందు కొన్నిసార్లు వచ్చిపుడు వారు అర్థం చేసుకునేసరికి భారత్‌సైన్యం తన చర్యను చేపట్టిందని అందువల్లనే చైనా హైకమాండ్ సరిహద్దుల్లో హిందీ తెలిసినవారిని నియమించాలని చైనీయులు కానివారికే ప్రాధాన్యం ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# గాయపడ్డ యువతి ఎవరో గుర్తించకుండా

## ఆస్పత్రిలో చేర్చిన మహిళ

## చనిపోయాక తన బిడ్డేనని తెలిసి అవాక్కు!

**ఒటావా, నవంబరు25:** కారు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఓ యువతిని రోడ్డుపై చూసిన ఓ మహిళ..బాధితురాలికి సపర్యలు చేసి ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత ఆ మహిళ తన ఇంటికి చేరుకున్నారు. కానీ, తాను ఆస్పత్రిలో చేర్పించింది ఎవరిని అనేది గర్తించలేకపోయారు. ఇంటికి వెళ్లిన ఆ మహిళకు తన కూతురు రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు పోలీసుల నుంచి ఫోన్ వచ్చింది. తాను ఆస్పత్రిలో చేర్పించిన యువతి తన కూతురేనని తెలిసి ఆ మహిళ అవాక్కయిన ఘటన కెనడాలో జరిగింది. కెనడాకు చెందిన జేమీ ఎరిక్సన్ వైద్యురాలు. నవంబర్ 15న ఆమె కెనడాలోని అల్బర్టా హైవేలో ప్రయాణిస్తుండగా..మార్గమధ్యంలో ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువతి ఆమెకు కనిపించింది. దాంతో, బాధితురాలిని తన కారులోనే సమీపంలోని ఆస్పత్రిలో చేర్పింది. యువతికి తీవ్ర గాయాలు కావడంతో ఎవరూ గుర్తించలేకపోయారు. వైద్యురాలైన జేమీ విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్నారు. ఆ తర్వాత ఆమెకు తన కుమార్తె మోంటానా(17) ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు ఫోన్ వచ్చింది. ఆస్పత్రి వివరాలు తెలుసుకున్నాక..తాను అంతకు ముందు ఆ ఆస్పత్రిలో చేర్పింది తన కూతురే అని అర్థమైంది. దాంతో, జేమీకి నోట మాట రాలేదు. తాను నా కుమార్తె..ఆమె నా రక్త మాంసాలతోనే జన్మించింది అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమార్తె మోంటానా టాలెంటెడ్ స్విమ్మర్ అని, తను న్యాయశాస్త్రం చదవాలని ఆకాంక్షిస్తున్నారని జేమీ గుర్తు చేశారు. జేమీ..తాను అమితమైన దు:ఖంలో ఉన్నప్పటికీ...తన కుమార్తె అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. తన బిడ్డ ఇతరులకు ప్రాణాలు పోస్తున్నందుకు గర్వంగా ఉన్నదన్నారు.




# ఆమెను చంపలేదు, మరణించారు

## హిజాబ్ కేసులో యువతి మృతిపై ఇరాన్ మంత్రి స్పందన

**న్యూఢిల్లీ, నవంబరు25:** హిజాబ్ సరిగా ధరించలేదన్న అభియోగంపై మహ్‌సా అమీనీని ఇరాన్ పోలీసులు అరెస్ట్ చేయగా..ఆమె కస్టడీలో మృతి చెందినట్లు వచ్చిన ఆరోపణలపై ఆ దేశ విదేశాంగశాఖ సహాయమంత్రి అలీ బఖేరీ స్పందించారు. తమ ప్రభుత్వం ఆమెను చంపలేదని, ఆమె మరణించారని అలీ బఖేరీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం బఖేరీ భారత్ పర్యటనలో ఉన్నారు. హిజాబ్ నిబంధనలకు నిరసనగా తమ దేశంలో జరుగుతున్న ఆందోళనల వెనుక పాశ్చాత్య దేశాల పాత్ర ఉన్నదని బఖేరీ విమర్శించారు. హిజాబ్‌ను సరీగ్గా ధరించలేదన్న కారణంతో మహ్‌సా అమీనీ అనే 22 ఏళ్ల కుర్దిష్ యువతిని ఇరాన్ నైతిక విభాగం పోలీసులు సెప్టెంబర్ 13న అరెస్ట్ చేయగా..ఆమె సెప్టెంబర్ 16న మరణించారు. ఆమె మరణంతో మరుసటి రోజు నుంచే ఇరాన్ మహిళలు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. ఇరాన్ మహిళల నిరసనలకు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సంఘాల నుంచి మద్దతు లభించింది. కస్టడీలో పోలీసులు ఆమెను తీవ్రంగా గాయపరచడం వల్లే మరణించినట్లు ఆందోళనకారులు చెబుతున్నారు. మహిళల వేష, భాషల పట్ల కఠిన నిబంధనలను అమలు చేయడం ద్వారా ఇరాన్ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు ప్రపంచ దేశాల నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. దాంతో, ఇరాన్ పాలకులు తమ తప్పేమీలేదని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బఖేరీ వ్యాఖ్యల్ని చూడాలి. గత వారం రోజుల్లోనే ఆందోళనకారుల్లో 40మందిని ఇరాన్ ప్రభుత్వం హతమార్చిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి(యుఎన్‌హెచ్‌సిఆర్) తెలిపింది.




# ఒక్కరోజులో భారత్ కరోనా కేసులు 347

## వైరస్‌తో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 347 కేసులు నమోద య్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,830కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,34,710 మంది కోలుకోగా 5516 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,604కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,450కి చేరగా,79,86,489 మంది వరకు కోలుకున్నారు. 1,48,404 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,707కి చేరింది. అందులో 67,52,368 మంది కోలుకున్నారు. 71,485మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,990కి చేరింది. అందులో 40,29,144మంది కోలుకున్నారు. 40,303 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,006కి చేరింది. అందులో 35,55,604 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఢిల్లీ కాంగ్రెస్ నేత కారు చోరీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లోప్రచారంలో ఉన్న ఒక కాంగ్రెస్‌నాయకురాలి కారునే దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. చేసేదిలేక ఆమె పోలీసులను ఆశ్రయించింది. కాంగ్రెస్ నాయకి పంఖూరి పాఠక్ ఢిల్లీమున్సిపల్ ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించారు. ఈక్రమంలో తన ఎస్‌యువి టయోటా ఫార్చూనర్‌ను తీహార్‌జైలు సమీపంలోని జనక్‌పురి మెయిన్‌రోడ్డులో పార్క్‌చేసి ప్రచారంకోసం వెళ్లారు. అయితేప్రచారం ముగించుకుని వచ్చిచూస్తే ఆమె వాహనం లేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదులుచేసారు. పంఖూరి ఫిర్యాదుమేరకు పోలీసులు ఆప్రాంత సిసిటివిఫుటేజ్ పరిశీలించారు. ఒక వ్యక్తి కారునుంచి దిగి 15 నిమిషాలు శ్రమించి ఎస్‌యువి వెనుకడోర్ అద్దాలు ధ్వంసంచేసాడు.



# భారీ వర్షాలు వరదలతో సౌదీలో స్తంభించిన రాకపోకలు

**రియాద్, నవంబరు 25:** సౌదీ అరేబియాలో కురుస్తున్న భారీ వర్షాలు రాకపోకలను దెబ్బతీసాయి. కోస్తానగరం జెడ్డాలో భారీ వర్షాలకారణంగా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యాసంస్థలను మూసివేసారు. మక్కాకువెళ్లే రోడ్డుమార్గంపైకి వర్షపునీరు వచ్చిచేరడంతో రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. 40 లక్షల జనాభా ఉన్న జెడ్డానగరం ఎర్రసముద్రం తీరంలో ఉంటుంది. ఈ నగరంనుంచే మక్కా పవిత్ర నగరానికి వెళుతుంటారు. ప్రతి ఏటా హాజ్, ఉమ్రాహ్ యాత్రలకు లక్షల్లో యాత్రీకులు వస్తుంటారు. భారీ వర్షాలు వరదలకు గాను జెడ్డానగరంలో ఇద్దరుచనిపోయినట్లు తెలిపారు. ఎవ్వరినీ బయటకు పోవద్దన్న హెచ్చరికలు కూడా జారీచేసారు. మక్కా ప్రాంతంలోనే జెడ్డానగరం, మక్కానగరం వంటివి ఉన్నాయి. ఈ రెండునగరాలను లింకుచేసే రోడ్లు ఇపుడు వర్షపునీటితో నిండిపోయాయి. దీనితో వర్షాలు ప్రారంభంనుంచే ఈరోడ్లపై రాకపోకలను నిలిపివేసారు. మక్కాలోని ముఖ్యమైన పవిత్ర మసీదు కాబా వద్ద భారీ వర్షంపునీరుచేరిందని తెలుస్తోంది. ఇక జెడ్డానగరంలో నిలిచిన వర్షపునీటితో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. కొన్ని వాహనాలు వర్షపునీటిలోనే మునిగి ఉన్నట్లు సోషల్‌మీడియాలో చిత్రాలు వైరల్ అయ్యాయి .జెడ్డాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు పూర్తిగానిలిపివేసారు. మరికొన్ని విమానాలు ఆలశ్యంగా వస్తున్నాయి. రోజంతా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలపడంతో ఆప్రాంతంలోని స్కూళ్లు అన్నింటినీ మూసివేసారు. జెడ్డాలో ప్రతి ఏటా శీతాకాలంలో వర్షాలు వరదలు రావడం సహజంగా మారింది. 2009లో జెడ్డాలో సంభవించిన వరదలకు 123 మంది చనిపోయారు.

# మోడీపై అమెరికా వ్యాఖ్యలకు భారత్ అభ్యంతరం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై అగ్రరాజ్యం అమెరికా చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతోన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతోన్నాయి. వివాదాస్పదంగా మారిన జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి హత్య కేసుతో ముడిపెట్టి అమెరికా ఈ కామెంట్స్ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీని పట్ల భారత్ స్పందించింది. తన అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. అలాంటి వ్యాఖ్యలు సరికావని పేర్కొంది. జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి దారుణ హత్యకేసులో నిందితుడిగా ఉన్న సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్‌ను అమెరికా ప్రభుత్వం ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిన విషయం విదితమే. 2014లో భారత ప్రధాని నరేంద్ర మోడీని కూడా ఇదే రకంగా ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించినట్లు అమెరికా ఇటీవలే వ్యాఖ్యానించారు. జమాల్ ఖషోగ్గి హత్యోదంతంలో బిన్ సల్మాన్‌తో ప్రధాని మోడీ ప్రాసిక్యూషన్ అంశాన్ని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ ప్రస్తావించారు. ఖషోగ్గి హత్యకేసులో నిందితుడిగా ఆరోపణలను ఎదుర్కొన్న మహ్మద్‌మహ్మద్ బిన్ సల్మాన్‌కు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని గతంలో ప్రధాని మోడీ ఉదంతం పోల్చారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎదురైన ప్రశ్నలకు ఆయన ఈ రకమైన సమాధానాన్ని ఇచ్చారు. వాటిపై వివరణ ఇచ్చారు. గతంలో మోడతకి అదే తరహాలో ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిన విషయాన్ని వేదాంత్ పటేల్ గుర్తుచేశారు. అమెరికా ఈ విధానాన్ని అవలంభించడం ఇది మొదటిసారేమీ కాదని, గతంలో కూడా పలువురు దేశాధినేతలు, ప్రధానమంత్రులకు ఇదే రకమైన మినహాయింపులను ఇచ్చామని గుర్తుచేశారు. 1993లో హైతీ అధ్యక్షుడు అరిస్టైడ్, 2001లో జింబాబ్వే అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే, 2014లో నరేంద్ర మోడీ, 2018లో డెమొక్రటిక్ రిపబ్లిక్ కాంగో అధ్యక్షుడు కబీలాకు తమ దేశ ప్రాసిక్యూషన్ నుంచి ఈ రక్షణను కల్పించామని వివరించారు. విదేశాంగ మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు పట్ల భారత్ తాజాగా స్పందించారు. అలాంటి వ్యాఖ్యలు సరికాదని తేల్చి చెప్పింది. ప్రధాని మోడీపై అమెరికా చేసిన వ్యాఖ్యలు సందర్భోచితమా? కదా? అనేది తనకు అర్థం కావట్లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ అన్నారు. వాటిని ప్రస్తావించాల్సిన అవసరం ఉందా అనే ప్రశ్న తలెత్తుతోందని చెప్పారు. భారత్-అమెరికా మధ్య సుహృద్భావ వాతావరణంలో దౌత్య సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేయాల్సి వస్తోందని అన్నారు.



# అమితాబ్ పేరు, ఫోటోలు

# ఆయన అనుమతి లేకుండా వాడొద్దు

## ఢిల్లీ హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు25:** బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యక్తిగత హక్కులపై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అమితాబ్ అనుమతి లేకుండా ఏ వ్యక్తిగానీ, సంస్థగానీ..ఆయన పేరు, ఫోటో, గళాన్ని ఉపయోగించుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అమితాబ్ వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే కంటెంట్‌ను తొలగించాలని ఐటిశాఖ అధికారులు, టెలికాం సర్వీస ప్రొవైడర్లను ఆదేశించింది. వాణిజ్యపరమైన కార్యక్రమాల్లో తన పేరు, ఇమేజ్, వాయిస్, వ్యక్తిగత విషయాలను ఉపయోగించడాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ అమితాబ్ ఢిల్లీ హైకోర్టులో సివిల్ దావా వేయగా..ఈ ఆదేశాలు ఇచ్చింది. అమితాబ్ తరఫున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ వేసిన కారణాలను సాల్వే కోర్టు దృష్టికి తెచ్చారు. కొందరు టీ షర్టుల మీద నటుడి ఫోటో వేసి అమ్మకాలు సాగిస్తారు. మరికొందరు ఆయన పోస్టర్లను విక్రయిస్తారు. ఇంకొందరు అమితాబ్‌బచ్చన్ డాట్ కామ్ అంటూ వెబ్‌సైట్ కూడా పెట్టేస్తున్నారని సాల్వే కోర్టుకు తెలిపారు.



# 7.2%కి దిగివచ్చిన నిరుద్యోగిత రేటు!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశంలో నిరుద్యోగం తగ్గుముఖం పడుతున్నట్లు కార్మికశాఖ వెల్లడించింది. ప్రస్తుత వారంలో పట్టణప్రాంతంల్లో 15 ఏళ్ల వయున్న యువత కు ఉపాధి 47.9శాతంగా నిలిచింది. ఈ ఏడాది రెండోత్రైమాసికంలో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి అదే గత ఏడాది ఇదే కాలంలో 46.9శాతం కాగా ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 47.5శాతంగా ఉంది. దీన్నిబట్టిచూస్తే పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్ల యువతనిరుద్యోగం 7.2శాతానికి దిగివచ్చిందని కార్మికశాఖ వెల్లడించింది. జులైనుంచి సెప్టెంబరువరకూ గత ఏడాది నిరుద్యోగితరేటు 9.8శాతంగా ఉంటే ఈ ఏడాది 7.2శాతానికి తగ్గింది. అలాగేఏప్రిల్‌నుంచి జూన్ మధ్యకాలంలో 7.6శాతంగా ఉన్నట్లు తేలింది. కొవిడ్ మహమ్మారి కాలంలో ఆంక్షలవల్ల నిరుద్యోగితరేటు గణనీయంగాపెరిగిన సంగతి తెలిసిందే. 16వ క్రమానుగత కార్మికశక్తి సర్వే త్రైమాసిక బులిటెన్ వివరాలప్రకారం నిరుద్యోగం మహిళల్లో పట్టణప్రాంతాల్లో 15 ఏళ్లు అంతకుమించిన వయసున్నవారిలో 9.4శాతంగా ఉంది. అదే పురుషులపరంగాచూస్తే 6.6శాతంగా ఉన్నట్లు తేలింది. మహిళల్లో నిరుద్యోగితరేటు పట్టణ ప్రాంతాల్లో జులై సెప్టెంబరు కాలంలో గతేడాది 11.6శాతానికి పెరిగింది.

# పిఎంఒ సమీపంలోనే ఎగ్జిక్యూటివ్ కాంక్లేవ్

## 1189 కోట్లతో ఎల్‌అండ్‌టి నిర్మాణసంస్థకు ప్రాజెక్టు అప్పగింత

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీలోని ప్రధాని కార్యాలయం నివాసాలకుగాను కేంద్ర ప్రజాపనులశాఖ కొత్త కాంట్రాక్టును అనుమతించింది. కొత్త ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌కింద ఈ ప్రాజెక్టును రెండేళ్లలోపూర్తిచేయాలని ప్రాజెక్టు కాంట్రాక్టు ఏజెన్సీ ఎల్‌అండ్‌టి కన్‌స్ట్రక్షన్స్‌ను ఆదేశించింది. సెంట్రల్ విస్టాప్రాజెక్టులో ఈ కాంప్లెక్స్ ఎంక్లేవ్ అత్యంత కీలకం అయినది కావడంతో రెండేళ్లలోనే పూర్తికావాలని ఆదేశాలు జారీచేసింది. 10.44శాతం తక్కువధరకే కోట్‌చేసి ఈ టెండరును దక్కించుకుంది. మొత్తం ప్రాజెక్టు విలువ 1189 కోట్ల రూపాయలు. కాంట్రాక్టు దక్కిన రోజునుంచి 24 నెలల్లోపు పూర్తిచేయాలని టెండరులోనే నిబంధనలను పొందుపరిచారు. ఈనెల 15వ తేదీనే కాంట్రాక్టుఏజెన్సీకి ప్రాజెక్టును ఖరారుచేసారు. ప్రాథమికంగా అంచనా వ్యయం 1381 కోట్లుగా ఉంటుందని తేల్చారు. ప్రతిపాదిత ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్ దక్షిణబ్లాక్‌వైపు దక్షిణం దిశగా ఉంటుంది. ఆదిశగానే ప్రధాని కార్యాలయం కూడా ఉంటుంది. అలాగే ఇండియా హైస్ కాన్ఫరెన్స్ సెంటర్, కేబినెట్ సెక్రటేరియట్, నేషనల్‌సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఇతర కీలకమైన విభాగాలుంటాయి. మొత్తం ఆరు మౌలికవనరుల నిర్మాణసంస్థల తమ టెక్నికల్ బిడ్లను గత ఏడాది నవంబరులోనే అందచేసాయి.



# ప్రపంచదేశాల్లో పెరుగుతూపోతున్న కరోనా

## 64.50 కోట్లమందికి వైరస్ మహమ్మారి- 66.33 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 25:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూ పోతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరాలేని చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో ఈ ఆందోళన మరింతగాపెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారంనాటికి మొత్తం 64.50కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.33 లక్షలమందిచనిపోయారు. మరో 36,280 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.58 లక్షలమందిచనిపోయారు. మరో 7612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌ముప్పుతోనే సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.89 కోట్లకుపైగా కరోనాకేసులురాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8068 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.01 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 19.82కోట్లమందికిపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 14.96లక్షలమందిచనిపోయారు. మరో 0477 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,146 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీస్తున్న కేంద్రం

## ఇడి, ఐటి సోదాలు కేంద్రం దిగజారుడు విధానాలు

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**రాజపేట, నవంబర్ 25 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీస్తూ, అభివృద్ధి విచ్ఛినకరం చేస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ముందుగానే గమనించి అప్రమత్తమైన ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల తెలంగాణాలో బిజెపి నాటకాలు, కుట్రలు, కుతంత్రాలు సాగడం లేదని, కెసిఆర్ ను ఒక వైపే చూశారని రెండో వైపు చూడాలనుకుంటే మాడిపోతారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి - బువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మావోయిస్టులకు ఒక సిద్ధాంతం ఉంటుందని, చెడుపై పోరాటం చేస్తారని, టెర్రరిస్టులు దేశాన్ని విచ్ఛినం చేసేందుకు మతాన్ని రెచ్చగొడుతూ ఉంటారని కానీ బిజెపి మాత్రం అధికార దాహంతో దేశంలో శాంతి నెలకొనకుండా మతాలను టార్గెట్ చేస్తారని అన్నారు. గతంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ఎల్. కె. అద్వానీ, వాజ్ పెయ్ లపై కొంత గౌరవం ఉండేదని, కానీ ప్రస్తుత బిజెపి మోడీ ప్రభుత్వంతో బిజెపి అంటేనే అసహ్యం ఏర్పడిందని, దేశంలోనే కాక ప్రపంచంలోని ఇతర దేశాల వారు కూడా మోడీ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూలదొల్చి అక్రమ మార్గంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మరో మూడు రాష్ట్రాలు ఢిల్లీ ,వెస్ట్ బెంగాల్, పంజాబ్ లలో కూడా ప్రభుత్వాలనుకూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కుతంత్రాలు పన్నారని తెలిపారు. మొదటగా ఆర్ఎస్ఎస్ వారు రంగప్రవేశం చేసి దేశభక్తి పేరుతో, దుర్గామాత ఊరేగింపులతో ఇతర పూజల పేరుతో ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తారని అందుకోసం గ్రామాలలో ఆర్ఎస్ఎస్ కమిటీలను కూడా వేస్తారని తర్వాత బిజెపిని రంగ ప్రవేశం చేపిస్తారని గొంగిడి సునీత విమర్శించారు .ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఎంపీగా ఉంటూ మతం పేరుతో చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలతో తెలంగాణ రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం హిందూ, ముస్లింల మధ్య అనవసరంగా గొడవలు అయ్యే ప్రమాదం ఉన్నాయని వివరించారు. ఇదే తరహాలో ఎమ్మెల్యే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్త పై వ్యాఖ్యలు చేసి జైలు పాలయ్యారని ఆమె గుర్తు చేశారు.

బిజెపిలో చేర్చుకునేందుకు బెదిరింపులు, బ్లాక్మెయిల్, బుజ్జగింపులు, తప్పుడు ప్రచారాలు అవసరమైతే ఈ.డి,ఐ.టి సోదాలు ఇలా దిగజారుడు విధానాలను బిజెపి నాయకులు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే తరహాలో మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ దాడులు చేయిస్తున్నారని ఏం చేసినా టిఆర్ఎస్ నాయకులు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కు ఉందని, టిఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారి బిజెపి చేస్తున్న ప్రజాస్వామ్య విధానాలను ఎండగడుతూ, దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అప్పుల ఊబిలో నుండి విముక్తి చేసేందుకు కేసిఆర్ నడుం బిగించారని అందరూ ఆయన వెంట ఉండి దేశాన్ని బిజెపి నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 106 స్థానాల్లో డిపాజిట్ గల్లంతైన విషయాన్ని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. వేలకోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పగించి మునుగోడులో అనవసరంగా ఉప ఎన్నికలు తెచ్చిన అపకీర్తి బిజెపి మూట కట్టుకుందని, ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని మరోసారి నిరూపితమైందని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చెప్పారు. టిఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని బిజెపి నాయకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, చాకలి ఐలమ్మ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేశ, టౌన్ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల శాఖ అధ్యక్షులు నాగేర్తి రాజిరెడ్డి, బిల్ల శ్రీనివాసులు ,మోత్కుపల్లి ప్రవీణ్, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం ,చంద్రయ్య, గొల్లపల్లి సాయి, ఎర్ర గోకుల రాజు, పంబ కర్ణాకర్, ఎడ్ల నరేష్ రెడ్డి ,కిషన్, బూర్గ భాగ్యమ్మ, రావతదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి

**తాడేపల్లిగూడెం,నవంబర్25,ప్రభాతవార్త:** ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక 33వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేకూరే విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విధానాన్ని రూపొందించిందన్నారు. ఆర్బికె ల ద్వారానే ధాన్యం కొనుగోళ్లు చేపట్టిందన్నారు. కొనుగోళ్లు మొదలైన ఒకట్రెండు రోజులు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఆ తర్వాత సాఫీగా సాగుతోందన్నారు. దీనిని పట్టుకుని ప్రతిపక్ష తెలుగుదేశం అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసా కేంద్రంలోనే ధాన్యం తేమ శాతాన్ని చూసి నిర్ధారించి మిల్లులకు పంపించడం జరుగుతోందన్నారు. దళారులు, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టి, విజయవంతంగా నిర్వహిస్తోందని మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు కూడా సకాలంలో అందుతున్నాయని ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. స్థానిక విమానాశ్రయ భూముల్లో ఇళ్లు తొలగిస్తామని ఆనాడు దుష్ప్రచారం చేసిన తెలుగుదేశం నాయకులు నేడు ఈ ప్రాంతంలో వారు కట్టిన అపార్ట్‌మెంట్లు అమ్ముడు కాకపోవడంతో ఈ ప్రాంతంలో ఇళ్లన్నీ తొలగించి, వంద అడుగులు రోడ్డు వేయాలని తెలుగుదేశం నాయకులు స్వార్థంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ స్వార్థంతోనే తెలుగుదేశానికి పుట్టగతులు లేకుండా పోయిందన్నారు. పచ్చ మీడియా ద్వారా బురద జల్లే కార్యక్రమం చేస్తోందని, అది తిరిగి వారికే తగులుతుందన్నారు. ముఖ్యమంత్రి జగనోమ్హన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలను ఎంతో సమర్ధవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లవుతోందని, ఇపుడు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా తెలుసుకుంటూ ఇంకా ఏమైనా లోపాలుంటే సరి చేస్తున్నామన్నారు. గతంలో ఐదేళ్లు పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వంలో ఏనాడైనా ఇంటింటికీ తిరిగారా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల ద్వారా దోచుకున్నారని ఆరోపించారు.

ఆనాడు రాజశేఖర్ రెడ్డి పెట్టిన పథకాలు, నేడు జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలు మాత్రమే అమలవుతున్నాయని, చంద్రబాబు పథకం ఒక్కటి కూడా లేదన్నారు. పరిపాలనలో చిత్తశుద్ధి లేకపోతే, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేకపోతే చంద్రబాబు పరిపాలన లాగే ఉంటుందన్నారు. ప్రతీ రోజు ప్రజలకు ఇంకేం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషన్ బాలస్వామి, వైకాపా నాయకులు, వార్డు ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ తీరానికి మహర్దశ

## - రూ.90కోట్ల నిధులతో యాంకరేజి పోర్టు అభివృద్ధి



### - వివిధ అభివృద్ధి పనులకు మంత్రి అమరనాథ్ శంకుస్థాపన

### - హాజరైన మంత్రులు వేణు, దాడిశెట్టి రాజా

**కాకినాడ, నవంబర్ 25, ప్రభాతవార్త బ్యూరో:** యాంకరేజ్ పోర్టు ద్వారా కాకినాడ సముద్ర తీరంకు మహర్దశ రానుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, హాండ్ లూమ్స్, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. శుక్రవారం కాకినాడ యాంకరేజి పోర్టులో రూ.90 కోట్ల నిధులతో అభివృద్ధికి చేపట్టిన వివిధ పనులకు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, హాండ్ లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి అమరనాథ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 30వేల మంది కార్మికులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి కల్పిస్తున్న కాకినాడ యాంకరేజి పోర్టు ఆధునీకరణ పనులకు మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టిన రోజే తొలి సంతకం చేసే అదృష్టం తనకు లభించిందని, ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశం తనకు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాకినాడలో తొలిసారిగా 8వేల టన్నుల సామర్థ్యంతో బ్రోత్రా షిప్పింగ్, సాన మెరైన్ సంస్థల ద్వారా నిర్మించిన షిప్పును మంత్రి అమరనాథ్ ప్రారంభించారు. కాకినాడలో నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి ఈ షిప్ నాంది పలకనుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినామాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ కాకినాడ యాంకరేజి పోర్టు అభివృద్ధితో పోర్టుపై ఆధారపడిన 30వేల కార్మికుల జీవితాలలో సీఎం జగన్ నిండు భరోసా నింపారన్నారు. పేదరికంపై పోరాటానికి పేదలకు నవరత్నాలను ఆయుధంగా ఇచ్చి, కష్టంలో ఉన్న ద్రౌపతిని ఆదుకున్న శ్రీకృష్ణ పరమాత్మునిలా సీఎం జగన్ పేదలను ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలోనూ, జిడిపి వృద్ధిలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో పయనిస్తోందని, ఓర్వలేని ప్రతిపక్ష నేతలు, పక్షపాత మీడియా విష ప్రచారానికి పాల్పడుతున్నాయన్నారు.

కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ జిల్లాలో పోర్టులు అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పెరుగుతున్న పారిశ్రామిక విస్తరణ అవసరాల దృష్ట్యా విమానాశ్రయాన్ని కూడా మంజూరు చెయ్యాలని మంత్రి అమరనాథ్‌ను కోరారు. ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కె.వెంకటరెడ్డి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మాట్లాడుతూ దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కాకినాడ యాంకరేజి పోర్టు పూర్వ వైభవాన్ని అందుకోనున్నందున ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎపి మారిటైం బోర్డు డిప్యూటీ సీఈఓ బిఎం రవీంద్రరెడ్డి, స్వాగతం పలుకగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పోర్టు ఆఫీసర్ కెప్టెన్ కె.శ్రీధర్మశాస్త్ర, మెరైన్ ఎస్ఈ జివి రాఘవరావు, కాకినాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వారణాసి రాఘువులు, కార్మిక సంఘాల నేతలు ఎ.సత్తిబాబు, పి.నూకరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అనిల్ ఇంటి ముందు బిజెవైఎం నేతల ధర్నా

## అయ్యప్పమాల ధరించి ముస్లిం టోపి ఎలా పెట్టుకుంటారు?

## ఎమ్మెల్యే అనుచరులు రాళ్లదాడి

**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జలవనరుల శాఖా మాజీమంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్ పవిత్రమైన అయ్యప్ప మాల ధరించి, ముస్లిం టోపిని పెట్టుకోవడం హిందువులను కించపరచడమేనని, హిందు సమాజానికి, అయ్యప్ప భక్తులకు అనిల్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌సింగ్ డిమాండ్ చేశాడు. ఎమ్మెల్యే అనిల్ అయ్యప్ప మాల ధరించి ముస్లింలు నిర్వహించిన ఒ కార్యక్రమంలో పాల్గొని వారితోపాటు టోపిని ధరించాడని శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలో ఇస్కాన్ సిటీలో ఉన్న అనిల్‌కుమార్ ఇంటి గేటు వద్ద బిజెవైఎం నాయకులు ధర్నా నిర్వహించారు. అనిల్ తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఫ్లెక్ కార్డులను పట్టుకుని, నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వెంటనే ఆందోళనను విరమించాలని తెలుపుతున్న తరుణంలో ఎమ్మెల్యే అనుచరులు బిజెవైఎం నాయకులపై రాళ్ళు దాడి చేశారు. పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా బిజెవైఎం నేతలు పోలీసులు ధౌర్జన్యం నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ అనిల్ కుమార్ ఇంటి ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం చూస్తుంటే వారు వైసీపీ కార్యకర్తలా అనే అనుమానం వస్తోందన్నారు. పోలీసులు పూర్తిగా వారి విధులను విస్మరించి కార్యకర్తల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. క్షమాపణలు చెప్పాలని తాము నిరసన తెలుపుతుంటే ఎమ్మెల్యే అనుచరులు మమ్మల్ని బూతులు తిడుతూ, రాళ్ళతో కొడుతుంటే పోలీసులు వారిని అడ్డుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో దాడి చేసినా వారిని వదిలేసి తమపై కేసు నమోదు చేయడం వైసీపీ నాయకులకు పోలీసులు తొత్తులుగా మారిపోయారని అర్థం చేసుకోవచ్చన్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసి నాలుగోవ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డిలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం పోలీసులు బీజేవైఎం నాయ కుల వద్ద సంతకాలు తీసుకుని విడిపెట్టారు. ఈ ధర్నాలో బిజేవైఎం నాయకులు నవనీత్‌రెడ్డి, సుమన్‌ప్రజాపతి, కృష్ణతేజ, శ్రీనివాసులు, అశోక్ నాయుడు బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బిజెవైఎం నేతలు



# తిరుమల ఆలయంలో డిసెంబర్ 16నుంచి తిరుప్పావై ప్రవచనాలు

## సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి డిసెంబర్ 16వతేదీ నుంచి జనవరి 15వరకు తిరుప్పావైప్రవచనాలు పఠిస్తారు. ఆనెలరోజులు ఏకంగా తెల్లవారుజామున తిరుమల ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన రోజుల్లో ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవిజయుల అనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. ఆ తరువాత ఆనందనిలయంలో ద్వారాలు తెరచి లోపలకు ప్రవేశిస్తారు. భగవంతుని ధ్యానించి నవనీతము నివేదిస్తారు. ధనుర్మాసంలో స్వామిరికి ఎంతో ప్రీతిపాత్రమైన బెల్లం దోసెలను నివేదిస్తారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలు తుప్పుపట్టిపోతున్న దృశ్యం

# శివయ్యా.. తుప్పు పట్టిన వాహనాలకు మోక్షం ఎప్పుడయ్యా?

**తొట్టంబేడు, నవంబర్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమరవాణాకు సంబందించి ఆశాఖ పట్టుకున్న వాహనాలు ఏడేళ్ళుగా అటవీశాఖ కార్యాలయంలో తప్పుపడుతున్నాయి. గతంలో పరిపాలించిన తెలుగుదేశంనాయకులు కొన్ని వాహనాలను ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించడానికి వీలుగా నిర్ణయాలుతీసుకున్నారు. కండిషన్‌లో ఉన్న వాహనాలను శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, వ్యవసాయమార్కెట్‌కమిటీ, తొట్టంబేడు తహశీల్దార్, మండలపరిషత్ కార్యాలయం, రెవెన్యూ అధికారులు ఉపయోగించేందుకు వీలుకల్పించడమే కాకుండా ఆయా కమిటీల ఛైర్మన్‌లకు కూడా వాహనాలను అందించారు. అయితే పదుల సంఖ్యలో వాహనాలు ఇంకా అటవీశాఖ ఆవరణలో శిధిలావస్థకు చేరుకోవడమేకాకుండా తుప్పుపట్టాయి. మరి వీటికి మోక్షం ఎప్పుడు? ముక్కంటీశా..అని వేడుకుంటున్నాయి. శ్రీకాళహస్తి అటవీశాఖ పరిధిలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కెవిబిపురం మండలాలు వస్తాయి. పలు ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమరవాణా చేస్తున్నట్లు సమాచారం అందింతే వాహనాలను అటవీశాఖాధికారులు ప్రాణాలకు తెగించి అందులో తరలిస్తున్న ఎర్రచందనం దుంగలతో పాటు వాహనాలను సీజ్‌చేయడం జరుగుతోంది. వీటన్నింటిని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలోనే ఉంచడంతో పాములు బెడద ఎక్కువగా ఉంది. వాహనాలు తుప్పు పట్టిపోతున్నా వేలం వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు. ఇక వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి వేలం వేయడంలో ఓతొమ్మిది వాహనాలు మాత్రం అక్కడి నుంచి కదిలాయి. స్మగ్లర్లు తరలిస్తున్న వాహనాను సీజ్‌చేయడం, నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరుగుతోంది. అయితే సీజ్ చేసిన వాహనాలను వేలం వేయాలంటే సుమారు 2 నుంచి మూడు సంవత్సరాలు వరకు సమయం పడుతోంది. అంతవరకు సీజ్ చేసిన వాహనాలు తుప్పుపట్టిపోతున్నాయి. అయితే గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అటవీశాఖ కార్యాలయాన్ని ఎంపిడిఓ కార్యాలయ పరిధిలో నుంచి ఖాళీ చేయాలని తీర్మానం చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలుతీసుకోలేదు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోపాముడబెడద ఎక్కువగా ఉంది. కార్యాలయ ఆవరణలో ఓలారీ తప్పు పట్టిపోయింది. ఇందుకు సంబందించి కేసు కూడా కోర్టులో నడుస్తున్నట్లు సమాచారం. ఇక స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను కూడా అటవీశాఖ కార్యాలయంలోనే ఉంచాల్సివస్తోంది. ఇకనైనా అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలు ప్రభుత్వం వేలంవేసే దిశగా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థులకు అకడమిక్ స్టార్ ఆల్ రౌండర్ పతకాలు

## తరగతుల వారీగా మెడల్స్‌ఇవ్వనున్న ఎస్సీ గురుకులాలు

### విద్యార్థుల్లో పోటీతత్వం అలవడడానికి

### జనవరి నుంచి కొత్త పథకం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, నవంబర్25, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల్లో చదువుల్లోనూ, క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు తరగతుల వారీగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు ఇచ్చే ప్రోత్సాహక విధానాన్ని అమలు చేయనున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో రాబోయే జనవరి మాసం నుంచి ఈ పతకాలను విద్యార్థులకు అందించాలని నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విద్యార్థుల ప్రతిభాపాటవాలను మరింతగా మెరుగులు దిద్దడానికి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి మెడల్స్ పథకాన్ని తీసుకువస్తున్నామని నాగార్జున శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులలో 5 నుంచి 8వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు వారు సాధారణ పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారంగానూ, 9 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు వారు వారాంతపు పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారంగానూ ఈ పతకాలను అందిస్తారని చెప్పారు. విద్యా విభాగంలో మూడు, క్రీడలు ఇతర విభాగాల్లో మూడు చొప్పున ప్రతి తరగతికి రెండు స్వర్ణ పతకాలు, రెండు రజక పతకాలు, రెండు కాంస్య పతకాలు చొప్పున మొత్తం 6 పతకాలను విద్యార్థులకు వారి క్లాస్ టీచర్ల ద్వారా అందిస్తామని చెప్పారు. అకడమిక్స్‌లో గోల్డ్ స్టార్, సిల్వర్ స్టార్, బ్రాంజ్ స్టార్ పతకాలను ఇవ్వడం జరుగుతుందని చదువుల్లో మార్కులు కాకుండా క్రీడలతో పాటు ఇతర అంశాల్లో అధిక మార్కులు సాధించిన వారికి ఆల్ రౌండర్ పతకాలను ఇస్తారన్నారు. ఈ పతకాలను సాధించిన విద్యార్థులు వాటిని స్కూలు పని చేస్తున్న సమయంలో తమ యూనిఫాంలకు దరించి ఉంటారని.. దీంతో తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలు గురుకులంలో ఏ స్థాయిలో ఉన్నారనే విషయం అర్థమవుతందన్నారు. ప్రతి గురుకులానికి 48 అకడమిక్, మరో 48 ఆల్ రౌండర్ పతకాలను అందిస్తామని చెప్పారు. రోలింగ్ విధానంలో ఇచ్చే ఈ పతకాలను ఏ వారానికి ఆ వారం ఎక్కువ మార్కులు సాధించిన వారికి బదిలీ చేయడం జరుగుతుందన్నారు. మొదట పతకాలు సాధించిన విద్యార్థులు ఆ తర్వాత తమ కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. దీంతో పతకాలను తమ వద్దే ఉంచుకోవాలన్న నేపథ్యంలో పోటీతత్వ పెరుగుతుందన్నారు. 2023 జనవరి 3వ తేదీ నుంచి అన్ని గురుకులాల్లో ఈ పతకాలను విద్యార్థులకు ఇవ్వడం ప్రారంభిస్తామని నాగార్జున తెలిపారు.

## రఘువీరారెడ్డిని కలిసిన నూతన ఎపిసిసి అధ్యక్షుడు



రఘువీరారెడ్డితో ఆప్యాంగా ఆలింగనం చేసుకుంటున్న గిడుగురుద్రరాజు

అనంతపునరం, నవంబర్ 25 ప్రభాతవార్తబ్యూరో నూతనంగా ఎన్నికైన ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డా.నీలకంఠాపురం రఘువీరారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రగువీరారెడ్డికి శాలువాతో సత్కరించి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.

# తాళ్లపాక ప్రభుత్వ భూముల కుంభకోణంలో సబ్‌రిజిస్ట్రార్‌లపై క్రిమినల్ కేసులు

### అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఉత్తర్వులు

### ఇప్పటికే విఆర్‌ఒపై, మరో ముగ్గురిపై క్రిమినల్ కేసులు

**రాజంపేట అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా తాళ్లపాక రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్లాట్లుగా మార్చి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన భూకుంభకోణం వ్యవహారంలో ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ గిరీషా ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట పోలీసు సబ్‌డివిజన్‌లోని మన్నూరు పోలీసులకు ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లపై రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే 'వార్త' ప్రధాన సంచికలో రూ.6 కోట్ల విలువైన సర్కారి భూములు స్వాహా, రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్' శీర్షికన వార్త ప్రచురించడం జరిగింది. ఈ వార్త కథనంపై కలెక్టర్ గిరీషా విచారణకు ఆదేశించారు. వార్త కూడ ఈ ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌పై పరిశోధనాత్మక కథనాలను ప్రచురించడం జరిగింది. రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ ఆనందరెడ్డి అప్పట్లో తాళ్లపాక గ్రామ పొలంలోని సర్వేనంబరు 1076లో ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ (డాక్యుమెంట్ నంబరు 4225/2020) చేశారు. రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్‌కు రాజంపేటలో అప్పుడు పనిచేసిన సబ్‌రిజిస్ట్రార్ అజీజ్ ఆమోదించారు. రేణిగుంటలో జరిగిన రిజిస్ట్రేషన్ ఆధారంగా అక్రమార్కులు రాజంపేటలో మరో 24 డాక్యుమెంట్‌లతో 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని అమ్ముకొన్నారు. దీంతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొన్న షేక్ మహబూబ్‌బాషా, షేక్ మౌలానా, షేక్ మస్తాన్ అనే ముగ్గురు వ్యక్తులపై మన్నూరు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌కు పీరయ్య అనే విఆర్‌ఒ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. విఆర్‌ఒ జారీ చేసిన సర్టిఫికెట్ ఆధారంగానే రిజిస్ట్రేషన్ జరిగింది. దీంతో విఆర్‌ఒను జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. ఇటీవలే ముందస్తు బెయిల్‌పై విఆర్‌ఒ విడుదల అయ్యారు. అంతేగాకుండా కలెక్టర్ ఆదేశాలతో అక్టోబరు 28న అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశారు. ఈనేపథ్యంలో ఈనెల 23న జిల్లా కలెక్టర్ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో కనీస నిబంధనలు పాటించకుండా రెవెన్యూ రికార్డులను పరిగణలోకి తీసుకోకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేశారో అన్న వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య కలెక్టర్‌కు నివేదిక పంపారు. అలాగే రాజంపేట ఆర్‌డిఒ కూడ కోదండరామిరెడ్డి కూడ కలెక్టర్‌కు ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో కలెక్టర్‌కు నివేదిక పంపారు. వీటన్నింటి ఆధారంగా ఈనెల 23న జిల్లా కలెక్టర్ ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట తహశిల్దారు ఎం.వి సుబ్రమణ్యంరెడ్డి మన్నూరు పోలీసులకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లపై ఫిర్యాదు చేశారు. కాగా ఈ అక్రమ వ్యవహారంపై విఆర్‌ఒ, మరో ముగ్గురు నిందితులపై ఐపిసి 427, 447, 468, ఆర్/డబ్ల్యు 34 సెక్షన్ల కింద చీటింగ్, నాన్‌బెయిలబుల్ కేసులను నమోదు చేసి ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా కలెక్టర్ ఆదేశాల మేరకు మన్నూరు పోలీసులు ఇదే సెక్షన్ల కింద ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లపై కేసులను నమోదు చేస్తారా? లేక ఇతర సెక్షన్ల కేసులు నమోదు చేస్తారు.

## పేదల ఇళ్ల పథకానికి ఈ యేడాది రూ.5655 కోట్లు ఖర్చు

### యజ్ఞంలా కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణం

### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** రాష్ట్రంలో ఇళ్లులేని లక్షలాది మంది నిరుపేదలకు గృహ యోగం కల్పించాలనే గొప్ప సంకల్పంతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు-పేదలందరికీ అమలు చేస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5655/- కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. నిర్దేశించుకున్న సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తికావాలని నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంపై నిర్వహించిన సమీక్షలో సీఎం జగన్ అధికారులను ఆదేశించారని అన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయని, అతివేగం, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని విజయసాయిరెడ్డి తెలిపారు. గత ఏడాది దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 53615 మంది మృత్యువాత పడ్డారని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడిన వారిలో 34.5శాతం మంది జాతీయ రహదారుల్లో జరిగిన ప్రమాదాల్లో చనిపోయిన వారేనని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వేగాన్ని నియంత్రిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు.

## గ్రామ,వార్డు సచివాలయాల సర్వే ఉద్యోగులు గ్రేడ్-3ను గ్రేడ్-2కి మార్చేందుకు సిఎం జగన్ అంగీకారం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాల్లో పనిచేసే సర్వే ఉద్యోగులు గ్రేడ్-3ను.గ్రేడ్-2కి మార్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంగీకరించినట్లు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంట్రామిరెడ్డి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 11వేల మంది గ్రేడ్-3 సర్వేయర్లను గ్రేడ్-2లోకి మార్చాలన్న తమ విన్నపానికి సీఎం జగన్ ఆ మేరకు సానుకూలరీతిలో స్పందించినట్లు తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌ను వెంకట్రామిరెడ్డి సర్వే శాఖ అధికారులు కలిసారు.అనంతరం వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ బకాయిలు జనవరిలో ఇచ్చేందుకు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందిని బదిలకు అనుమతించాల సీఎం జగన్‌ను మరోసారి కోరినట్లు వెంట్రామిరెడ్డి తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులను సెప్టెంబర్‌లోనే బదిలీలు చేస్తామని గతంలో హామీ ఇచ్చినట్లు సీఎం జగన్‌కు గుర్తు చేసామన్నారు.

గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగడం వల్ల గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది బదిలీలు ఆగాయన్నారు. ఏప్రిల్‌లో బదిలీలు చేస్తామని సీఎం జగన్‌కు తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

గ్రేడ్-3 సర్వేయర్లను గ్రేడ్-2 సర్వేయర్లుగా మార్చేందుకు సీఎం జగన్ అంగీకరించడం పట్ల సర్వే డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేసారు.

## డిసెంబర్ 1 నుంచి పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్షలు

### నేటి నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నిర్వహిం చనున్న ఎంట్రన్స్ పరీక్షలను డిసెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించనున్నారు. పీహెచ్‌డీ ఎంట్రన్స్ టెస్ట్స్- 2022కి సంబంధించిన వివరాలను యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ప్రకటించారు. పీహెచ్‌డీ ఎంట్రన్స్ పరీక్షలను డిసెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రతి రోజూ 3 సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. మొత్తం 47 సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ అడ్మిషన్లు తీసుకోను న్నారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం 9776 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వారి హాల్ టికెట్లను నేటి(శనివారం) నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒక రోజు ముందుగానే చూసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో గంటన్నర ముందుగానే హాజరు కావాలని సూచించారు. రోజు పరీక్షను మూడు సెషన్‌లలో నిర్వహిస్తున్నందున మొదటి సెషన్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్‌ను మధ్యాహ్నాం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు మూడో సెషన్‌ను సాయంత్రం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. కామర్స్‌కు (841), కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌కి(771), ఇంగ్లీష్‌కి(723) అత్యధిక మంది దరఖాస్తు చేసుకున్నారు.

## పిల్లల దత్తతపై త్వరలో హెల్ప్‌లైన్

### మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** పిల్లల దత్తత విషయమై త్వరలోనే ఒక ప్రత్యేకమైన హెల్ప్ లైన్‌ను ప్రారంభించబోతున్నట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య వెల్లడించారు. అంతర్జాతీయంగా దత్తతపై అవగాహన మాసం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రంలో మాట్లాడుతూ తెలంగాణలో చట్టబద్ధ దత్తతకు ప్రోత్సాహం కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దత్తత ప్రక్రియను స్వచ్ఛంధ సంస్థల సహకారంతో త్వరితగతిన చేస్తున్నామన్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే తల్లిదండ్రులకు సమాచారం నిమిత్తం ఈ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇద్దరు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల బాగోగులు చూసుకోవడం మంచి పరిణామమని, అంతేకాకుండా సమాజంలో అదరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని ప్రశంసించారు. ఈ సదర్భంగా ఆడ పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రులను కమిషనర్ అభినందించారు. దీన్ని పురస్కరించుకుని చట్టబద్ద దత్తతపై అవగాహన కల్పించే పోస్టర్‌ను కమిషనర్ దివ్య ఆవిష్కరించారు.

## వేతనాలు, అనుబంధ వేతనాలు విడుదల చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఎయిడెడ్ ఉపాధ్యాయుల అక్టోబర్ నెల వేతనాలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సప్లిమెంటరీ (అనుబంధ) వేతనాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా వేతనాలు నెల మొదటి తేదిన ఇవ్వటం లేదన్నారు. సప్లిమెంటరీ బిల్లులు, సెలవు వేతనాలు, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పీఆర్‌సీ, డీఏ బకాయిలు, విశ్రాంత ఉపాధ్యా యుల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర బిల్లులు ట్రెజరీల్లో ఆమోదం పొంది నెలలు గడుస్తున్నా నిధులు విడుదల కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. లోగగ అనేక సందర్భాల్లో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కలిసి ప్రాతినిధ్యాలు చేసినప్పుడు పాక్షికంగా కొన్ని బిల్లులు క్లియర్ అవుతున్నాయని.. ఇంకా అనేక బిల్లులు పెండింగ్‌లోనే ఉంటున్నాయని తెలిపారు. అవసరాలకు డబ్బు సర్దుబాటు కాకపోవడంతో పలువురు ఉపాధ్యా యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేయాలని, బకాయిలు చెల్లింపునకు నిర్దిష్ట గడువు విధించి టోకెన్ నంబర్ల ప్రకారం నిధులు విడుదల చేయాలని చావ రవి, జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ మానస పుత్రిక ఎస్ఆర్‌డిపి



మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులతో కలిసి ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

- కేంద్రం సహకరించకపోయినా మెట్రో రెండోదశ చేపడతాం: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 25, ప్రభాతవార్త:** స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎస్ఆర్‌డిపి) ముఖ్యమంత్రి కెసిఆర్ మానస పుత్రిక అని, హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా ఎదుగుతున్న క్రమంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు, వసతులు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో 2014లోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎస్ఆర్‌డిపిని రూపొందిం చారని ఐటి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి కె.టి.రామారావు తెలిపారు. ఎస్ఆర్‌డిపి ద్వారా 8వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని, మరో రూ. 3,500 కోట్లతో ఎస్ఆర్‌డిపి రెండో దశను త్వరలోనే ప్రారంభించి నగరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. రూ. 466కోట్ల వ్యయంతో గచ్చిబౌలి ఔటర్ రింగురోడ్డు ముఖద్వారం నుంచి శిల్పా లేఅవుట్ వరకు 2.81 కిలోమీటర్ల పొడవుతో చేపట్టిన నాలుగులైన్ల బైడైరెక్షనల్ ఫ్లైఓవర్‌ను శుక్రవారం మంత్రి కెటిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎస్ఆర్‌డిపి కింద మొత్తం 48 కార్యక్రమాలను చేపట్టామని, 6 యేళ్లలో 33 పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. దేశ, విదేశాల నుంచి నగరానికి వచ్చిన ప్రతి ఒక్కరు హైదరాబాద్‌లో ఉన్న మౌలిక వసతులు దేశంలో మరే నగరంలో లేవని చెప్పడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ, జాతీయ సంస్థలు, ప్రముఖులు చెప్తున్నారన్నారు. పరిశ్రమలు, ఐటి రంగం గణనీయంగా పెరుగు తుండడంతో ప్రతి సంవత్సరం లక్షల మంది నగరానికి వచ్చి స్థిరపడు తుండడంతో పశ్చిమ హైదరాబాద్‌తోపాటు నగరం నలువైపులా విస్తరిస్తుందని, ఒఆర్ఆర్‌లో లోపలి భాగం మొత్తం జీహెచ్ఎంసిలో కలిసిపోయిన విధంగా విస్తరిస్తుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు పూర్తి మౌలికవసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఎస్ఆర్‌డిపిలో భాగంగా ఇప్పటివరకు రూ.. 8వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతోపాటు సిఆర్ఎంపి కార్యక్రమం ద్వారా నగరంలో 710 కిలోమీటర్ల ప్రధాన రహదారులను అభివృద్ధి చేశామని, ప్రధాన రహదారుల మీద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు లింకురోడ్లను ఏర్పాటు చేశామన్నారు.

హైదరాబాద్ నగర రేపటి అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మకంగా పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంఎంటిఎస్ విస్తరణ కోసం గురువారం రూ. 200కోట్ల నిధులను విడుదల చేస్తూ ఆదేశాలు జారీచేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెట్రో రెండోదశ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని, ఇందుకోసం కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకరించినా, సహకరించకపోయినా మెట్రో రెండో దశను 63 కిలోమీటర్లు చేపట్టి విజయ వంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. కోవిడ్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కొంతమేర నష్టం జరగడం, కేంద్ర ప్రభుత్వ సహాయ నిరాకరణ కారణంగా ఏర్పడిన ఇబ్బందులతో గతంలో అనుకున్న విధంగా మెట్రో విస్తరణ చేపట్టలేకపోయామని, త్వరలోనే మెట్రో రెండో దశను చేపడుతామని అన్నారు. 2.81 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన శిల్పాలేఅవుట్ ఫ్లైఓవర్ షేక్‌పేట్ ఫ్లైఓవర్‌తో కలిసి నగరంలోనే రెండో అతిపొడవైన ఫ్లైఓవర్‌గా నిలుస్తుందన్నారు. ఈ ఫ్లైఓవర్ దిగిన వెంటనే శిల్పా లేఅవుట్ సమీపంలో మరో అండర్‌పాస్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గచ్చిబౌలి జంక్షన్‌లో పూర్తిస్థాయిలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు కొండాపూర్ వైపువెళ్లే థర్డ్ లెవెల్ ఫ్లైఓవర్‌ను సైతం త్వరితగతిన పూర్తిచేసి మరో 10 నెలల్లో అందుబాబులోకి తీసుకువస్తామని తెలిపారు. మరో నెల రోజుల్లో కొత్తగూడ ఫ్లైఓవర్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని, గోపన్‌పల్లి ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యుడు రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, సురభి వాణీదేవి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు వి.గంగాధర్‌రెడ్డి, హమీద్‌పటేల్, జగదీశ్వర్‌గౌడ్, పూజితా జగదీశ్వర్‌గౌడ్, మంజుల రఘునాథ్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, టిశాట్స్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, గజ్జల నాగేష్, చీఫ్ ఇంజినీర్ దేవానంద్, జోనల్ కమీషనర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిటీ పోలీసుల ఆరోగ్యం కోసం 'ఫిట్‌కాప్' ఆవిష్కరణ



సిటీ పోలీసుల ఆరోగ్యం కోసం కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఫిట్‌కాప్ యాప్ ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్ సతీమణి లలిత ఆనంద్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసుల ఆరోగ్యం కోసం కొత్తగా ఫిట్‌కాప్ యాప్ అందు బాటులోకి వచ్చింది. సిటీ పోలీసు విభాగం రూపొందించిన ఈ యాప్‌ను బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారంనాడు సిటీ కొత్వాల్ ఆనంద్ సతీమణి లలిత ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ నిత్యం విధుల్లో వుండే పోలీసులు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మదుమేహం సహా పలు దీర్ఘకాలిక వ్యా ధుల విషయంలో పోలీసులు మరింత జాగ్రత్తగా వుండాలని ఆమె సూచించారు. ఈ క్రమంలోనే గత మార్చి నెలలో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ అనే సంస్థతో సిటీ పో లీసు విభాగం ఒప్పందం కుదుర్చుకుందని, ఈ సంస్థ పరిధిలో పెద్దసంఖ్యలో స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో వుంటారని ఆమె తెలిపారు. పోలీసులంతా ఈ యాప్‌ను వాడుకోవాలని ఆమె సూచించారు. కొత్వాల్‌ఆనంద్ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యం విషయంలో ఎంతమాత్రం నిర్లక్ష్యం వహించరాదని కోరారు. విధి నిర్వహణలో ఎంత బిజీగా వున్నా ఆరోగ్యం విషయంలో అంతే జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. ఇందుకోసం ఇప్పటికే వున్న పలు విభాగాలకు తోడుగా కొత్తగా ఫిట్‌కాప్ యాప్ అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రంసింగ్ మాన్, క్రైం, అండ్ సిట్ విభాగం అదనపు కొత్వాల్ ఏ.ఆర్ శ్రీనివాస్, ఎస్‌బి జాయింట్ సిపి విశ్వప్రసాద్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి రమేష్, సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ నేతృత్వంలో ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యత

- పౌర సంబంధాల శాఖ

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను పౌర సంబంధాల శాఖ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి ద్వారా వీరి జీవితాల్లో మార్పులు తేవాలని ఆచరణాత్మక విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం బడ్జెట్‌లో 1,724 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇతర బలహీనవర్గాలతో సమానంగా మైనార్టీల కోసం షాదీముబారక్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరికి 1,00,116 రూపాయల చొప్పున ఇప్పటి వరకూ 2,28,200 మందికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

2014 నుండి ఈ ఏడాది వరకూ 2,165 కోట్ల రూపాయలను కేటాయించడమైందని పేర్కొన్నారు. అలాగే ఈ వర్గాల వారికి ఉచిత విద్యను అందించేందుకు 204 మైనార్టీ గురుకులాలను ప్రారభించడం, జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని, తద్వారా 1,30,560 మంది విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. అంతేకాకుండా విదేశాల్లో ఉన్నత విద్య నిమిత్తం 2015 నుండి ఇంత వరకూ ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున 2,725 మందికి 436 కోట్ల రూపాయల సాయం అందిచండం జరిగిందన్నారు.

ఇందుకు బడ్జెట్‌లో 100 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. స్కాలర్‌షిప్‌లకు 40 కోట్ల రూపాయలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌క 150 కోట్ల రూపాయలు కేటాయిండచం జరిగింది.

ఇక 66 మంది ఉర్దూ ట్రాన్స్‌లేటర్లను నియమించామని, ఫకీర్ క్యూనిటీకి 110 మోపెడ్లు, రంజాన్‌కు గిఫ్ట్ ప్యాక్‌లు, ప్రతీ నెలా ఇమామ్‌లకు 10 వేలు, మౌజమ్‌లకు 5 వేలు, మక్కామసీదు రిపేర్లకు 8.48 కోట్లు, ఆడిటోరియంకు 14.65 కోట్లు, కన్వెన్షన్ సెంటర్‌కు 40 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.

## డిసెంబర్ 1 నుంచి పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్షలు

### నేటి నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నిర్వహిం చనున్న ఎంట్రన్స్ పరీక్షలను డిసెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించనున్నారు. పీహెచ్‌డీ ఎంట్రన్స్ టెస్ట్స్- 2022కి సంబంధించిన వివరాలను యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ప్రకటించారు. పీహెచ్‌డీ ఎంట్రన్స్ పరీక్షలను డిసెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రతి రోజూ 3 సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. మొత్తం 47 సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ అడ్మిషన్లు తీసుకోను న్నారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం 9776 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వారి హాల్ టికెట్లను నేటి(శనివారం) నుంచే డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒక రోజు ముందుగానే చూసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో గంటన్నర ముందుగానే హాజరు కావాలని సూచించారు. రోజు పరీక్షను మూడు సెషన్‌లలో నిర్వహిస్తున్నందున మొదటి సెషన్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్‌ను మధ్యాహ్నాం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు మూడో సెషన్‌ను సాయంత్రం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. కామర్స్‌కు (841), కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌కి(771), ఇంగ్లీష్‌కి(723) అత్యధిక మంది దరఖాస్తు చేసుకున్నారు.

## రాష్ట్రంలో తాజాకేసులు - 14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 14 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,066 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.




## 'వీరసింహారెడ్డి'..ఫస్ట్‌సింగిల్ 'జై బాలయ్య'

గాడ్ ఆఫ్ మాసెస్ 'నటసింహ' నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం వీరసింహారెడ్డిలో మునుపెన్నడూ లేని విధంగా మాస్ అవతార్‌లో బాలయ్య కన్పించనున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఈచిత్రం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది.. థియేటర్లలో అభిమానులకు గూస్బంప్స్ ని అందించేంత అన్ని ఎలిమెంట్స్ ఈసినిమాలో ఉండబోతున్నాయి.. తాజాగా మేకర్స్ ఫస్ట్‌సింగిల్ 'జై బాలయ్య'తో మ్యూజికల్ ప్రమోషన్స్ ను స్టార్ట్‌చేశారు. తమన్ మైండ్ బ్లోయింగ్ స్కోర్ పాటను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లింది. రామజోగయ్యశాస్త్రి ఈగీతాన్ని రచించారు. హీరో పాత్ర ఔన్నత్యాన్ని తెలియజేసేలా ఉంది. బాలకృష్ణ డ్యాన్స్ మూమెంట్‌స అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈపాట చాలా కాలం పాటు మ్యూజిక్ చార్టుల్లో అగ్రస్థానంలో ఉండే అవకాశం ఉందని అంటున్నారు.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాటలు అందిస్తున్నారు. ఈచిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది.. వచ్చే ఏడాది జనవరిలో సంక్రాంతికి ప్రపంచవ్యాప్తగా భారీగా విడుదల కానుంది.

## 'హంట్'కు హాలీవుడ్ యాక్షన్ టచ్



సుధీర్‌బాబు హీరోగా భవ్యక్రియేషన్స్ పతాకంపై వి.ఆనంది ప్రసాద్ నిర్మించిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహిస్తున్నారు. పోలీసు నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. ఈసినిమా షూటింగ్ పూర్తయ్యింది.. దీనికి హాలీవుడ్ సినిమా యాక్షన్ డైరెక్టర్లు పనిచేయటం విశేషం.. హంట్‌లో స్టంట్స్ చాలా కొత్తగా




చూపించనున్నారు. హాలీవుడ్ స్టాండర్డ్స్ లో ఉంటాయని యూనిట్ తెలిపింది.. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన చాలా సినిమాకు వర్క్‌చేసిన రనాడ్ పవెరో, బ్రయాన్ విజియర్ ఈచిత్రంలో స్టంట్స్ కంపోజ్ చేశారు.. మూవీలో ఇవి హైలెట్ అవుతాయని దర్శక,నిర్మాతలు తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. ఇంకా ఈచిత్రంలోశ్రీకాంత్,భరత్ పోలీసు అధికారులుగా నటిస్తున్నారు.

## 'పఠాన్' కోసం హాలీవుడ్ స్టంట్ మాస్టర్



పఠాన్ సినిమాను భారీఎత్తున నిర్మించేందుకు నిర్మాత ఆదిత్య చోప్రా, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ప్రయత్నిస్తున్నారు. షారూక్‌ఖాన్, దీపిక పదుకొనే, జాన్ అబ్రహం కాంబినేషన్‌లో రాబోతున్న ఈచిత్రాన్ని విజువల్ వండర్‌గా యాక్షన్ థ్రిల్లర్‌గా,స్పై యూనివర్స్ లో ది బెస్ట్ చిత్రంగా తెరకెక్కించాలని మేకర్స్ భావిస్తున్నారు. ఇండియన్ మూవీ లవర్స్ ను ఆశ్చర్య పరిచేలాంటి అప్‌డేట్‌ను ఇపుడు ప్రకటించారు. ఈసినిమాలో టామ్ క్రూజ్‌తో కనెక్ట్ అయ్యేలా సీన్స్ ఉంటాయట.. ఈ మేరకు దర్శకుడు సిద్ధార్థ్ మాట్లాడారు. షారూఖ్ లాంటి బిగ్గెస్ట్ సూపర్‌స్టార్‌తో ఇలాంటి ఓ విజువల్ వండర్ యాక్షన్ సీక్వెన్స్ తీస్తుంటే దానికి తగ్గ విజన్ ఉన్న టీం మనకు అవసరం అన్నారు. సరిగ్గా అలాంటి ఓ టీం మాకు దొరికిందన్నారు.. టామ్ క్రూజ్ కోసం పనిచేసిన కాసీ ఓ నీల్ మయాతో పనిచేసేందుకు సిద్ధమయ్యారన్నారు. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ కాసీ ఓన నీల్ ..ఎమ్మి అవార్డుకు కూడ నామినేట్ అయ్యారు.. జాక్ రీచర్, మిషన్ ఇంపాజిబుల్ , టాప్ గన్ మార్వెరిక్, మార్వెల్ స్టూడియో స్టీవెన్ స్పీల్‌బర్గ్ చిత్రాకలు కాసీ ఓ నీల్ పనిచేశారు. హాలీవుడ్‌లో ఆయన చేసిన యాక్షన్ సీక్వెన్సులకు ఏమాత్రం తగ్గకుండా పఠాన్ సినిమా కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 25న విడుదల కానుంది.


## తుళు భాషలో 'కాంతారా' రెడీ



ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'కాంతారా'.. తొలుత కన్నడలో రిలీజ్ అయి పెద్ద విజయం సాధించింది.. అనంతరం తెలుగుతో పాటు పలు ఇతర భాషల్లో రిలీజ్ అయి అన్నిచోట్ల పెద్ద బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీలో సప్తమిగౌడ హీరోయిన్‌గా నటించింది.. ప్రమోద్‌శెట్టి , అచ్యుత్ కుమార్, కిశోర్ కుమార్ ఇతర పాత్రల్లో కన్పించారు. కాగా శుక్రవారం నుంచి అమెజాన్ ప్రైమ్ ద్వారా ప్రేక్షకులకు అందుబాటులోకి వచ్చి మంచి వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది.. ఈచిత్రం డిసెంబర్ 2న తుళు భాషలో ఇండియాలో థియేటర్లలోకి రాబోతోంది...అలాగే ఓవర్సీస్ ఆడియెన్స్ కూడ తుళు భాషలో థియేటర్లలో చూసే అవకాశం కల్పించారు.

## 'వీరమల్లు' సంగతులు : టాలీవుడ్‌లో
# ఒక మైలురాయిగా..

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రస్తుతం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో చేస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'..భారీ పీరియాడిక్ డ్రామాగా రూపొందుతోంది.. ఈచిత్రంలో ఆయన సరసన నిధిఅగర్వాల్ నటిస్తోంది... ఈ మూవీకి కీరవాణి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రి, ఆదిత్యమీనన్ వంటి దిగ్గజ నటులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఇప్పటికే చాలా వరకు షూటింగ్ పూర్తిచేసుకున్న ఈప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించి యూనిట్ శుక్రవారం ఒక అధికారిక అప్‌డేట్ ఇచ్చింది.. చారిత్రాత్మక ప్రాముఖ్యత గల ఈసినిమాను రూపొందించటం కాలానికి పరీక్షగా నిలుస్తుందని, సూక్ష్మమైన వివరాలు, పరిశోధన, వందలాది మంది నటీనటులు, సిబ్బంది అపార కృషి అవసరమని పేర్కొంది. అక్టోబర్ చివరి వారం నుంచి తాజా




షెడ్యూ ల్ రామోజీ ఫిల్మ్‌సిటీలో వేసిన భారీసెట్‌లో శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, హీరో పవన్ కల్యాణ్‌తోపాటు 900 మంది నటీనటులు, ఇంత టీం మొత్తం ఈ షూట్‌లో పాల్గొంటున్నారని తెలిపింది. ఈచిత్రం టాలీవుడ్‌లో ఒక మైలురాయిగా నిలవటంతో పాటు రిలీజ్ అయిన తర్వాత తప్పకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకాభిమానులంతా సంబరాలు జరుపు కుంటారనే నమ్మకాన్ని యూనిట్ వ్యక్తపరిచింది.. ఎంతో కష్టపడి వెండితెర అద్భుతాన్ని సృష్టించ టానికి మేం చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నంలో ముందుకు సాగటానికి అందరి ప్రేమ, మద్దతు మాకు ఇలాగే నిరంతరం అందిస్తారని కోరుకుంటున్నామని యూనిట్ పేర్కొంది.. ఈమేరకు అధికారిక పోస్ట్‌పెట్టింది.. ప్రస్తుతం ఈ పోస్ట్ ట్రెండ్ అవుతోంది.వచ్చేఏడాది వేసవి కానుకగా మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



## బాడీ డిమాండ్ చేస్తే తినాల్సిందే !

టాలీవుడ్ స్టార్ భామ రకుల్ ప్రీత్‌సింగ్.. ఇటీవల అటాక్, రన్ వే 24, డాక్టర్ జి., కట్‌పుల్లీ, థాంక్ గాండ్ వంటి బాలీవుడ్ చిత్రాల్లో నటించి అక్కడ ప్రేక్షకులను అలరించింది.. తాజాగా కమల్ హాసన్ , శంకర్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇండియన్2లో కీలక పాత్రలో నటిస్తోంది.. ప్రస్తుతం దీనికి సంబంధించి చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉండగా, నిత్యం సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రేక్షకులు, అభిమానులతో ఈ భామ తన కెరీర్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఉంటుందనే సంగతి తెలిసిందే. శుక్రవారం తాజాగా ఓ పోస్ట్ పెట్టింది.. జిమ్ చేసి టైం ఆసన్నమైందని, అయితే ఒక్కో సమయంలో మన బాడీ బాగా ఫుడ్‌ను డిమాండ్ చేస్తుందని, అలాంటి టైంలో ఏమాత్రం సంకోచించకుండా హ్యాపీగా తినాల్సిందే అంటూ పోస పెట్టింది.. రెండు రకాల పరోటాల పిక్స్‌ను కూడ పోస్ట్ చేసింది.. కానీ నేను పరోటాను తినను అని అనుకుంటారని, కానీ అటువంటిదేమీ లేదని, చక్కగా వాటిని నేన తినేస్తాను. అంటూ పేర్కొంది. రకుల్ పోస్ట్ ఇపుడు సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది.

## 'ఘోస్ట్' కొత్త పోస్టర్ రిలీజ్



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ పాన్‌ఇంఇయా ఫిల్మ్ 'ఘోస్ట్' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ , హిందీ భాషల్లో భారీస్థాయిలో తెరకెక్కుతోంది.. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు కన్నడ బ్లాక్‌బస్టర్ బీర్బల్ చిత్ర దర్శకుడు శ్రీని దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ రాజకీయ నాయ కుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఘోస్ట్ 28 రోజులపాటు సాగిన మొదటి షెడ్యూల్ పూర్తిచేసుకుంది. ఈషెడ్యూల్‌లో రూ.6కోట్ల వ్యయంతో భారీగా వేసిన జైల్ సెట్ ఇంటీరియర్ సెట్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. మొదటి షెడ్యూల్‌కు సంబంధించిన మేకింగ్ స్టిల్స్, వీడియోను విడుదల చేశారు. డిసెంబర్ రెండో వారం నుంచి రెండో షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభంకానుంది. ఈ షెడ్యూల్ కోసం ప్రిజన్ బయటి లుక్ సెట్ భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు.. ఈసందర్భంగా శివరాజ్‌కుమార్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. గన్ తన అధికారం అన్నట్టుగా పట్టుకుని తీక్షణంగా చూస్తున్న శివన్నతో ఉన్న ఘోస్ట్ న్యూపోస్టర్ అంచనాలను పెంచేసింది. మలయాళ నటుడు జయరామ్ ఘోస్ట్‌లో కీలకపాత్రలో నటిస్తున్నారు. అర్జున్ జన్య సంగీతం అందిస్తున్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో
# 'ఉక్కు సత్యాగ్రహం'

తాను ఏ తరహా సినిమా తీసినా అందులో సామాజిక అంశాలను మిళితం చేసే సత్యారెడ్డి ఇప్పటి వరకు ప్రత్యూష, సర్థార్ చిన్నపరెడ్డి,రంగుల కళ, కుర్రాకరు, అయ్యప్పదీక్ష, గ్లామర్, సిద్ధం, ప్రశ్నిస్తా.. వంటి చిత్రాలను నిర్మించిన సంగతి తెలిసిందే..దర్శక,నిర్మాతగానే కాకుండా నటుడిగా




కూడ తన అభిరుచిని చాటుకుంటున్నారు. ఇపుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం రగులుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాన్ని ప్రధానంగా తీసుకుని తాజాగా ఉక్కు సత్యాగ్రహం పేరుతో ఆయన ఓ సినిమాను తీస్తున్నారు.. ఆయన ప్రధానపాత్ర పోషిస్తూ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో జనం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సత్యారెడ్డి రూపొందిస్తున్నారు. తాజాగా సుద్దాల అశోక్ తేజ రచించిన పాటను మరోపాటను రిలీజ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గద్దర్, సత్యారెడిన, నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు త్రినాధరావు నక్కి, ఆర్. నారాయణమూర్తి, ప్రముఖ నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ టైగర్ మూవీ హైలెట్స్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరో గా నటిస్తున్న భారీ పాన్‌ఇండియా మూవీ కోసం అభి మానులు వెయిట్ చేస్తున్న సంగతి విదితమే.. దర్శకుడు కొరటాల శివతో ఈచిత్రం ఎన్టీఆర్ చేయనుండగా, వీరి కాంబినేషన్ నుంచి వస్తున్న రెండో చిత్రమిది.. అంతే కాదు ఎన్టీఆర్‌కు ఆర్ ఆర్‌ఆర్ వంటి సెన్సేషనల్ హిట్‌తర్వాత వస్తుం డటంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈచిత్రం నుంచి మేకర్స్ ఇపుడిపుడే ఇంట్రె స్టింగ్ అప్‌డేట్స్ అందిస్తూ ఉండగా, ఇపుడు మరో క్రేజీ బజ్ విన్పిస్తోంది.. ఈచిత్రం నీరు నేపథ్యంలో ప్లాన్ చేసినట్టు తెలిసింది.. ఇందులో భారీ యాక్షన్స్, అన్నీ కూడ నెక్ట్స్ లెవల్లోనే ప్లాన్ చేస్తుండగా, వీటికి సంబంధించి అయితే మేకర్స్ ఇపుడు సరైన లొకేషన్స్ ఎంపికలో ఉన్నారని తెలిసింది..ఇది ఫైనలైజ్ అయిన వెంటనే ప్లాన్ ప్రకారం షూటింగ్ షెడ్యూల్స్ స్టార్ట్ కానున్నా యని తెలిసింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్, యువ సుధా బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందనుంది.

## కూతురు పేరు ప్రకటించిన స్టార్ కపుల్





బాలీవుడ్ స్టార్ కపుల్ రణబీర్‌కపూర్, ఆలియా భట్ ఇటీవల వివాహం చేసుకుని మ్యారేజ్ లైఫ్‌ను హ్యాపీగా ఎంజాయ్ చేస్తు న్నారు. వీరు ముద్దుల పాపకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. పుట్టిన బిడ్డకు పలువురు ప్రేక్షకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆ బిడ్డకు రహా అనే పెరు నిర్ణయించినట్ట ఆలియాభట్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ఒక పోస్ట్‌పెట్టారు. అంతేకాఉద రహా అనే పేరుకుఇ గల అర్థాన్ని కూడ వివరించారామె.. రహా అంటే అద్భుతం..ఆనందం,, అహ్లాదం అని తన రాకతో మా ఇల్లు ఒక్కసారిగా గొప్పగా మారిపో యింది..అంటూ ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## ఓటిటి.. రొమాంటిక్ కామెడీ



జీ5లో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఒరిజినల్ 'ఆహా నా పెళ్లంట' . నవంబర్ 17 నుంచి ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను మెప్పిస్తోంది.. ఓ పాతికేళ్ల యువ కుడు పెళ్లిచేసుకోవాల నుకుంటాడు.. అయితే ఆ క్రమంలో అతను ఎదుర్కొన్న సమస్యలేంటనేదే అసలు కథ.. హీరో పెళ్లిచేసుకోవాలనుకున్న పెళ్లికూతురు తన ప్రేమికుడితో వెళ్లిపోతుంది.. అపుడు హీరో ఆమెపై ప్రతీకారం తీర్చుకోవాలను కుంటాడు. తీరా ఈ కథ ఎలాంటి మలుపులు తీసుకుందనేదే సినిమా. ఈ వెబ్‌సిరీస్ ఇప్పటికే 50 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్ మార్క్‌కు చేరువైందని మేకర్స్ తెలిపారు. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నిభాషల్లో ప్రమోట్ చేశారు. హీరో రాజ్‌తరుణ్, హీరోయిన్ శివానీ రాజశేఖర్ మధ్య కెమిస్ట్రీ మెయిన్ హైలెట్‌గా నిలిచింది.

## ముంబైలో 'రౌడీ హీరో'!




సెన్సేషనల్ పాన్‌ఇండియా స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం స్టార్‌హీరోయిన్ సమంతతో చేయబోతున్న 'ఖుషి' షూటింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం విజయ్ ప్రస్తుతం ముంబైలో ఉన్నారని తెలిసింది.. మెహబూబ్ స్టూడి యోస్‌లో ఓ వాణిజ్య ప్రకటన షూట్‌లో పాల్గొంటున్నారు. అయితే ఆయన ఒక హిందీ దర్శకుడిని కలవటానికి, ప్రాజెక్టు గురించి చర్చించటానికి సిద్ధంగా ఉన్నారని కూడ సమాచారం అందుతోంది.. ప్రస్తుతం సోషల్‌మీడియాలో కూడ ఆయన సైలెంట్‌గా ఉన్నారనే సంగతి తెలిసిందే. ఆయన సోదరుడు యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ, సాయి రాజేష్ దర్శకత్వంలోతన కొత్త చిత్రం 'బేబీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యారు.



# వేలమంది మహిళలకు సాధికారత..

**దేశంలోనే అక్కడ రైతుల ఆత్మహత్యలు ఎక్కువని పలు సర్వేలు చెప్పాయి. ఆమె అక్కడ అడుగు పెట్టకముందు రైతులంతా అప్పుల్లో కూరకుపోయి సేద్యమంటేనే భయపడ్డారు. ఆమె తయారుచేసి అందించిన జీవ పురుగు మందులు వ్యవసాయానికి జీవం పోశాయి. రైతన్నల ఆత్మహత్యలు తగ్గడానికి కృషి చేస్తూ.. వేలమంది మహిళలకు సాధికారతనూ కల్పిస్తున్న సంగీత సవ్వాలఖే స్ఫూర్తి కథనమిది.**

సంగీత ఒసారి క్షేత్రస్థాయి పరిశీలనకు విదర్భకి దగ్గర్లోని సింధెవాహికి గ్రామానికి వెళ్లారు. అక్కడి రైతులు.. వ్యవసాయమెంత భారంగా మారిందో ఆమెతో చెప్పుకుని బాధ పడ్డారు. సేద్యం కోసం ఎరువులూ, మందులూ కొనడానికి తల తాకట్టు పెడుతున్నామన్నారు. అప్పటికే అక్కడ రైతుల ఆత్మహత్యలతో ఎంతో మంది తమ కుటుంబ పెద్దల్ని కోల్పోయి అనాథలుగా మారడం చూసిన సంగీత తనవంతుగా ఏదైనా సాయం చేయాలనుకున్నారు.

**పరిశోధనగా...** సంగీత తండ్రి కహారే నాగ్‌పూర్ వ్యవసాయ కళాశాలలో ఆచార్యులు. కీటకాలు, పురుగులపై పరిశోధన చేసే వారు తండ్రి నుంచి స్ఫూర్తి పొందిన సంగీత అదే మార్గాన్ని ఎంచుకున్నారు. అగ్రికల్చర్ బిఎస్‌సి తర్వాత ఎంటమాలజీ (కీటకశాస్త్రం)లో పిజి చేశారీమె. ఫీల్డ్ విజిట్ కోసం సింధెవాహి వెళ్లినప్పుడు అక్కడ చూసిన రైతుల కష్టాలను తండ్రితో చర్చించారు. సేంద్రీయ వ్యవసాయం గురించి అప్పుడే తనకొక ఆలోచన వచ్చిందంటారీమె. 'విదర్భకు వెళ్లడం నా జీవితానికొక లక్ష్యం వచ్చేలా చేసింది. అక్కడున్న 11 జిల్లాల్లో 60 శాతం వ్యవసాయం చేస్తారు. అప్పులభారంతో కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. రసాయనరహితమైన ఎరువులవాడకం, బయోపెస్టిసైడ్స్ (జీవపురుగు మందులు)తో సేద్యంలో దిగుబడి బాగుంటుంది. ఈ ఆలోచనను ఉపయోగించి ఆ రైతులకు సాయం చేయాలనిపించింది' అంటారు సంగీత.

**తగ్గిన ఆత్మహత్యలు...** చదువయ్యాక ఈఎన్‌టి వైద్యుడితో వివాహమై, యవత్మాల్‌కు వెళ్లారు సంగీత. తన ఆలోచనను కార్యరూపంలోకి తేవడానికి ఇంట్లోనే చిన్న ల్యాబ్ ఏర్పాటు చేసి పరిశోధనలు ప్రారంభించారు. స్థానిక వ్యవసాయ అధికారుల సమావేశాలకు, చర్చలకు హాజరయ్యేవారు. రైతులకు రసాయనరహిత పంటలపై అవగాహన కలిగించేవారు. 'రసాయనాలు వేయకపోతే.. ప్రత్యామ్నాయం ఏంటని రైతులు అడిగే వారు. అప్పుడే బయోపెస్టిసైడ్స్ తయారీ ఆలోచన వచ్చింది. 2008లో 'విదర్భ బయోటెక్స్' ప్రారంభించా. ప్రొడక్షన్ యూనిట్ కోసం బ్యాంకులో రూ.40 లక్షలు రుణం తీసుకున్నా. ప్రభుత్వం 30 శాతం సబ్సిడీ ఇచ్చింది. ప్రస్తుతం 16 రకాల బయో పెస్టిసైడ్స్ తయారు చేస్తున్నాం. మావద్ద 30 మంది పని చేస్తున్నారు. ఈ ఉత్పత్తులను రైతులకు తక్కువ ధరకు అందిస్తున్నాం. ఎన్జీవోలు, రైతు సంఘాలు, కొన్ని కార్పొరేట్స్ మా వద్ద వీటిని కొనుగోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. ఇప్పుడిక్కడ ఆత్మహత్యల శాతం తగ్గింది' అంటోన్న సంగీత రైతులకు చేయూతగా నిలుస్తున్నందుకు కేంద్ర వ్యవసాయశాఖ నుంచి ఎక్సలన్స్ అవార్డు సంగీత రైతులకు చేయూతగా నిలుస్తున్నందుకు కేంద్ర వ్యవసాయశాఖ నుంచి ఎక్సలెన్స్ అవార్డు సహా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. ఈ ఉత్పత్తు లకు మహారాష్ట్ర సహా పంజాబ్. ఒడిశా తదితర ప్రాంతాలనుంచి పెద్ద మొత్తంలో ఆర్డర్లు వస్తున్నాయి. గతేడాది ఆ సంస్థ వార్షిదాయం రూ.80 లక్షలు కాగా, స్థానిక స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై, మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించడానికి ఈ ఉత్పత్తులను 25 శాతం తగ్గంపు ధరకు అందిస్తున్నారు. సంగీత, ఇప్పుడు మొత్తం 10వేల మంది మహిళలు ఈ సంస్థతో కలిసి పని చేస్తుండగా, 15 వేలమంది రైతు లిప్పుడు అక్కడి సేంద్రియ విధానాలను అనుసరిస్తు న్నారు. ఈ విజయాల స్ఫూర్తితో మరిన్ని రకాల ఉత్పత్తులపై సంగీత ప్రయోగాలు చేస్తున్నారు. ❑

# వర్కవుట్ మారిస్తే ..



**వ్యాయామం చేయాలన్న ఆలోచన రాగానే ఏదో ఒకటి మొదలు పెట్టేయాలనుకుంటారు చాలామంది. అలాకాకుండా, మీ సమస్య, అవసరం.. అన్నీ దృష్టిలో పెట్టుకుని చేయాలి. అప్పుడే మీరు కోరుకున్న ఫలితం వస్తుంది.**

- వ్యాయామం అందరికీ అవసరం. అయితే, మహిళల అవసరాలు కాస్త భిన్నంగా ఉంటాయి. కొందరికి యాంగ్జైటీ, మరికొందరికి థైరాయిడ్, ఇంకొందరికి పిసిఓడి.. సమస్య ఏదైనా వారి శారీరక స్థితి, అనారోగ్యాలు వంటివన్నీ దృష్టిలో పెట్టుకుని వ్యాయామ ప్రణాళిక వేసుకోవాలి. ఆ తర్వాతే యోగా, జుంబా, ట్రెడ్ మిల్.. ఇలా ఏదైనా సరే! లేదంటే లక్ష్యాన్ని చేరుకోలేకపోవచ్చు.
- ఇంటిపనీ, వంటపనీ చేసుకునేప్పటికే బోలెడంత అలసట.. ఇంకెక్కడ వ్యాయామం అంటుంటారు కొందరు మహిళలు. అది నిజమే కావొచ్చు. ఇంటి పనులూ శ్రమతో కూడుకున్నవే అయినప్పటికీ ఓ క్రమ పద్ధతిలో చేయకపోవడం వల్ల ఫలితం పూర్తిస్థాయిలో శరీరానికి, అంతకంటే మించి మెదడుకీ అందదు. అందుకే ఇంటి పనుల్నీ కూడా పుషప్స్, పులప్స్.. అంటూ లెక్కేసుకుని చేస్తే మీ పని సరదాగా పూర్తవుతుంది.
- బరువు తగ్గాలని పెట్టుకునే లక్ష్యం వాస్తవానికి దగ్గరగా ఉండాలి. అంతేకాని చేరుకోలేని వాస్తవాలని అంటే ఒక నెలలో కనీసం ఐదు కేజీలు తగ్గిపోవాలి వంటి భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవద్దు. దానివల్ల నిరాశే తప్ప సానుకూల ఫలితాలు సాధించలేం.

ప్రతి నెలా వ్యాయామాల్ని మారుస్తూ ఉండాలి . నిపుణుల సాయం తో కొత్త రహా కసరత్తుల్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఏళ్ల తరబడి ఒకేలాంటివి చేయడం వల్ల కొత్తగా వచ్చే ఫలితాలు కూడా ఉండవు. ❑





# పాదరక్షలపై ఎంబ్రాయిడరీ..

చికెన్‌స్కాచ్, ఫ్లోరల్‌క్రాస్, చెయిన్ స్టిచ్, నీడిల్‌వర్క్ ఎంబ్రాయిడరీ హంగులను అద్దుకొని పాదరక్షలు నయా ఫ్యాషన్‌కు స్వాగతం చెబుతున్నాయి. రంగుల దారాలతో తీర్చిదిద్దిన మోటిఫ్‌లు, పూల డిజైన్లు సృజనాత్మకతను అద్దుతుంటే దుస్తులకు తగ్గట్లుగా మెరిసిపోతున్నాయి. పడతులను మురిపిస్తున్నాయి.











**చెలి చిట్కా**

ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

# కడుపునొప్పి-2



కొన్ని సార్లు క్రింద పడిన, దెబ్బలు, తగిలిన, బెణికినా, బరువులు ఎత్తినా, కొట్టుకున్నా కూడా ఆర్గాన్స్ పై వత్తిడి వల్ల కడుపునొప్పి వస్తుంది. వీటినే పంక్షనల్ అబామినల్ పెయిన్ అని కూడా అంటారు. జ్వరం, వికారం, విరేచనాలు, వాంతులు, గ్యాస్ ట్రబుల్ కూర్చోలేకపోవడం, జాండీస్, పొట్ట ఉబ్బరం, నొప్పి వచ్చే భాగాన్ని బట్టి కడుపునొప్పి దేనివల్ల వచ్చిందో తెలుసుకోవచ్చు. చిన్న చిన్న కారణాలు అనేకం కూడా కారణం కావచ్చు.

**రకాలు :** కడుపునొప్పి తీవ్రతను బట్టి కూడా వ్యాధి రకాన్ని నిర్ధారించవచ్చు. **జనరలైజ్డ్ కడుపునొప్పి :** గ్యాస్‌వల్ల, స్టమక్ ఫ్లూ, గ్యాస్ట్రో ఎంటరైటిస్, రిఫ్లెక్స్ ఈసోఫైజిటిస్‌గా గుర్తించవచ్చు. **క్రాంప్స్ :** మలబద్ధకం, ఇంటబుల్ బవెల్ సింద్రోమ్, అజీర్తి, రక్త విరేచనాలు, బహిష్టులు. **కోలిక్ :** అఎండిసైటిస్, పాంక్రియాటైటిస్, పాంక్రియాటైటిస్, గాల్‌స్టోన్స్. **డల్‌గా :** మలబద్ధకం, హెర్నియా, గాల్‌బ్లాడర్, స్టమక్ అల్సర్స్, ఓవరీస్, వృషణాల వ్యాధులు, మెన్స్టువేషన్. కంటిన్యూ - అపెండిసైటిస్, యూరిన్ ఇన్ఫెక్షన్, ఇంటర్‌మిటెంట్ పెయిన్- అతిగా తినడం అజీర్తి, మిల్క్ ఎలర్జీ, ఇన్ఫెక్షన్స్, మిసెంట్రిక్ ఎడి నాయిడైటిస్, ముఖ్యమైనవి. **సైకలాజికల్ -** కొందరిలో ఏ కారణం లేకుండానే కడుపునొప్పి ఇతర లక్షణాలు లేకుండా కన్పించవచ్చు. పిల్లల మూడ్స్ ప్రభావం కూడా జీర్ణాశయంపై ఉంటుంది. లోకలైజ్డ్-అపెండిసైటిస్, అల్సర్స్‌వల్ల వస్తుంది. ఆటలాడేటప్పుడు జీర్ణాశయ కండరాలవేగ ఎక్కువై రసాల ఉత్పత్తి వేగవంతమై కడుపునొప్పి వస్తుంది. వెన్న, నెయ్యి, జామ్, గ్రుడ్లు, నాన్‌వెజ్ వంటి క్రొవ్వు పదార్థాలతో కూడిన ఆహారం తినడం వల్ల కూడా కడుపునొప్పి వస్తుంది.

ఈ విధంగా శారీరక, మానసిక వత్తిడికి లోనైనప్పుడు జీర్ణాశయంలో కండరాల కదలికలు తగ్గి జీర్ణరసాల ఉత్పత్తి తాత్కాలికంగా ఆగిపోవడం వల్ల, మ్యూకస్ మైంబ్రేన్స్ దెబ్బతినడం వల్ల కడుపునొప్పి ఏ ప్రాంతంలో వస్తుందో సులభంగా తెలుసుకోవచ్చు.

**వ్యాధి నిర్ధారణ :** రక్త, మల, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, సిటీ స్కాన్, ఎడోస్కోపీ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** టాయిలెంట్ ట్రైనింగ్ పిల్లలకి చిన్నప్పటి నుంచి ఇప్పించాలి. పసి పిల్లలకు బర్పింగ్ 10-15 నిమిషాలు పాలు త్రాగిన తర్వాత చేయించాలి. ఆహారంలోనెయ్యి, జంక్ ఫుడ్, ఐస్ క్రీమ్స్, హాల్‌డ్రింక్స్ తీసుకోరాదు. సులభంగా జీర్ణమయ్యే మెత్తటి ఆహారాన్ని ఉడికించి ఇవ్వాలి. నొప్పి ఉన్న ప్రాంతంలో వేడి నీటి కాపడం పెట్టాలి. బహిరంగ ఆటల్ని ఎక్కువగా ఆడటానికి పిల్లల్ని ప్రోత్సహించాలి. మెల్లగా కడుపుపై మసాజ్ చేయడం వల్ల గ్యాస్ ట్రబుల్ తగ్గుతుంది. ఆహారంలో పసుపు, అల్లం నిమ్మరసం, జిలకర్ర, వాము, సోపుగింజలు, కొత్తిమీర, పుదీనా ఎక్కువగా వాడాలి. అనవసరంగా మందులు వాడకుండా, తల్లిదండ్రులు సరైన అవగాహన కల్గి ఉండాలి. పిల్లలకి యోగా, సూర్య నమస్కారాలు, ఎక్సర్‌సైజ్‌లు చేయించడం వల్ల కడుపునొప్పి సమస్యరాదు. హోమియోలో బెల్లడోనా, ఇపికాక్, ఆర్స్ ఆల్బ్, మెగ్నీషియా ఫాస్, కామొమిల్లా వైద్య పర్యవేక్షణలో మందులు వాడుతూ, వ్యాధి తీవ్రతను బట్టి తేలికగా అరిగే వస్తువుల్ని వల్ల జీర్ణవాహిక, ప్రేగు మార్గాన్ని తేలిక పరిచి త్వరగా సాధారణ స్థితికి వచ్చేట్లు చేయవచ్చు. ❑

# మిక్స్‌డ్ వెజ్ ఇడ్లీ..

బ్రేక్‌ఫాస్ట్ అనగానే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చేది ఇడ్లీనే. అయితే ఎప్పుడూ ఒకేలా కాకుండా ఈ సారి కూరగాయలతో కలిపి ఇలా కొత్తగా ప్రయత్నించి చూడండి.



**కావాల్సినవి :** రవ్వ-కప్పు, పెరుగు-అరకప్పు, నూనె-మూడు చెంచాలు, జీలకర్ర - అరచెంచా, శనగపప్పు, మినప్పప్పు - చెంచా చొప్పున ఇంగువ - చిటికెడు, కరివేపాకు-రెబ్బ, పచ్చిమిర్చి, అల్లం తరుగు, కాజూ, క్యారెట్, క్యాప్సికమ్, బీన్స్ తరుగు - చెంచా చొప్పున, బఠాణీలు, పల్లీలు-కొన్ని, పసుపు - చిటికెడు, ఉప్పు-తగినంత, కత్తిమీర తురుము-కొద్దిగా, వంటసోడా-చిటికెడు.

**తయారీ :** పాన్ నూనె వేసి వేడి చేయాలి. పోపు దినుసులతోపాటు కరివేపాకు, ఇంగువా వేసుకోవాలి. ఆపై పచ్చిమిర్చి, అల్లం తరుగు, కాజూ వేసి కాసేపు వేయించాలి. ఆ తర్వాత క్యారెట్, క్యాప్సికమ్, బీన్స్ తరుగు, బఠాణీలు వేసి వేయించాలి. కావాలనుకుంటే ఇతర కూరగాయల ముక్కలనూ వేసుకోవచ్చు. ఇపుడు ఉప్పు, పసుపులతోపాటు రవ్వను వేయాలి. మంట చిన్నగా చేసి మంచి వాసన వచ్చేవరకు వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి ఈ పొడిని మరో గిన్నెలోకి మార్చి చల్లార్చాలి. ఇందులో పెరుగు, తగినన్ని నీళ్లు పోసి ఇడ్లీ పిండిలా కలపాలి. కొత్తిమీర తురుమును జత చేయాలి. 15నిమిషాల తర్వాత కొన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. ఇడ్లీ ప్లేట్‌కి నెయ్యి రాసి పిండిని ఇడ్లీలా వేసుకోవాలి. కుక్కర్‌లో పెట్టి పదిహేను నిమిషాలు మధ్యస్థ మంటపే ఉడికించాలి. అంతే మిక్స్‌డ్ వెజ్ ఇడ్లీఉ రెడీ. వీటిని కొబ్బరి చట్నీ, సాంబార్‌తో తింటే చాలా బాగుంటాయి. ❑

# చర్మ సంరక్షణకూ ఇది కావాలి !



**తెలుసా.. బొగ్గు (యాక్టివేటెడ్ చార్‌కోల్)ను సైతం చర్మ సంరక్షణకు ఉపయోగించొచ్చుని! దీంతో వేసుకునే కొన్ని పూతలు చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా మారుస్తాయి. అవేంటో చూసేద్దామా..**

- వాతావరణంలో ఉండే దుమ్మూ-ధూళి చర్మంపై చేరడం వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోయే అవకాశం ఉంటుంది. తద్వారా అవి మరింత పెద్దగా కనపిస్తాయి. అందుకే మీ ఫేస్ మాస్క్‌లో కొద్దిగా బొగ్గుపొడిని ఉపయోగిస్తే అది మృతకణాలను తొలగిస్తుంది. మురికి బయటకు వచ్చేలా చేస్తుంది.
- కాలమేదైనా చాలామందిని జిడ్డు చర్మం ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి వారు యాక్టివేటెడ్ చార్‌కోల్‌తో తయారుచేసిన మాస్క్ క్లెన్సర్‌ని వాడితే అతిగా విడుదలయ్యే నూనెలు తొలగిపోతాయి. చర్మం మృదువుగానూ మారుతుంది. అలాగే ఈ మాస్క్ క్లెన్సర్ చర్మం సహజ నూనెల్ని కోల్పకుండా చేస్తుంది కూడా.

మీకు

- శరీరానికి ఏవైనా గాయాలైనప్పుడు కొన్ని రోజులకు అక్కడ ఇన్‌ఫెక్షన్ వస్తుంది. బిగ్గుపొడిలో కాసిన్ని నీళ్ల కలిపి మిశ్రమంలా చేయాలి. గాయాలు, ఇన్ఫెక్షన్ వచ్చిన చోట దీన్ని పూతలా వేస్తే ఫలితం ఉంటుంది. వాపు కూడా తగ్గుతుంది.
- దంతాలు పచ్చగా కనిపిస్తు న్నాయా? అయితే కొద్దిగా బొగ్గుపొడిలో వంటసోడా కలిపి ఈ మిశ్రమంతో వారానికోసారి తోముకుంటే ముత్యాల్లా మెరుస్తాయట. ❑

**ఆధ్యాత్మికం**

# రామనామ స్మరణం జగదానందం



ఒక పరిపూర్ణ మానవుడిగా సాక్షాత్తు శ్రీ మహావిష్ణువే అవతరించిన రూపమది. పితృవ్వాక్య పరిపాలకుడిగా, ఏకపత్నీవతుడిగా, సకల గుణాభిరాముడిగా, కరుణా పయోనిధిగా, అగ్రజుడిగా, తండ్రిగా, ప్రజాపాలకుడిగా.. ఇలా ఏ రూపంలో చూసిన సకల గుణాలు శ్రీరామునిలో కనిపిస్తాయి. శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో త్రేతాయుగంలో శ్రీరాముని అవతారంలో దశరథ, కౌసల్యకు ప్రథమపుత్రుడిగా జన్మించాడు. మానవజీవితమంటే ఎలా వుండాలో ఆయన ఆచరణలో చూపించారు. విద్యార్థిగా, యువరాజుగా, ఆలకించి వనవాసానికి వెళ్లడం, వానరులతో స్నేహం, లంకా విజయం.. తదితర ఘట్టాల్లో ఆయన ప్రదర్శించిన తీరు అనన్యం. ప్రాణసఖి సీత అన్వేషణలో కూడా ఎలాంటి ఆగ్రహానికి లోనుకాకుండా వుండటం ఆ నిండు వ్యక్తిత్వానికి నిదర్శనం. తనసేవలో అలరించిన ఆంజనేయునికి సముచితస్థానమివ్వడం ఆ కోవలోనిదే. రామ అంటే రమణీయం. జగదానందకారకుడు ఆయనే. ఆయన నామస్మరణలోనే మనకు ఆనందం లభిస్తుంది. ఒక నిండు మానవుడిగా ఎలావుండాలో ఆచరణలో చూపించాడు ఆ శ్రీరాముడు. ఆయన బాటలో నడిస్తే అంతా అలౌకిక ఆనందమే.



# తొలి వన్డేలో భారత్‌పై కివీస్ గెలుపు



## శార్దూల్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌పర్యటనలో టీమిండియా జోరుకు బ్రేక్‌పడింది. మూడు టి20ల సిరీస్‌ను 1:0తో కైవసంచేసుకున్న టీమిండియా వన్డేసిరీస్‌లో జోరుకును కొనసాగించలేకపోయింది. శుక్రవారం తొలిమ్యాచ్‌లో బౌలింగ్‌లో విఫలం అయిన గబ్బర్‌సేన ఏడు వికెట్ల తేడాతో కివీస్‌చేతిలో ఓటమి పాలయింది. 307 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. టీమిండియా ఫలితాన్ని న్యూజిలాండ్స్ ఇన్నింగ్స్ 40వ ఓవర్‌శాసించింది. శార్ధూల్‌ఠాకూర్‌వేసిన ఈ ఓవరే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్ అయింది. 39వ ఓవర్‌వరకూ భారత్ విజయావకాశాలు సజీవంగా ఉంటే 40వ ఓవర్‌లో టామ్ లాథమ్ ఒక సిక్స్, నాలుగు బౌండరీలతో 25 పరుగులు చేయడంతో మొత్తం కివీస్‌వైపు మ్యాచ్‌మళ్లింది. శార్ధూల్ వేసిన ఈ ఓవర్ తొలిబంతిని టామ్ లాథమ్ డీప్ బ్యాక్‌వార్డ్ దిశగా సిక్సర్ బాదాడు. రెండోబంతిని శార్ధూల్ వైడ్ వేయగా ఎక్స్‌ట్రా బాల్‌ను ఠాకూర్ బౌండరీకి తరలించాడు. తర్వాత మరో మూడు బంతులను బౌండరీలుగా మలిచాడు. తీవ్ర ఒత్తిడికి గురైన ఠాకూర్ చివరిబంతిని మరోవైడ్ వేయగా మరో ఎక్స్‌ట్రా డెలివరీకి సింగిల్ తీసిన లాథమ్ సెంచరీపూర్తిచేసుకున్నాడు.

పదేపదే షాట్ బాల్స్‌వేసిన శార్దూల్ మూల్యం చెల్లించుకున్నాడు. కేన్ విలియమ్సన్ టామ్ లాథమ్ నాలుగో వికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యం బ్రేక్‌చేసినా ఫలితం మారేది. పేలవమైన బౌలింగ్‌తో టీమిండియా సులువుగా గెలిచేమ్యాచ్‌ను చేజార్చుకుంది. మ్యాచ్ అనంతరం ఇరుజట్ల కప్టెన్లుకూడా శార్దూల్ వేసిన 40వ ఓవరే టర్నింగ్ పాయింట్‌అని అంగీకరించారు. ముందు బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 306 పరుగుల భారీస్కోరుచేసింది. శ్రేయస్ అయ్యర్ 76 బంతుల్లో నాలుగుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 80 పరుగులుచేసింది. శిఖర్ ధావన్ 77బంతుల్లో 13 ఫోర్లతో 72 పరుగులు చేస్తే శుభ్‌మన్‌గిల్ 65 బంతుల్లో ఒకఫోర్, మూడు సిక్స్‌లతో 37 నాటౌట్‌గానిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్‌సౌథీ, లూకీ ఫెర్గుసన్ మూడేసి వికెట్లుతీయగా ఆడమ్ మిల్నే ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 47.1 ఓవర్లలో మూడు వికెట్లకు 309 పరుగులుచేసింది. టామ్ లాథమ్ 104 బంతుల్లో 19 ఫోర్లు, ఐదు సిక్స్‌లతో 145 నాటౌట్‌గా నిలిచాడు. అజేయశతకంతో చెలరేగాడు.

కేన్ విలియమ్సన్ 98 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 94 నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లు తీయగా శార్ధూల్ ఠాకూర్ ఓ వికెట్‌తీసాడు. మిగతా బౌలర్లు దారుణంగా విఫలం అయ్యారు. మూడు వన్డేల సిరీస్‌లో న్యూజిలాండ్ 1:0తో ఆధిక్యంతో నిలిచింది. రెండో వన్డే ఆదివారం జరుగుతుంది.



## హోరాహోరీ పోరులో వేల్స్‌జట్టుపై ఇరాన్ గెలుపు

**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో ఇరాన్ బోణీకొట్టింది. శుక్రవారం జరిగిన తమ రెండోమ్యాచ్‌లో ఇరాన్ 2:0తో వేల్స్‌పై గెలిచింది. ఇంజ్యూరీ టైమ్‌లో గోల్స్‌చేసిన రూజ్‌బే చేష్మీ 90ప్లస్ ఎనిమిది నిమిషాలు, రామిన్ రిజయాన్ 90 ప్లస్ 11వ నిమిషంలో ఇరాన్‌కు అద్భుత విజయాలిచ్చారు. మ్యాచ్ ఆరంభంనుంచి ఇరుజట్లు హోరాహోరీ తలపడ్డాయి. వేల్స్ గోల్‌పోస్ట్‌లోకి ఇరాన్ ఆటగాళ్లు పదేపదే దాడిచేసినా ఫలితం లేదు. వేల్స్ డిఫెన్స్ విభాగం పాదరసంలా కదలడంతో ఇరాన్ ఆటగాళ్లు ఎంతో కష్టపడాల్సివచ్చింది. దాంతో ఇరుజట్లు ఫస్టాఫ్‌లో ఒక్కగోల్‌కూడాచేయలేదు. సెకండాఫ్‌లోనూ హోరాహోరీగా తలపడ్డాయి. అయితే వేల్స్‌గోల్‌కీపర్ వేన్ హెన్నెస్సీ అత్యుత్సాహం జట్టుకొంపముంచింది. ఇరాన్ ప్లేయర్‌ఖు కట్టడిచేసే సమయంలో హద్దులు దాటిన హెన్నెసీ ప్రత్యర్థి ఆటగాడు గాయపడేలా దురుసుగా ప్రవర్థించాడు. 86వ నిమిషంలో ఈ ఘటనచోటుచేసుకోగా రిఫరీ రెడ్‌కార్డ్ జారీచేసి కఠినచర్యలు తీసుకున్నాడు. దాంతో ఫిఫా ప్రపంచకప్‌లో రెడ్‌కార్డ్ అందుకున్న తొలి ఆటగాడిగా వేల్స్‌గోల్‌కీపర్ రికార్డుకెక్కాడు. ఊహించని ఘటనతో వేల్స్ తీవ్రంగా నష్టపోయింది. పదిమందితోనే మ్యాచ్‌కొనసాగించింది. దీనితో ఇరాన్ ఆటగాళ్లు వేల్స్ గోల్‌పోస్ట్‌పై దాడికి దిగారు. నిర్ణీత సమయంవరకూ పోరాడిన వేల్స్ డిఫెన్స్ ఇంజ్యూరీటైమ్‌లో చేతులెత్తేసింది. ఇరాన్ 2:0తో ఆధిక్యం సాధించింది. అదేజోరులో మ్యాచ్‌ను ముగించి అద్భుత విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఇరాన్ 6:2 తేడాతో చిత్తుగా ఓడింది. తాజా విజయంలో పాయింట్స్ టేబుల్‌లో ఖతా తెరిచి ఇరాన్‌రెండోస్థానంలో ఉంది. అమెరికాతో ఈనెల 30వ తేదీ ఇరాన్ తమ తదుపరిమ్యాచ్ ఆడుతుంది.

## బౌలింగ్ లోపంవల్లే ఓటమి

### మ్యాచ్ అనంతరం కెప్టెన్‌శిఖర్‌ధావన్



**ఆక్లాండ్:** మైదానపరిస్థితులకు తగినట్లుగా బౌలింగ్‌చేయక పోవడమే తమ ఓటమిని శాసించిందని టీమిండియా తాత్కాలిక కెప్టెన్ శిఖర్‌ధావన్ అన్నాడు. ఎక్కువగా షాట్ ఆఫ్ లెంగ్త్ బాల్స్ వేయడం కొంప ముంచిందన్నాడు. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగినమ్యాచ్‌లో టీమిండియా ఏడువికెట్లుతేడాతో ఓటమి పాలయినసంగతి తెలిసిందే. లాథమ్ దూకుడుగాఆడి మ్యాచ్‌ను తమనుంచి లాగేసుకున్నాడన్నాడు. మైదానంకు తగినట్లు బౌలింగ్‌చేయడంలో విఫలం అయ్యామని చెప్పిన ధావన్ 40వ ఓవర్ టర్నింగ్‌పాయింట్ అయిందన్నాడు. ఇతర గ్రౌండ్లకంటే ఆక్లాండ్ గ్రౌండ్ భిన్నంగా ఉంటుందని, ఈ గ్రౌండ్‌కు తగినట్లుప్రణాళికలు వేయాల్సిందని ఎక్కువగా షాట్‌బాల్సవేసి మూల్యం చెల్లించామని అన్నాడు. టామ్‌లాథమ్ మాపై ఎదురుదాడికి దిగి మ్యాచ్ లాగేసుకున్నాడన్నాడు. 40 ఓవర్‌లో వరుసబౌండరీలతో మ్యాచ్‌మలుపులే తిప్పేసాడని, మాచ్ కదలికలు కూడా మారిపోయాయని ధావన్ అంగీకరించాడు. ఆటలో గెలుపు ఓటములు సహజం. జట్టులో ఉన్నది అంతా యువకులే. ఈ ఓటమి వారికి మంచి గుణపాఠం అని బౌలింగ్, ఫీల్డింగ్ విభాగంలోమెరుగుపడాలిస ఉంది. బ్యాటింగ్‌లోమరికొంత రాణించాలని ధావన్ వెల్లడించాడు.

## మెస్సీ రికార్డుబ్రేక్‌చేసిన రొనాల్డో



దోహా: ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌పోరులో పోర్చుగల్ జట్టులో ఆడిన క్రిస్టియానో రొనాల్డో తొలిగోల్ చేయడంతోపాటు లియోనల్ మెస్సీ రికార్డును కూడా బ్రేక్ చేసాడు. గడచిన ఐదు వరల్డ్ కప్‌ల్లో ప్రతి టోర్నీలోనూ గోల్స్ చేసిన ఏకైక ఆటగాడిగా రికార్డు సాధించాడు. 2006లో ఇరాన్‌పై తన తొలిగోల్‌సాధించాడు. పెనాల్టీ కిక్‌ను గోల్‌గా మలిచి జట్టుకు విజయం తెచ్చాడు. ఆ తర్వాత ప్రతి మ్యాచ్‌లోను ఏదో ఒక గోల్‌చేసాడు. 2006 తర్వాత వరుసగా వరల్డ్‌కప్‌ల్లో రొనాల్డో తన జట్టుతరపున గోల్స్‌చేసాడు. ఖతార్ టోర్నీకి ముందు ప్రపంచకప్‌లలో అధికగోల్స్‌చేసిన ప్లేయర్‌గా లియోనల్ మెస్సీ ఉన్నాడు. ఆతడు 19 మ్యాచ్‌ల్లో ఆరుగోల్స్ సాధించాడు. సౌదీపైకూడా ఈసారి గోల్‌చేసాడు. 20 మ్యాచ్‌ల్లో ఏడుగోల్స్‌గా మెరుగుపరుచుకున్నాడు. అదేసమయంలో రొనాల్డ్ ఈ వరల్డ్‌కప్‌ప్రారంబానికిముందువరకూ 17 మ్యాచ్‌ల్లో ఏడు గోల్స్‌తో ఉన్నాడు. ఘనాపై గోల్‌తో తనుకూడా 18 మ్యాచ్‌ల్లో ఎనిమిది గోల్స్‌గా రికార్డుసాధించాడు. దీనితోప్రపంచకప్ పోరులో అత్యధిక గోల్స్‌సాధించిన ప్లేయర్‌గా మెస్సీ రికార్డును రొనాల్డో బ్రేక్‌చేసినట్లయింది.

## శార్ధూల్ బౌలింగే మాకు బలాన్నిచ్చింది

### కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్



**ఆక్లాండ్:** శక్తివంతమైన భాగస్వామ్యంతో ఆక్లాండ్‌గ్రౌండ్‌లో ఎలాంటి లక్ష్యం అయినా ఛేదించవచ్చున్న ఫార్ములాతోనే భారత్‌ను ఓడించామని న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అన్నాడు. టామ్‌లాథమ్ అసాధారణ బ్యాటింగ్‌తో రాణించాడని కొనియాడాడు. పరిస్థితులకు తగ్గట్లు ఆడి విజయం సాధించామన్నాడు. మ్యాచ్ సగం వరకూ భారత్ లక్ష్యం పోరాటంచేయగమనిపిం చిందని, ఆరంభంలో వికెట్ టర్న్ అవడంతో బ్యాటింగ్‌కు ఇబ్బంది పడ్డామని, క్రాస్ సీమర్స్‌కు అడ్వాంటేజ్ లభించిందన్నాడు. మిడిల్ ఓవర్లలో మేం ఇద్దరం ఏ ఓవర్‌లో కొట్టాలన్నది చర్చించుకున్నామని స్విచ్‌షాట్లతో లాథమ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టేసాడన్నాడు. శార్ధూల్ 40వఓవర్ ఐదు బౌండరీలతో మ్యాచ్‌ను మావైపు తిప్పేసుకోగలిగామని చెప్పాడు.

## ఎస్ బ్యాంకు కో-ఓనర్‌కు బెయిల్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.466.51 కోట్ల అక్రమ నగదు చలామణి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను విచారిస్తోంది. 2020లో అక్రమ నగదు చలామణి నిరోధక చట్టం కింద రాణా కపూర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. గతంలోనూ ఆయన అనారోగ్య కారణాలతో ట్రయల్ కోర్టులో బెయిల్‌ను కోరినప్పటికీ, తనపై ఉన్న నేరారోపణలను తీవ్రమైనవిగా పరిగణిస్తూ కోర్టు నిరాకరించింది. తాజాగా ఛార్జీషీటు ప్రక్రియ పూర్తయిన కారణంగా తనను కస్టడీలో ఉంచడం అవసరం లేదని, అనారోగ్య కారణాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ ఇవ్వాలని కోరిన కపూర్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. కాగా భారీగా రుణాలు మంజూరు చేయడం ద్వారా రాణా కపూర్ కుటుంబం ఆధ్వర్యంలోని కంపెనీలు రూ.4,300 కోట్ల విలువైన ప్రయోజనాలు పొందారనే ఆరోపణలను ఈడీ చేసింది. ఎస్ బ్యాంకులో రాణా కపూర్ బాధ్యతలు చేపట్టిన సమయంలో మొత్తం రూ.30వేల కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశారు. ఇందులో రూ.20వేల కోట్ల వరకు మొండి బకాయిలుగా మారాయని ఈడీ వెల్లడించింది. అంతేకాకుండా పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల నుంచి రుణాలను సేకరించే విషయంలో కూడా లంచాలు తీసుకుని ఆయా కంపెనీల విషయంలో ఉదాసీనంగా ఉన్నారు. అందుకే ఆయా రుణాలు నిరర్థక ఆస్తుల కింద మారాయని ఈడీ పేర్కొంది. ఈ ఆరోపణలకు సంబంధించి సిబిఐ కూడా విచారణ నిర్వహించింది. ఇటీవలే ఛార్జీషీటును కూడా దాఖలు చేసింది. ఈ క్రమంలోనే రాణా కపూర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, కోర్టు అనుమతించింది.




## సిజిటి క్రమబద్ధీకరణకు కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిర్మాణాన్ని హేతుబద్ధీకరించే అంశాన్ని కేంద్ర ఆర్థికశాఖ పరిశీలిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. సారూప్యత ఉన్న ఆస్తుల మధ్య సమానత్వం, ఇండెక్సేషన్ లాభాల మదింపు ప్రాతిపదిక సంవత్సరాన్ని సమీక్షించడం వంటి మార్పులు చేసే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఒక యేడాది కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకొని ఉన్న షేర్లపై 10శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధిస్తున్నారు. స్థిరాస్తులు, రెండేళ్ల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకొని ఉన్న నమోదుకాని షేర్లు. మూడేళ్ల కంటే ఎక్కువ కాలపరిమితి ఉన్న ఆభరణాలు, డెట్ సాధనాల విక్రయంపై 20శాతం పన్ను వర్తింపచేస్తున్నారు. పన్ను రేట్లను హేతుబద్ధీకరించడంతోపాటు దీర్ఘకాలిక మూలధన లాభాలను



లెక్కించేందుకు పరిగణనలోకి తీసుకునేగడువును మార్చే అంశాన్ని ఇప్పుడు రెవెన్యూ శాఖ పరిశీలిస్తోందని సదరు అధికారి తెలిపారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే 2023-24 బడ్జెట్‌లో దీనికి సంబంధించిన ప్రకటన ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రాతిపదిక సంవత్సరాన్ని మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

## నిలిపివేసిన పాత ఖాతాలకు మస్క్ గ్రీన్ సిగ్నల్

**వాషింగ్టన్, నవంబరు 25:** ట్విట్టర్‌లో పలు మార్పులు తీసుకొస్తున్న కొత్త యజమాని ఎలాన్ మస్క్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పలు కారణాలతో గతంలో నిలిపివేసిన ఖాతాలకు 'క్షమాభిక్ష' పెడుతున్నట్లు ప్రకటించారు. వచ్చే వారం నుంచే ఆ ఖాతాల పునరుద్ధరణ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు ట్విట్టర్‌లో వెల్లడించారు. ట్విట్టర్‌లో నిలిపివేసిన ఖాతాలకు క్షమాభిక్ష పెట్టాలా, వద్దా అన్నదానిపై మస్క్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్‌లో 31.6 లక్షల మంది పాల్గొన్నారు. 72.4శాతం మంది అనుకూలంగా ఓటెయ్యగా, 27.6శాతం మంది వ్యతిరేకించారు. అత్యధిక మంది క్షమాభిక్షకు ఒకే చెప్పడంతో మస్క్ ఆ ఖాతాలను పునరుద్ధరించేందుకు సిద్ధమయ్యారు. ప్రజలు చెప్పారు. వచ్చే వారం నుంచి ఈ క్షమాభిక్ష మొదలవుతుంది. ప్రజల మాటే దేవుడి మాట అని మస్క్ శుక్రవారం ట్వీట్ చేశారు. విద్వేషపూరిత పోస్టులు, నకిలీ సమాచార వ్యాప్తి తదితర కారణాలతో గతంలో పలువురి ఖాతాలను ట్విట్టర్ నిలిపివేసిన విషయం విదితమే. ఇందులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖులు కూడా ఉన్నారు. అయితే ట్విట్టర్‌ను మస్క్ హస్తగతం చేసుకున్న తర్వాత ఆ ఖాతాలను పునరుద్ధరిస్తారని ఊహాగానాలు వచ్చాయి.



## ఆంక్షలతో ఫాక్స్‌కాన్ ఉద్యోగులు పరార్

వాణిజ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ల తయారీ సంస్థ చైనాలోని ఫాక్స్‌కాన్ జెంగ్ జౌ ప్లాంట్ మరిన్ని కష్టాల్లో కూరుకుపోతోంది. ఒకవైపు మళ్లీ రికార్డుస్థాయిలో విజృంభిస్తున్న కరోనా, లాక్‌డౌన్, ఆంక్షలకు తోడు 20 మందికిపైగా ఉద్యోగులు కంపెనీ నుంచి పారిపోవడంతో ఐఫోన్ల ఉత్పత్తి అగమ్యగోచరంలో పడింది. దీంతో ఆపిల్ ఐఫోన్ 14 సిరీస్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిరాశే ఎదురుకానుంది. పైగా వీరంతా దాదాపు కొత్తవారే, అధిక జీతాలు, బోనస్‌లో ఆఫర్ చేసిన తీసుకున్న వారే కావడం విశేషం. 10వేల యువాన్‌లను తీసుకొని గందరగోళంలో ఉన్న ప్లాంట్‌ను విడిచి పెట్టాలనుకునే ఉద్యోగులకు ఆఫర్ చేసిన తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఐఫోన్‌ల ఉత్పత్తి క్షీణించవచ్చనే అంచనాల మధ్య తాజా సంఘటనతో నవంబరు షిప్‌మెంట్స్ 30 శాతానికిపైగా పడిపోతాయనే వార్తలపై ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై ఫాక్స్‌కానక్ష్ వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. సంవత్సరాంతపు సెలవుల సీజన్‌కు ముందు ఎలక్ట్రానిక్స్ తయారీదారులు సాధారణంగా బిజీగా ఉండాల్సిన తరుణంలో ఈ పరిణామాలు ఎలక్ట్రానిక్ ఉత్పత్తిపై భారీ ప్రభావం చూపిస్తాయని ప్రధానంగా ఆపిల్ లాంటి సంస్థలకు తీవ్ర దెబ్బ అని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే తాజాగా ఉద్యోగుల నిష్క్రమణలుతో నవంబరు చివరి నాటికి పూర్తి ఉత్పత్తిని పునఃప్రారంభించాలనే కంపెనీ లక్ష్యానికి ఇది విఘాతమేనని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 70శాతం ఐఫోన్ షిప్‌మెంట్‌లను ఇక్కడి నుంచే ఉత్పత్తి చేస్తోంది. ఫాక్స్‌కాన్ ఈ నెల ప్రారంభంలో బోనస్‌లు, అధిక జీతాలను అందచేస్తూ హైరింగ్ డ్రైవ్‌ను ప్రారంభించింది. అయినా ఫలితం దక్కడం లేదు.



## స్టాక్ మార్కెట్లకు స్వల్ప లాభాలు

**ముంబై, నవంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఆద్యంతం ఒడుదుడుకుల మధ్య కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 20.96 పాయింట్లు లాభపడి 62,293.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 28.65 పాయింట్లు పెరిగి 18,512.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎస్‌బిఐ, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలో పూర్తిగా తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకునేందుకు పిఎన్‌బికి ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగి రూ.54.90 వద్ద 21 నెలల గరిష్టానికి చేరింది. చివరికి 5.11శాతం పెరిగి రూ.53.45 వద్ద స్థిరపడింది.



## అన్నీ స్వచ్ఛంద రాజీనామాలే: అమెజాన్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారత్‌లో ఏ ఉద్యోగినీ తాము బలవంతంగా విధుల నుంచి తొలగించలేదని అమెజాన్ ఇండియా కేంద్రప్రభుత్వానికి తెలిపింది. తాము ఇచ్చిన ప్యాకేజీని అంగీకరించి వారే స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకున్నారని పేర్కొంది. భారత్‌లో పెద్ద ఎత్తున ఉద్యోగుల్ని అమెజాన్ ఇండియా తొలగించి కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడిందంటూ నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (ఎన్ఐటిఇఎస్) కేంద్ర కార్మిక శాఖకు ఇటీవల ఫిర్యాదు చేసింది. దీనిపై కార్మిక శాఖ అమెజాన్‌కు నోటీసులు జారీచేసింది. దీనిపై అమెజాన్ ఇండియా తన స్పందనను తెలియచేసింది. బెంగళూరులోని డిప్యూటీ లేబర్ కమిషనర్ ముందు అమెజాన్ ప్రతినిధి నేరుగా హాజరవ్వాల్సి ఉన్నప్పటికీ, లిఖిత పూర్వకంగానే సమాధానం తెలియచేసింది. ఏటా అన్ని విభాగాల్లోని ఉద్యోగులపై తాము సమీక్ష నిర్వహిస్తామని, పునర్వ్యవస్థీకరణ అవసరమని భావిస్తే ఆ ప్రక్రియను చేపడుతుంటామని అమెజాన్ తన స్పందనలో పేర్కొంది. పునర్వ్యవస్థీకరణ అవసరమని భావిస్తే పరిహార ప్యాకేజీ చెల్లిస్తుంటామని చెప్పింది.




## టివిఎస్‌లో క్యాస్ట్రాల్‌కు 7% వాటా

**ముంబై, నవంబరు 25:** టివిఎస్ ఆటోమొబైల్ గ్రూపు అనుబంధ సంస్థకి మొబిలిటీ సొల్యూషన్స్‌లో 7.09 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ల్యూబ్రికెంట్స్ తయారీ సంస్థ క్యాస్ట్రాల్ ఇండియా లిమిటెడ్ శుక్రవారం తెలిపింది. ఈ ఒప్పంద విలువ రూ.487.5 కోట్లు. ఈ వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా ఐసిఇ వాహనాలు, విద్యుత్తు వాహనాల సర్వీసు, నిర్వహణలో క్యాస్ట్రాల్ ఇండియా తన ఉనికిని విస్తరించుకోనుంది. అందుకు 'మైటివిఎస్' డిజిటల్ సాధనాలు ఉపయోగపడతాయని కంపెనీ తెలిపింది. అలాగే ఇరు కంపెనీలు తమ కార్యకలాపాలను భారత్ వెలుపలకు కూడా విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేయనుంది. క్యాస్ట్రాల్‌కు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 110 పట్టణాల్లో 220 ప్యాసింజర్ కార్ వర్క్‌షాప్‌లు, ద్విచక్రవాహనాల కోసం 42 ఎక్స్‌ప్రెస్ ఆయిల్ ఛేంజ్ ఔట్‌లెట్లు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.